WWW.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం, జనవరి 6, 2025 | సంపుటి - 21 | సంచిక 110 | వెల - 7 | పేజీలు -12 + 8

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## కేశవపట్నంలో ఉద్రిక్తత

### అటవీ శాఖ అధికారులపై గ్రామస్తుల దాడి



**ఆదిలాబాద్, (నినాదం):** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం కేశవపట్నం గ్రామంలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నా యి. వివరాల్లోకి వెళ్తే.. తెల్లవారు జామున కేశవపట్నం గ్రామంలో అటవీ శాఖ అధికారులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. కార్డెన్ సెర్చ్‌లో పలు ఇళ్లలో ▸▸తరువాయి2లో

## తెలుగు భాషను తక్కువ చేయొద్దు

- దేశ రాజకీయాల్లో తగ్గిన తెలుగు వారి ప్రాభవం
- ప్రపంచ తెలుగు సమాఖ్య సభలు హైదరాబాద్ వేదికగా జరగడం హర్షణీయం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, (నినాదం):** ప్రపంచ తెలుగు సమాఖ్య సభలు హైదరాబాద్ వేదికగా జరగడం హర్షణీయమని తెలం గాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో నిర్వహించిన ప్రపంచ తెలుగు సమాఖ్య 12వ ముగింపు వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. విదేశాలకు వెళ్లిన తెలుగు వారంతా ఇలా ఒక వేదిక మీదకు రావడం సంతోషంగా ఉందన్నారు.

వివరాలు 2లో..

## ఆధునిక టెక్నాలజీ హబ్ గా హైదరాబాద్

### ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**హైదరాబాద్, (నినాదం):** కృత్రిమ మేధ (ఏఐ), ఆధునిక సాకేతికలో గ్లోబల్ హబ్ గా హైదరాబాద్ విస్తరిస్తోందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ప్రతిభావంతులైన మానవ వనరులు, అద్భుతమైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నందున కొత్త సంస్థలు సిటీ వైపు ఆసక్తి కనబరుస్తున్నాయని అన్నారు. ఆదివారం నాడు కృత్రిమ మేధ ఆధారిత సేవలు, క్లౌడ్ కంప్యూటింగ్, డేటా డెలివరీలో అగ్రగామి సంస్థల్లో ఒకటైన 'డేటా ఎకానమీ' నూతన వర్క్ స్టేషన్ ను ఆయన హైటెక్ సిటీలో ప్రారంభించారు. క్వాంటమ్ కంప్యూటింగ్, డిజిటల్ ట్విన్స్, డేటా బదిలీ రంగాల్లో ఈ సంస్థ గణనీయ పురోగతిని సాధించడం సంతోషంగా ఉందని శ్రీధర్ బాబు తెలిపారు. ప్రభుత్వ పరంగా సంస్థ విస్తరణకు తమ వంతు సహాయం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. తాము ప్రారంభించిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ నైపుణ్యం ఉన్న మానవ వనరులను పరిశ్రమకు అందిస్తుందని ఆయన వెల్లడించారు. ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలకు సాఫ్ట్ వేర్ సంస్థలు విస్తరించాలని కోరుకుంటున్నట్టు మంత్రి తెలిపారు. స్టార్ట్ అప్ కంపెనీలు, ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ కేంద్రాలు, డేటా సెంటర్లు పెద్ద ఎత్తున ఏర్పాటవుతున్నందున యువతకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయన్న ఆశాభావం వ్యక్తం చేసారు. తాము నెలకొల్పే ఏఐ సిటీ అభివృద్ధిలో 'డేటా ఎకానమీ' భాగస్వామి కావాలని ఆయన కోరారు. వచ్చే ఏడాది చివరి నాటికి హైదరాబాద్ కేంద్రంలో మరో 500 మంది కొత్త ఉద్యోగులను నియమిస్తామని 'డేటా ఎకానమీ' ప్రతినిధులు మంత్రికి వివరించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు రవి కోపురి, జవహర్, రోషన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేతలను అడ్డుకోండి, నిలదీయండి

### రైతులకు మద్దతుగా నేడు రాష్ట్రవ్యాప్త నిరసనలకు కేటీఆర్ పిలుపు

- కేసీఆర్ రైతు బంధుగా, రేవంత్ రాబందుగా మిగిలిపోతారు...
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని నాశనం చేసింది ముమ్మాటికీ రేవంత్ రెడ్డినే : కేటీఆర్

**రైతు భరోసా ఎందుకు ఇవ్వరో రేవంత్ రెడ్డి చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రైతు భరోసాపై రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ నేతలను ఎక్కడికక్కడ నిలదీయాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లా డుతూ.. నేడు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలు, మండల కేంద్రాలు, నియోజకవర్గ కేంద్రాల్లో రైతులకు మద్దతుగా నిరసనలు తెలుపుతామని తెలిపారు.**



2

**హైదరాబాద్, (నినాదం):** హార్టికల్చర్ రైతులకు రైతు భరోసా ఇస్తారా ఇవ్వరా అనే దానిపై క్లారిటీ లేదని అన్నారు. ఉద్యోగులకు భూమితో సంబంధం లేకుండా చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గండం దాటేందుకు రైతు భరోసాపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని విమర్శించారు. రైతుబంధు పథకం ఉండాలా వద్దా అనేది రైతులు నిర్ణయం తీసుకోవాలని అన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ నేతలను ఎక్కడికక్కడ అడ్డుకోండి, నిలదీయండి అని పిలుపునిచ్చారు. నమ్మి ఓటేసిన పాపానికి పచ్చి మోసానికి పాల్పడ్డ ఈ కాంగ్రెస్‌ను రైతన్నలు పాతరేస్తారని కేటీఆర్ అన్నారు.

## లాలూతో కలవడం పొరపాటే..

### తెగేసి చెప్పిన బీహార్ సీఎం నితీశ్ కుమార్..!



**బీహార్(నినాదం):** బీహార్ సీఎం నితీశ్ కుమార్ ఆదివారం కీలక వ్యాఖ్యలు చేశారు. నితీశ్ కుమార్‌కు తమ తలుపులు తెరిచే ఉన్నాయని ఆర్జేడీ అధినేత, మాజీ సీఎం వివరాలు 2లో..

## ఇది ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం కట్టుబడి ఉంది

### భూమిలేని నిరుపేద కూలీలు కూడా మా బిడ్డలే..



- 10 సంవత్సరాలు పాలించిన టిఆర్ఎస్ నేతలు ఒక్క హామీ పూర్తి చేయలేదు
- మేము అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 50,000 ఉద్యోగాలు భర్తీ చేశాం
- వరంగల్ జిల్లా గీసుకొండ బహిరంగ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**వరంగల్ బ్యూరో, (నినాదం):** బిఆర్ఎస్ నేతలు ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసిన సంక్షేమ పథకాలు బారాబర్ అమలు చేస్తాం... ఇది ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం కట్టుబడి ఉంది పాలకుల కోసం కాదు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా ఇవ్వదు, ఐదు ఎకరాల కే పరిమితం చేస్తుంది అని బీఆర్ఎస్ నేతలు ఏది పడితే అది ప్రచారం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా వారి మీడియా సంస్థల్లో, సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేశారు. 10 సంవత్సరాలు పాలించిన

2లో..



## గత ప్రభుత్వం తప్పిదం వల్లే విశాఖ సెంట్రల్ జైల్లో ఈ పరిస్థితి

### రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత



**విశాఖ,(నినాదం):** రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆదివారం ఉదయం విశాఖ సెంట్రల్ జైల్‌ను సందర్శించారు. జైల్లో ప్రస్తుత పరిస్థితి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం హోంమంత్రి మాట్లాడుతూ.. విశాఖ సెంట్రల్ జైల్లో గంజాయి సరఫరా ఆరోపణలు వచ్చాయని, పూర్తి స్థాయిలో విచారణ చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం తప్పిదాల వలనే విశాఖ సెంట్రల్ జైల్లో ఇలాంటి పరిస్థితి వచ్చిం దని, ఖైదీల రక్షణే ముఖ్యమని అన్నారు. ఇటీవలే జైల్లో సెల్ ఫోన్లు బయటపడ్డాయని, సెల్ ఫోన్లు బయటపడిన చోట కూడా పరిశీలించామని, విచారణ అనంతరం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఫోన్‌లో ఎవరు ఎవరుతో మాట్లాడారో తెలుసుకుని వారిపై కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ▸▸తరువాయి5లో

## ప్రజాకాంక్షలకు వ్యతిరేకంగా పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి



వివరాలు 2లో..



## ఇంకా ఎన్నాళ్లు తప్పించుకుంటారు

### మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, ఇతర నాయకులను నిర్బంధించడాన్ని ఖండించిన మాజీ మంత్రి హరీశ్‌రావు

2

**హన్మకొండ, (నినాదం):** హన్మకొండ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, ఇతర నాయకులను నిర్బంధించడాన్ని మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. రైతు భరోసా పేరిట కాంగ్రెస్ చేసిన మోసంపై వరంగల్ పర్యటనలో ఉన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసి రిప్రజెంటేషన్ ఇచ్చే ప్రయత్నం చేస్తే అడ్డుకోవడం దుర్మార్గమని

## అభివృద్ధి చేయటమే ప్రభుత్వం లక్ష్యం

### గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి



5

## ఉనుక లారీల తీరిట్లు... ప్రయాణమెట్ల ?

- ప్రమాదమని తెలిసినా పట్టించుకోని ఆర్టీఏ అధికారులు
- మామూళ్ల మత్తువీడి తనిఖీలు చేపట్టాలంటున్న బాధితులు



ఎక్స్ ట్రా సెటప్ తో ఉనుక లారీ

**గోదావరిఖని జనవరి 05(నినాదం):** ఉనుక లారీలు ప్రయాణీకులకు ప్రమాదగంటికలుగా మారాయి.పరిస్థితిని ఆధారాలతో సహా 'నినాదం' ఎన్నిసార్లు హెచ్చరించినా జిల్లా రవాణాశాఖ అధికారుల్లో మాత్రం చలనం రావటంలేదు. తాజాగా ఆదివారం వేకువజామున స్థానిక బస్టాండ్ వద్ద రెండు లారీలు ప్రక్క ప్రక్కనే చాలా దూరం ప్రయాణించాయి. దీంతోరోడ్డుపై వచ్చిపోయే వాహనాలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడింది. సదరు లారీలు కనీస పైకప్పుకూడా లేకుండా వెళుతుండటంతో,వెనకాల వచ్చే ద్విచక్ర,ఇతర వాహనదారులపై తీవ్రంగా ఉనుక రాలింది. వాహనచోదకులు తీవ్ర అవస్థలు పడాల్సివచ్చింది.అయినా సదరు లారీల డ్రైవర్లు పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించారు. కాగా వీరి ధీమా వెనుక ఏ మతలబు దాగిఉందోనని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉనుక లారీలకు ఇరువైపులా రాడ్లతో అదనపు సెటప్ ఏర్పాటుచేసుకున్నా అధికారులు వాటికి ఫిట్ నెస్ ఎలా ఇస్తున్నారని బాధితులు ప్రశ్నిస్తున్నారు. మామూళ్లు తీసుకున్నా మాటవరుసకైనా తనిఖీలు చేయండని సూచిస్తున్నారు.

## పండుగ పూట... కోడి పందేల ఆట

- రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లోనే బెట్టింగ్‌లు
- గుట్టు చప్పుడు లేకుండా పందేలకు ఏర్పాట్లు
- లక్షల్లో బెట్ కాస్తున్న పందెం రాయుళ్లు
- పందేల మత్తులో పక్కదారి పడుతున్న యువత



2

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** మన సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా ప్రతి పండుగకు ఒక ప్రత్యేకత ఉంటుంది. పండుగ వచ్చిందంటే చాటు ఇంటిల్లి పాది ఆనందాలతో సంబురాలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. అయితే సంక్రాంతి పండుగ వచ్చిందంటే చాలు కోడి పందేలా ఆటనే గుర్తుకు వస్తుంది. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో మొదలైన ఓ పందెం ఆట రాష్ట్రాలు విడిపోయాక తెలంగాణ రాష్ట్రంలోకి అడుగు పెట్టింది. సంక్రాంతి వండుగ వస్తుందంటే పందెం కోళ్లను రెడీ చేస్తుంటారు. ఎక్కువగా ఆంధ్ర ప్రాంతం నుంచి పందెం కోళ్లను తీసుకువచ్చే కాలం నుంచి ఈనాడు తెలంగాణ రాష్ట్రంలోనే పందెం కోళ్లను తయారు చేస్తున్నారు. జనవరి మొదటి వారం నుంచే రాష్ట్రంలోని ఆయా ప్రాంతాల్లో పందెం కోళ్ల ఆటకు అన్ని ఏర్పాట్లు చేస్తుంటారు. ఇక ప్రభుత్వం, అధికారులు ఎంత నిఘా పెట్టినా సరిహద్దు ప్రాంతాల్లో జోరుగానే కోడి పందేలు ఆడుతూనే ఉన్నారు.

## కాంగ్రెస్ నేతలను
# అడ్డుకోండి, నిలదీయండి

కాంగ్రెస్ చేసిన దానికి మోసం అనే పదం చిన్నదైపోతది. దగా, నయవంచన పదాలు కూడా సరిపోవని విమర్శించారు. కాంగ్రెస్ రైతాంగానికి చేసిన ఈ ద్రోహం.. తెలంగాణ చరిత్రలో చీకటి అధ్యాయంగా మిగిలిపోతుందని వ్యాఖ్యానించారు. కపట నాటకాలకు, నోరు తెరిస్తే అబద్ధాలకు, బూటకపు వాగ్దానాలకు కేరాఫ్ కాంగ్రెస్/రేవంత్ అని రైతాంగానికి అర్థమైపోయిందని అన్నారు. తెలంగాణ చరిత్రలో రేవంత్ రైతుద్రోహిగా మిగిలిపోతాడని చెప్పారు. డిక్లరేషన్ కాదు కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చే గ్యారెంటీ అని రాహుల్ గాంధీ అన్నారని కేటీఆర్ గుర్తుచేశారు. రైతు భరోసా 12 వేలకు కుదించి సంబరాలు చేయాలని కాంగ్రెస్ అంటోంది.. కానీ ఎందుకు సంబరాలు చేయాలి.. రైతన్నలకు 15000 ఇస్తామని చెప్పి కోతలు పెట్టినందుకా అని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఓట్ల కోసం మాయమాటలు చెప్పి మోసం చేసినందుకు పాలాభిషేకాలు చేయాలా అని నిలదీశారు. కాంగ్రెస్ అబద్దాలకు డిక్షనరీలో కొత్త పదాలు కనిపెట్టాలని ఎద్దేవా చేశారు. రైతు రుణమాఫీ, రైతుబంధుకు కేసీఆర్ లక్ష కోట్లు ఖర్చు పెట్టారని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ రైతుబంధుగా నిలిచారు కానీ.. రేవంత్ రెడ్డి రాబందుగా మిగులుతారని విమర్శించారు. రాహుల్ గాంధీకి తెలంగాణకు వచ్చే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో డిసెంబర్ 3కు ముందు తీసుకుంటే 10 వేలు, తరువాత 15 వేలు రైతు భరోసా అన్న కాంగ్రెస్ నేతల మాటలు ఎక్కడ పోయాయని నిలదీశారు. గతంలో ఇచ్చిన పదివేలనే బిచ్చం అన్న రేవంత్.. మరి నువ్వు పెంచిన వెయ్యి రూపాయలు ఏంటి? ముష్టి వేస్తున్నావా అని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసం, దగా, నయవంచన అని మరోసారి రుజువయ్యిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రైతు భరోసా కింద 15 వేలు ఇస్తామని చెప్పి.. ఇప్పుడు 12 వేలకు కుదించడం రైతులను నిలువునా వంచించడమే అని విమర్శించారు. ఈ ద్రోహాన్ని తెలంగాణ రైతాంగం ఎప్పటికీ క్షమించరని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. నమ్మి ఓటేసిన పాపానికి పచ్చి మోసానికి పాల్పడ్డ ఈ కాంగ్రెస్‌ను రైతన్నలు పాతరేస్తారని అన్నారు. కాంగ్రెస్ చేసిన దానికి మోసం అనే పదం చిన్నదైపోతది. దగా, నయవంచన పదాలు కూడా సరిపోవని విమర్శించారు. కాంగ్రెస్ రైతాంగానికి చేసిన ఈ ద్రోహం.. తెలంగాణ చరిత్రలో చీకటి అధ్యాయంగా మిగిలిపోతుందని వ్యాఖ్యానించారు. కపట నాటకాలకు, నోరు తెరిస్తే అబద్ధాలకు, బూటకపు వాగ్దానాలకు కేరాఫ్ కాంగ్రెస్/రేవంత్ అని రైతాంగానికి అర్థమైపోయిందని అన్నారు. తెలంగాణ చరిత్రలో రేవంత్ రైతుద్రోహిగా మిగిలిపోతాడని చెప్పారు. డిక్లరేషన్ కాదు కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చే గ్యారెంటీ అని రాహుల్ గాంధీ అన్నారని కేటీఆర్ గుర్తుచేశారు. రైతు భరోసా 12 వేలకు కుదించి సంబరాలు చేయాలని కాంగ్రెస్ అంటోంది.. కానీ ఎందుకు సంబరాలు చేయాలి.. రైతన్నలకు 15000 ఇస్తామని చెప్పి కోతలు పెట్టినందుకా అని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఓట్ల కోసం మాయమాటలు చెప్పి మోసం చేసినందుకు పాలాభిషేకాలు చేయాలా అని నిలదీశారు. కాంగ్రెస్ అబద్దాలకు డిక్షనరీలో కొత్త పదాలు కనిపెట్టాలని ఎద్దేవా చేశారు. రైతు రుణమాఫీ, రైతుబంధుకు కేసీఆర్ లక్ష కోట్లు ఖర్చు పెట్టారని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ రైతుబంధుగా నిలిచారు కానీ.. రేవంత్ రెడ్డి రాబందుగా మిగులుతారని విమర్శించారు. రాహుల్ గాంధీకి తెలంగాణకు వచ్చే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో డిసెంబర్ 3కు ముందు తీసుకుంటే 10 వేలు, తరువాత 15 వేలు రైతు భరోసా అన్న కాంగ్రెస్ నేతల మాటలు ఎక్కడ పోయాయని నిలదీశారు. గతంలో ఇచ్చిన పదివేలనే బిచ్చం అన్న రేవంత్.. మరి నువ్వు పెంచిన వెయ్యి రూపాయలు ఏంటి? ముష్టి వేస్తున్నావా అని మండిపడ్డారు. ఓడ దాటే దాక ఓడ మల్లన్న.. ఓడ దాటాక బోడి మల్లన్న.. ఇదే కాంగ్రెస్ తీరు అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రేవంత్ నుంచి రాహుల్ దాకా రైతులకు చెప్పిందేంటి? చేసిందేంటి అని ప్రశ్నించారు. ఇచ్చిన మాట తప్పడమే ఇందిరమ్మ రాజ్యమా అని నిలదీశారు. దీనికి రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతాంగానికి తీరని ద్రోహం చేసినందుకు తెలంగాణ ప్రజాక్షేత్రంలో రేరవంత్ రెడ్డి ముక్కు నేలకు రాయాలని అన్నారు. నమ్మించి నయవంచన చేసినందుకు రాహుల్ గాంధీ 70 లక్షల మంది రైతులకు క్షమాపణలు చెప్పాలన్నారు. మ్యానిఫెస్టోలో రైతులకిచ్చిన ప్రధాన హామీని నిలబెట్టుకోనందుకు ముఖ్యమంత్రి ముందుగా రాష్ట్ర రైతాంగం ముందు లెంపలేసుకోవాలని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నాయకులు రైతుభరోసాపై మాట మార్చినందుకు ప్రజాక్షేత్రంలో ముక్కు నేలకు రాయాలన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగుల పరిస్థితులు బాగుండేదని రేవంత్ రెడ్డి అన్నారని కేటీఆర్ తెలిపారు. సీఎం పదవిలో కూర్చొని రేవంత్ రెడ్డి తెలంగాణను కించపరిచారని విమర్శించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. ఎవరిని మోసం చేయడానికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని దివాళాకోరు మాటలు ఎందుకు మాట్లాడుతున్నావని ప్రశ్నించారు. దేశంలో అత్యధిక జీతాలు ఇచ్చిన తెలంగాణ రాష్ట్రం గురించి రేవంత్ అవమానకరంగా మాట్లాడారని కేటీఆర్ మండిపడ్డారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఉద్యోగులకు పీఆర్సీ, డీఏ ఇచ్చింది బీఆర్ఎస్ కాదా? అని ప్రశ్నించారు. ఉమ్మడి రాష్ట్రంలో కన్నా తెలంగాణలోనే ప్రభుత్వ ఉద్యోగుల పరిస్థితి దిగజారిందని రేవంత్ మాట్లాడడం వారిని అవమానపరచడమే అని అన్నారు. కాళేశ్వరం, మిషన్ భగీరథ వంటి అనేక గొప్ప కార్యక్రమాలను ఎంతో కృషితో పూర్తి చేసిన ప్రభుత్వ ఉద్యోగుల స్థితిగతులపైన సీఎం రేవంత్ రెడ్డి అబద్ధాలు మాట్లాడారని కేటీఆర్ అన్నారు. రాష్ట్రం దివాళా తీసిందని రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడం కాదు కాంగ్రెస్ నేతల మానసిక పరిస్థితి బాగోలేదని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని నాశనం చేసింది ముమ్మాటికీ రేవంత్ రెడ్డినే అని విమర్శించారు. మూర్ఖంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వలన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అతలాకుతలమైందని తెలిపారు. రాష్ట్రానికి ఆర్థిక ఇంజన్‌గా ఉన్న హైదరాబాద్‌లో హైడ్రా, మూసీతో రియల్ ఎస్టేట్ పడిపోయిందని కేటీఆర్ అన్నారు. సంవత్సరంలో లక్షా 38 వేల కోట్ల అప్పు చేశారని విమర్శించారు.కేసీఆర్ అప్పు చేస్తే ప్రజలకు పంచారని.. మరి రేవంత్ అప్పు చేసి ఢిల్లీకి మూటలు పంపుతున్నారా అని ప్రశ్నించారు. దివాలా తీసింది తెలంగాణ రాష్ట్రం కాదు అని.. దివాళా తీసింది రేవంత్ రెడ్డి మెదడు అని ఎద్దేవా చేశారు. రూ. 5,943కోట్ల రెవెన్యూ మిగులుతో రాష్ట్రాన్ని అప్పగించామని తెలిపారు. రేవంత్ రెడ్డి నోటికి వచ్చినట్లు అబద్ధం మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

## కేశవపట్నంలో ఉద్రిక్తత

దొరికిన కలప దుంగలు, ఫర్నిచర్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రమంలో అటవీ అధికారులపై గ్రామస్తులు దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో జాదవ్ నౌశిలాల్ అనే బీట్ ఆఫీసర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. అలాగే అటవీ శాఖకు సంబంధిం చిన ఓ వాహనం పై దాడి చేసి అద్దాలు పగలకొట్టారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని భారీగా పోలీసు బలగాలను మోహరించారు. కాగా, దాడి విషయాన్ని అటవీ శాఖ అధికారులు గోప్యంగా ఉంచుతున్నట్లు సమాచారం పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఇంకా ఎన్నాళ్లు తప్పించుకుంటారు

మండిపడ్డారు. రైతు భరోసా కింద ఎకరాకు రూ. 7,500 ఇస్తామని చెప్పి మాట తప్పిన మీ తీరును చూసి యావత్ తెలంగాణ రైతాంగం చీదరించుకుంటున్నదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హరీశ్‌రావు విమర్శించారు. ఎక్కడ రైతులు తిరగబడతారో అని.. మంత్రుల పర్యటనల్లో భారీగా పోలీసులను మోహరించి ఎన్నాళ్ళు తప్పించుకుంటారని ప్రశ్నించారు. రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేసేదాకా మిమ్మల్ని ఎండగడుతూనే ఉంటామని.. ఎక్కడికక్కడ నిలదీస్తూనే ఉంటామని హెచ్చరించారు. పెద్ది సుదర్శన్ రెడ్డితో పాటు ఇతర బీఆర్ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## లాలూతో కలవడం పొరపాటే..

లాలూ ప్రసాద్ యాదవ్ చేసిన వ్యాఖ్యపై జేడీయూ సీనియర్ నేత నితీశ్ స్పందించారు. మళ్లీ లాలూ ప్రసాద్ యాదవ్‌తో కలిసే ప్రసక్తి లేదన్నారు. మళ్లీ ఆ పొరపాటు చేయబోనని చెప్పారు. గతంలో 2014 ఎన్నికల తర్వాత, 2020 తర్వాత రెండు దఫాలు ఆర్జేడీ సారథ్యంలోని గ్రాండ్ అలయెన్స్‌లో జనతాదళ్ యూ నేత నితీశ్ కుమార్ జత కట్టారు. కానీ కూటమి పక్షాల మధ్య విభేదాలతో ఆయన తిరిగి బీజేపీ సారథ్యంలోని ఎన్డీఏలో చేరారు. 'పవర్ కోసం ఎవరైనా ఏమైనా చేస్తారు. కానీ సూర్యాస్తమయం తర్వాత ఇంటి నుంచి బయటకు రావడానికి భయ పడతారు. వారితో పలుసార్లు కలిసి పొరపాటు చేశాను'అని నితీశ్ కుమార్ ఆదివారం మీడియాతో చెప్పారు. త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో నితీశ్ కుమార్ తమ సీఎం అభ్యర్థి అని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ప్రకటించిన తర్వాత లాలూ ప్రసాద్ యాదవ్.. నితీశ్ కుమార్‌కు మహా కూటమి తలుపులు తెరిచే ఉన్నాయని వ్యాఖ్యానించడం ప్రాధాన్యం సంతరించుకున్నది. గత ఏప్రిల్–జూన్ నెలల్లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజారిటీకి బీజేపీ కొద్ది దూరంలో నిలిచింది. ప్రస్తుతం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి నితీశ్ కుమార్ సారథ్యంలోని జేడీయూ, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు సారథ్యంలోని టీడీపీ మద్దతు కీలకంగా మారింది.

## పండుగ పూట..
# కోడి పందేల ఆట...

ముఖ్యంగా ఈ పందెం ఆటలతో యువత పెడదారి పడుతోందని చెప్పచ్చు. పందెం కోళ్లు, పేకాట, మత్తు పానియాలు, గుట్కా, మద్యం, గుడుంబా మత్తుకు చిత్తవుతూనే ఉంది. పండుగలు వచ్చాయంటే చాలు పందెం కోళ్ల వైపు పరుగెడుతున్నారు. గుట్టు చప్పడు కాకుం డానే గేమ్ ఆడుతూ వేలకు వేలు పోగొట్టుకుంటున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలాంటి సరిహద్దు ప్రాంతా ల్లోని కాటారం, మహాదేవపూర్, మల్హర్, పలిమెల, మహాముత్తారం, ములుగు జిల్లా తాడ్వా యి, వెంకటాపూర్, వాజేడు, ఏటూరునాగారం, గోవిందరావుపేట మండలాల్లోని అటవీ గ్రామాల్లో ఈ పందెలు గుట్టు చప్పడు కాకుండా జోరుగా సాగుతోంది. పందెం రాయు ళ్లు పోలీసుల కళ్లు గప్పి గ్రామాల సమీప అటవీ ప్రాంతాల్లో పందెం కోళ్ల గేమ్ ఆడుతున్నారు. పండుగలు వచ్చాయంటే చాలు నెల రోజుల ముందు నుంచే పందెం కోళ్ల గేమ్ స్టార్ట్ చేస్తున్నారు. చత్తీస్గఢ్, తెలంగాణ సరిహద్దు మండలాల్లోని అటవీ గ్రామాల్లో కోళ్ల పందెం జోరుగా సాగుతుండడంతో చత్తీ స్గఢ్, మహారాష్ట్ర నుంచి కూడా చాలా మంది ఈ ప్రాంతానికి వచ్చి కోడిపందెం ఆడుతున్నారు.

**కోళ్ళకు రెండింతలు పెరిగిన రేట్లు..** అటవీ గ్రామాల్లో కోళ్ల పందేలు జోరుగా కొనసాగుతుండడంతో కోడి పుంజుల రేట్లు రెండింతలు పెరిగాయి. ఒక్కో పందెం నాటు కోడి పుంజుకు రూ.2,500ల నుంచి రూ. 5వేల వరకు, జాతి కోడి పుంజుకు రూ. 5వేల నుంచి రూ. 10వేల వరకు రేటు పలుకుతోంది. అయితే పందెం కోళ్లు లోకల్గా దొరకక పోతే సరిహద్దు గ్రామాలకు వెళ్లి కొనుక్కుని వస్తున్నారు. పందెం రాయుడికి కోడి పుంజు నచ్చితే చాలు రేటు ఎంతైనా పెట్టి కొంటున్నారు. ఇలా వేలాది రూపాయలు ఖర్చు చేసి కోళ్లను కొనుగోలు చేస్తున్నారు. పందెం కోడి పుంజుకు ఎంత రేటైనా పెట్టడానికి వెనకాడడం లేదు.

**లక్షల్లో పందెం ఆటలు...** ఒకప్పుడు పందెం పుంజులకు రెండు వైపుల పోటీదారులు వేలకు వేలు పందెం కాసేవారు. కానీ ప్రస్తుతం లక్షల్లో బెట్టింగ్‌లు పెడుతున్నట్లు తెలుస్తోంది. చిత్ర, ఎర్ర పుంజు, తెల్ల పుంజు, పారడ అంటూ పుంజుల పేర్లు కూడా పెట్టి వాటికి పందెం వేస్తారు. ఒక్కో పుంజు వైపు రూ. 5వేల నుంచి రూ. 10వేల వరకు పందెం కాస్తున్నారు. దాంతో గెలిచిన పుంజు వైపు పందెం వేసిన వారికి ఓడిన పుంజు వారు అనున్నంత డబ్బు ఇవ్వాల్సిందే. ఇలా కోళ్ల పందెంలో అనేక మంది వేలు, లక్షల రూపాయలు పందేలు ఆడుతూ జేబులు గుల్ల చేసుకుంటున్నారు. అంతే కాదు చాలా మంది అప్పులు చేసి మరీ ఈ గేమ్ ఆడుతున్నారు.

**పండుగ వచ్చిందంటే పందాలే..** దసరా, సంక్రాంతి, దీపావళి, ఉగాది పండుగల వేళల్లో కోళ్ల పందెం రాయుళ్లు జేబులు గుల్ల చేసుకుంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో కోడి పందెలు జోరుగా సాగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా అటవీ గ్రామాలకు రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల నుంచి వచ్చి కోళ్ల పందెం కాస్తున్నారు. ఒక వేళ ఇక్కడి పిరిస్థితులు అనుకూలించక పోతే ఇక్కడి వారు వారి ఊర్లల్లకు వెళ్ళి పందెం కాస్తున్నారు. ఈ తంతు నిత్యం కొనసాగుతోంది. అయితే కోళ్ల పందేలు జరుగుతున్నాయనే సమాచారం పోలీసులకు అందినా పందెం రాయుళ్లు దారి మధ్యలో కొందరు కోరియర్లను ఉంచుకోవడంతో వారితో అందిన సమాచారంతో సంఘటనా స్థలం నుంచి పారిపోతున్నారు. ఏది ఏమైనా పండుగ వేళ కోళ్ల పందేలు అటవీ గ్రామాల్లో గుట్టు చప్పుడు కాకుండా జోరుగా కొనసాగుతున్నాయి.

## ఇది ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం కట్టుబడి ఉంది



టిఆర్ఎస్ నేతలు ఒక్క హామీ పూర్తి చేయలేదు. మేము అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 50,000 ఉద్యోగాలు భర్తీ చేశాం. గ్రూప్ వన్ పరీక్షను విజయవంతంగా నిర్వహించాము. రాష్ట్రంలో మహిళలు ఏ మూల నుంచి ఏ మూలకైనా ప్రయాణం చేసేందుకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించాము. రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని ఐదు లక్షల నుంచి 10 లక్షల కు పెంచాం. 500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల లోపు వినియోగించే పేదలకు ఉచితంగా విద్యుత్తు, పంటల బీమా, రైతు బీమా అమలు చేస్తున్నము. సన్నధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇస్తూ.. చివరి గింజ వరకు కొనుగోలు చేశాం. పాత పథకాలకు కోత విధించకుండా కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకు పోతుంది. మేం అధికారంలోకి వస్తే ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం, రేషన్ కార్డులు, రుణమాఫీ చేస్తామని ఎన్నికల ముందు ప్రకటించాము. ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలు నెరవేర్చుకుంటూ పోతున్నాం.. కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలుసగర్వంగా తలెత్తుకొని గ్రామాల్లో ప్రచారం చేయండి. ఇందిరమ్మ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను సంక్రాంతి సంబరాలతో పాటు విస్తృతంగా ప్రచారం చేయండి ప్రజల్లోకి తీసుకువెళ్లండి పదేళ్లపాటు పాలించిన టిఆర్ఎస్ నేతలు మిగులు బడ్జెట్ లో కూడా రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేయలేకపోయారు. మేము అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 2 లక్షల లోపు రుణమాఫీ చేశాం. దాదాపు 22 వేల కోట్లు రైతుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేశాము. ఆధార్ కార్డులో, బ్యాంకు పుస్తకంలో తప్పులు దొర్లి రుణమాఫీ కాకపోతే ఇంటింటికి సర్వే చేసి వారికి కూడా 2 లక్షల లోపు రైతు రుణమాఫీ చేశాము బిఆర్ఎస్ నేతలు ఎన్ని కుట్రలు చేసినా, ఇబ్బందులు సృష్టించిన ఇందిరమ ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడుతుంది సంక్రాంతికి రైతు భరోసా ఇవ్వబోతున్నాము. ఏడాదికి 12,000 రైతుల ఖాతాలో జమ చేస్తాము. బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలులోకి వచ్చిన జనవరి 26 నుంచి రైతు భరోసా నిధులు రైతులకు బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తాం భూమిలేని నిరుపేద కూలీలు కూడా మా బిడ్డలే.. వారి బ్యాంకు ఖాతాల్లో ఏడాదికి 12,000 జమ చేస్తాం. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటాం. బంగారు తెలంగాణ చేస్తామని 10 సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ నేతలు ఇల్లు కూడా ఇవ్వలేదని నా పాదయాత్ర సమయంలో మీరంతా ఆవేదన వ్యక్తం చేశారు. మీ ఆవేదనను అర్థం చేసుకొని ఇందిరమ్మ ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో 3500 ఇల్లు నిర్మించబోతుంది. ఇంటికి ఐదు లక్షల రూపాయల పెట్టుబడింది ప్రభుత్వం అందిస్తుంది. ఈ ఏడాది 5వేల కోట్లతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచితంగా కరెంటు సరఫరా చేస్తున్నాం. ప్రజా ప్రభుత్వం ప్రతి పని ప్రజల కోసం చేస్తుంది. పెద్ద ఎత్తున సంక్రాంతి సంబరాలు చేసుకోండి.. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికి విస్తృతంగా ప్రచారం చేయండి

## చంద్రబాబు పదవి ఆఫర్ చేశారు: మంద కృష్ణ



సిద్దిపేట జిల్లా: బీసీ వర్గీకరణ జరిగినప్పుడు ఎస్సీ వర్గీకరణ జరగడం న్యాయమేనని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ అన్నారు. ఇవాళ(ఆదివారం) గజ్వేల్ పట్టణంలో ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగ ఉపకులాల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సమ్మేళనంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ , ప్రజా గాయకుడు ఏపూరి సోమన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంద కృష్ణమాదిగ మాట్లాడుతూ.. సాధించిన వర్గీకరణను అమలు కాకుండా కొంతమంది అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. 30 ఏళ్లుగా అలుపెరగకుండా పోరాటం చేసి సాధించుకున్న వర్గీకరణను అడ్డుకోవాలని చూస్తున్నారని అన్నారు. రాజకీయ పార్టీల ప్రధాన నాయకులతో తనకు వ్యక్తిగతంగా సంబంధాలు ఉన్నాయని తెలిపారు . తన జాతి బిడ్డల కోసమే తన వ్యక్తిగత సంబంధాలు ఉపయోగపడ్డాయన్నారు. 1998లోనే తనకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంపీగా చేసే అవకాశం కల్పించిన.. తాను నిరాకరించానని మంద కృష్ణ మాదిగ గుర్తుచేశారు. 30 ఏళ్ల పోరాటంలో ఎన్నో అడ్డంకులు ఎదుర్కోని ముందుకెళ్లామని చెప్పారు. ఏపీలోనీ మాదిగ పల్లెలో సీఎం చంద్రబాబు పర్యటనలో చిన్న పిల్లలతో మాట్లాడుతూ బాగా చదువుకోండి త్వరలోనే ఎస్సీ వర్గీకరణ చేయబోతున్నానని చెప్పారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం అన్ని రాజకీయ పార్టీలతో సంబంధాలను ఏర్పాటు చేసుకున్నామని చెప్పారు. ఏ రాజకీయ పార్టీలో తాను లేను.. కానీ అందరితో సంబంధాలు ఉన్నాయని అన్నారు. తన జాతి బాగుకోసమే తాను సంబంధాలు ఏర్పాటు చేసుకున్నానని తెలిపారు. జనాభాలో మాదిగలు అన్ని రంగాల్లో వెనకబడి ఉన్నారన్నారు. 30 ఏళ్లలో తాను ఏ రాజకీయ పార్టీ కండువా వేసుకోలేదని స్పష్టం చేశారు. తాను ఏ పార్టీకి వ్యతిరేకం కాదు.. సానుకూలం కాదని అన్నారు. పదవులు ముఖ్యం కాదని తన ప్రయాణం కొనసాగుతుందన్నారు. ఎస్సీ వర్గీకరణ జరిగితేనే తన జాతికి న్యాయం జరుగుతుందనే తాను పోరాటం చేస్తున్నానని అన్నారు. నాలుగేళ్లు వర్గీకరణ అమలు జరిగినప్పుడే మన బిడ్డలకు ఉద్యోగాలు వచ్చాయని గుర్తుచేశారు. 1997లో వర్గీకరణ జరిగిందని.. రెండు నెలల్లోనే దానిని రద్దు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తర్వాత మళ్లీ ఐదేళ్లు వర్గీకరణ అమలు జరిగితే దానిని 2004లో మళ్లీ రద్దు చేయించారని మంద కృష్ణ మాదిగ వాపోయారు. 2023లో ఎస్సీ వర్గీకరణ కోసం సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చిందని గుర్తుచేశారు. ఆనందం ఆవిరి చేసే కుట్రలు ఇప్పుడు జరుగుతున్నాయని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణ కోసం ఎన్ని అడ్డంకులు ఎదురైనా అంతిమ విజయం తమదేనని చెప్పారు. దేశంలో అన్ని రాష్ట్రాల కంటే ముందే తెలంగాణలో వర్గీకరణ అమలు చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని గుర్తుచేశారు. ఇచ్చిన మాట నిలుపుకోకుండా కమిషన్‌ల పేరుతో కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో కూడా వర్గీకరణ అంశం ఉందని తెలిపారు. మాలల ఒత్తిడితోనే వర్గీకరణ అమలు జరగడం లేదన్నారు. మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక శక్తులను తెరచాటున ఉన్న వాళ్లు నేడు ముందుకు వచ్చి అడ్డుకుని తీరుతామని ప్రకటిస్తున్నారని అన్నారు. వచ్చే నెల 2వ తేదీన లక్ష డప్పులతో హైదరాబాద్ దద్దరిల్లెలా భారీ సభ నిర్వహిస్తామని ప్రకటించారు. డప్పు మాదిగల సంస్కృతికి వాయిద్యమని.. తమకు ఎస్సీ వర్గీకరణ అనివార్యమని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ పేర్కొన్నారు.



## తెలుగు భాషను
# తక్కువ చేయొద్దు

మూడు దశాబ్దాల క్రితం దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ చేతుల మీదుగా ప్రపంచ తెలంగాణ సమాఖ్య ప్రారంభమైందని గుర్తుచేశారు. దేశంలోనే హిందీ తరువాత అత్యధికంగా మాట్లాడే భాష తెలుగు అని చెప్పారు. దేశ రాజకీయాల్లో ఎంతో మంది తెలుగు వారు క్రియాశీలకంగా వ్యవహరించారంటూ నీలం సంజీవరెడ్డి, పీవీ నరసింహారావు, ఎన్టీఆర్, వెంకటస్వామి, జైపాల్ రెడ్డి, వెంకయ్య నాయుడు తదితరుల పేర్లను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. కానీ ప్రస్తుత దేశ రాజకీయాల్లో తెలుగు వారి ప్రాభవం తగ్గిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయం, సినీ, వాణిజ్య రంగాల్లో రాణించినా మన భాషను మాత్రం మరిచి పోవద్దన్నారు. పర భాషా జ్ఞానం సంపాదించాలి... కానీ మన భాషను గౌరవించుకోవాలన్నారు. తెలుగును గౌరవిస్తూ ఈ మధ్య కాలంలో తమ ప్రభుత్వం జీవోలను ఈ భాషలోనే ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తుందని వివరించారు. తాను విదేశాల్లో పర్యటన సందర్భంగా... దేశంలోని వివిధ రాష్ట్రాలకు వెళ్లిన సమయంలో ఎంతో మంది తెలుగు వారు తనను కలిశారని చెప్పారు. ఆయా దేశాల్లో స్థిరపడిన తెలుగు వారు మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టండి, తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని పిలుపు ఇచ్చినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రైజింగ్ నినాదంతో 2050 అభివృద్ధి ప్రణాళికలతో తాము ముందుకు వెళుతున్నామని స్పష్టం చేశారు. ప్రపంచంలో అత్యున్నత నగరంగా ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేసేందుకు తమ ప్రభుత్వం ప్రణాళికలు సైతం సిద్ధం చేస్తుందన్నారు. తెలంగాణ, ఏపీ రాష్ట్రాలు అభివృద్ధిలో ప్రపంచంతో పోటీపడేలా ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.

## ప్రెషర్ బాంబు పేలి వ్యక్తికి గాయాలు



**వెంకటాపురం (నూగూరు), జనవరి 5(నినాదం న్యూస్):** ములుగు జిల్లా వెంకటాపురం (నూగూరు) మండల పరిధిలోని వీరభద్రవరం గ్రామ శివారు అటవీ ప్రాంతంలో వంట చెరుకు సేకరణ కోసం అంకన్నగూడెం గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు కుర్సం ఎడమయ్య, సోడి నర్సింహారావు, బొగ్గుల నవీన్ అటవీ ప్రాంతానికి వెళ్లారు వంట చెరుకు సేకరించి తిరిగి వస్తున్న క్రమంలో బొగ్గుల నవీన్ అనే వ్యక్తి ప్రమాదవశత్తు ప్రెషర్ బాంబుపై కాలు వేయగా ఒక్కసారిగా పేలింది. అప్రమత్తమైన తోటి వ్యక్తులు వెంటనే వెంకటాపురం పోలీస్ లకి సమాచారం అందించడంతో వారు హుటాహుటిన 108 కి సమాచారం అందించారు. గాయపడ్డ వ్యక్తి ఏటూరునాగారం వైద్యశాలకి తరలించారు. ఎటువంటి ప్రాణాపాయం లేదని వైద్యులు నిర్ధారించి మెరుగైన చికిత్స కోసం ములుగు ఏరియా వైద్యశాల కి తరలించారు. అటవీ ప్రాంతంలో ప్రెషర్ బాంబు మావోయిస్టులు అమర్చి ఉంటారని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

### ప్రారంభం కానున్న చర్లపల్లి
## న్యూ టర్మినల్ రైల్వే స్టేషన్ ప్రారంభం



హైదరాబాద్:
తెలంగాణ రాజధాని హైదరాబాద్ నగర శివార్లలో కొత్తగా నిర్మించిన చర్లపల్లి టర్మినల్ రైల్వే స్టేషన్ సోమవారం ప్రారంభం కానున్నది. రిమోట్ వీడియో లింక్ ద్వారా చర్లపల్లి టర్మినల్ రైల్వే స్టేషన్‌ను ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభిస్తారు. సోమవారం ఉదయం 10.15 గంటలకు చర్లపల్లి రైల్వే స్టేషన్ రెండో ప్రవేశ ద్వారం వద్ద ప్రారంభ వేడుక జరుగుతుందని దక్షిణ మధ్య రైల్వే (ఎస్‌సీఆర్) ఆదివారం ఓ ప్రకటనలో తెలిపింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, సీఎం ఏ రేవంత్ రెడ్డి, కేంద్ర భూగర్భ గనుల శాఖ మంత్రి జీ కిషన్ రెడ్డి, రైల్వేశాఖ సహాయ మంత్రి వీ సోమన్న, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, తెలంగాణ ఐటీ మంత్రి డీ శ్రీధర్ బాబు, ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొంటారు. దక్షిణ మధ్య రైల్వే (ఎస్‌సీఆర్) జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ కూడా హాజరవుతారు. దక్షిణ మధ్య రైల్వే నెట్ వర్క్ పరిధిలో చర్లపల్లి రైల్వే స్టేషన్ కీలకం కానున్నది. హైదరాబాద్ నగర ట్రాఫిక్ సమస్య పరిష్కరించడంతోపాటు ప్రయాణికుల సౌకర్యార్థం చర్లపల్లి టర్మినల్

## ప్రజాకాంక్షలకు వ్యతిరేకంగా పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం: ఏలేటి

హైదరాబాద్, (నినాదం న్యూస్): రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ఆకాంక్షలకు వ్యతిరేకంగా పని చేస్తున్నదని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్ర మంత్రివర్గం శనివారం తీసుకున్న నిర్ణయాలు నిరాశ పరిచాయని ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో చెప్పారు. రైతులకు పెట్టుబడి సాయం కింద రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వనున్న రైతు భరోసాపై స్పష్టత లేదన్నారు. పెన్షన్ పెంపు, ఆరు గ్యారంటీలను పట్టించుకోకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అని ఆరోపించారు. రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయాలు కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు ఉన్నాయని చెప్పారు. తాను లేవనెత్తిన పలు అంశాలపై స్పందించక పోవడం ప్రభుత్వం తప్పు చేసిందనే దానికి నిదర్శనం అని ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కంపెనీ వ్యవహారంలో ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరవాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్ లిఫ్ట్ టెండర్లలో గోల్ మాల్ సంగతేమిటని నిలదీశారు. ఈ అన్ని అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పోరాడుతామని, రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీస్తాం అని స్పష్టం చేశారు.

# ఏజెన్సీలో గుప్పుమంటున్న గుడుంబా





- పట్టించుకోని అధికారులు
- నిండు జీవితాలను నాశనం చేసుకుంటున్న యువత
- చిన్న వయస్సులోనే వితంతువులుగా మారుతున్న మహిళలు
- చితికిపోతున్న కుటుంబాలు

**మంగపేట, జనవరి 05 (నినాదం న్యూస్):** ఏటూరునాగారం ఏజెన్సీలోని పలు గ్రామాలలో గుడుంబా గుప్పుమంటుంది. గుడుంబాను అరికట్టాల్సిన అధికారుల తీరు గమ్మత్తుగా ఉండడంతో పల్లెల్లో గుడుంబా ఏరులై పారుతుంది. ఏటూరునాగారం ఏజెన్సీలోని ఏటూరునాగారం, కన్నాయి గూడెం, మంగపేట, వాజేడు, వెంకటాపురం (నూగూరు) మండలాలలోని పలు గ్రామాలలో విచ్చల విడిగా గుడుంబా తయారీ, గుడుంబా విక్రయాలు జరుగుతున్నాయి. పల్లెల్లో గుడుంబాను పూర్తిగా అరికట్టాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంటే గుడుంబా తయారీ కాకుండా చూడాల్సిన ఆబ్కారీ అధికారులు నిర్లక్ష్యంగా, "మామూలుగా" చూసీ చూడనట్లు ఉండడంతో గుడుంబా రహిత రాష్ట్రంగా ఉండాలనే ప్రభుత్వ లక్ష్యం నీరు గారుతుంది.

**కుటీర పరిశ్రమగా గుడుంబా తయారీ..**

గుడుంబా తయారీకి కావాల్సిన బెల్లం, పటికలను ఏజెన్సీలోని ఆయా మండలాలలో కొంతమంది రహస్యంగా గ్రామాలలో సరఫరా చేస్తుండడంతో గ్రామాలలో గుడుంబా తయారీ కుటీర పరిశ్రమగా మారింది. బెల్లం, పటిక విరివిగా దొరకడంతో ఇండ్ల ఆవరణలో, ఇంటి పరిసర ప్రాంతాలలో గుడుంబా తయారీ చేస్తే అధికారులు దాడులు చేసినప్పుడు దొరికిపోతామని గోదావరి తీర ప్రాంతాలలో, సమీప అటవీ ప్రాంతాలలో డ్రమ్ములలో బెల్లం పానకం నిల్వలు చేసి, అక్కడే రహస్యంగా గుడుంబా తయారీ చేసి కొంతమంది ఏజెంట్ల ద్వారా గ్రామాలలో గుడుంబా విక్రయదారుల ఇండ్ల వద్దకే పంపిస్తున్నారు. మరి కొంతమంది తమ ఇండ్లలోనే గుడుంబా తయారీ చేస్తున్నారు. గుడుంబా తయారీ, విక్రయాలు జరిపే వారు స్వంత ధనార్జన వలన కొన్ని వందల కుటుంబాలు నాశనం అవుతున్నాయి. గుడుంబా త్రాగి త్రాగి కుటుంబ యజమాని చనిపోవడంతో ఎన్నో కుటుంబాలు చీకట్లోనే మగ్గుతున్నాయి.

**రహస్యంగా బెల్లం, పటిక సరఫరా..**

గుడుంబా తయారీకి ముడి సరుకుగా ఉపయోగించే బెల్లం, పటిక వరంగల్ నుండి ఒకటి, రెండు ట్రాన్స్ పోర్ట్ వాహనాలతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు, భద్రాచలం తదితర ప్రాంతాల నుండి కూడా పలు మార్గాలు, పలు పద్దతులలో రహస్యంగా రవాణా అవుతుందనేది బహిరంగ రహస్యమే. ఇలా రవాణా చేస్తుండగా గతంలో పట్టుబడిన సందర్భాలు కూడా ఉన్నాయి. గుడుంబా నిర్మూలనలో భాగంగా ప్రభుత్వం గుడుంబా తమారీదారులకు ప్రత్యామ్నాయ ఉపాధి కోసం ఆటోలు, సబ్సిడీ రుణాలు అందిస్తుండగా ప్రత్యామ్నాయ ఉపాధి పొందిన వారిలో కూడా కొంత మంది మళ్ళీ గుడుంబా తయారు చేస్తున్నారనే విమర్శలు వినవస్తున్నాయి.

**అధికారుల తీరుపై విమర్శలు..**

గుడుంబా తయారీ, విక్రయాలను అరికట్టాల్సిన ఆబ్కారీ శాఖ అధికారులు, సిబ్బంది నామ మాత్రంగా తమ విధులను నిర్వహిస్తుండడంతోనే పల్లెల్లో గుడుంబా ఏరులై పారుతుందని విమర్శలు ఉన్నాయి. అంతే కాకుండా పెద్ద మొత్తంలో గుడుంబా తయారీ చేసే వారు కొంతమంది అధికారులకు నెలవారీ ముడుపులు ముట్ట చెప్పడంతో గుడుంబా తయారీ, విక్రయాలను చూసీ చూడనట్లు వదిలేస్తున్నారనే ఆరోపణలు సైతం వినవస్తున్నాయి. గుడుంబా తయారీ కేంద్రాలపై అడపా దడపా దాడులు చేసి, నామ మాత్రపు కేసులు పెట్టి చేతులు దులుపు కుంటున్నారే కానీ పూర్తి స్థాయిలో గుడుంబా తయారిని అరికట్టలేకపోతున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. గుడుంబా తయారీ, విక్రయదారులపై కేసులు పెట్టి వదిలేయడమే కాకుండా గుడుంబా తయారీ చేసే కుటుంబాలను గుర్తించి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పిస్తే గ్రామీణ ప్రాంతాలలో గుడుంబా తయారీ, విక్రయాలను కొంతమేర నియంత్రించే అవకాశం ఉంది.

## గుడుంబా అమ్మకాలను నిలిపివేయాలి

గుడుంబా వ్యసనానికి బానిసైన యువత నిండు జీవితాలను నాశనం చేసుకుంటుంది. గ్రామాలలో వాడ వాడలా గుడుంబా విచ్చలవిడిగా తయారీ చేయడం, గల్లి గల్లీలో గుడుంబా దొరకడంతో మందు బాబులు గుడుంబాకు అలవాటు పడుతున్నారు. గుడుంబా మత్తులో పడ్డవారు తమ జీవితాలను నాశనం చేసుకుని మృత్యువాత పడుతుండడంతో ఆ కుటుంబాలలో చీకట్లు కమ్ముకుంటున్నాయి. గుడుంబా వ్యసవానికి బానిసై చిన్న వయస్సులోనే యువకులు చనిపోవడంతో గుడుంబా వ్యసనంతో భర్త చనిపోవడంతో చిన్న వయస్సులోనే వితంతువులు అవుతున్న మహిళలు ఎందరో ఉన్నారు. కుటుంబాన్ని పోషించే యజమాని గుడుంబా మహమ్మారికి బలికావడంతో కుటుంబ పోషణ భారమై చాలా కుటుంబాలు అష్ట కష్టాలు పడుతున్నాయి. ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి ఏటూరునాగారం ఏజెన్సీలో గుడుంబా తయారీ, విక్రయాలు, గుడుంబా తయారీకి ఉపయోగించే బెల్లం, పటిక విక్రయాలను అరికట్టాలి.



\- ఎం.ఆర్.పీ.ఎస్ నాయకులు గుగ్గిళ్ళ సురేష్


# సింగరేణి ఓసీలో భారీ ప్రమాదం

- బాధితున్ని గుట్టుచప్పుడు కాకుండా భద్రాచలం వైద్యశాలకు తరలించిన యాజమాన్యం
- ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ వెల్లడి



**మణుగూరు, జనవరి 5(నినాదం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు సింగరేణి కాలరీస్ సంస్థలో ఒక ప్రైవేట్ కంపెనీలో శనివారం రాత్రి భారీ ప్రమాదం జరిగిందని సింగరేణి సంస్థఅధికార ట్రేడ్ యూనియన్ ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ రాంగోపాల్ తెలిపారు. శనివారం రాత్రి మణుగూరు ఓసి ఫోర్ ఆఫ్ లోడింగ్ కంపెనీలో పనిచేస్తున్న కార్మికునికి నాలుగు రోజుల క్రితం యాక్సిడెంట్ జరిగినట్లు ఆయన తెలిపారు. ఈ ప్రమాదంలో కార్మికుడికి తీవ్ర గాయాలు తగిలి రెండు కాళ్లు విరిగిపోయినట్లు ఆయన పేర్కొన్నారు. నియమ నిబంధనల ప్రకారం ఆఫ్ లోడింగ్ లో ప్రమాదం జరిగితే వెంటనే సింగరేణి అధికారులకు అక్కడ పనిచేస్తున్న సూపర్వైజర్ కు తెలియజేయాల్సిన కంపెనీ రూల్ ప్రకారం ఉందని ఆయన పేర్కొన్నారు. ఆ తర్వాత మైనింగ్ ఇన్స్పెక్టర్ కి తెలియపరచాలి మరియు గుర్తింపు సంఘానికి సమాచారం అందించాలి అని పేర్కొన్నారు. వెంటనే ప్రమాదం మూలంగా తీవ్రంగా గాయపడ్డ కార్మికులకు సింగరేణి హాస్పిటల్లో ముందు ట్రీట్మెంట్ ఇప్పించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఆ తర్వాత ప్రమాద స్థాయిని బట్టి కార్పొరేట్ ఆసుపత్రికి సింగరేణి యాజమాన్యం పనిచేస్తున్న ప్రైవేటు కంపెనీ యాజమాన్యం రిఫర్ చేయాల్సిన అవసరం ఉంటుందని ఆయన అన్నారు. అటువంటి సింగరేణి కంపెనీ నిబంధనలు లెక్కచేయని సంస్థలో పనిచేస్తున్న ప్రైవేటు కంపెనీ యాజమాన్యం దొంగ చాటున తీవ్రంగా గాయపడ్డ కార్మికుడిని భద్రాచలం తరలించి గుట్టు సప్పుడు కాకుండా వైద్యం అందిస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ కార్మికులకు రెండు కాళ్లు విరిగినట్లు సమాచారం అందిందని ఆయన తెలిపారు. ప్రైవేటు ఓబి కంపెనీలలో గతంలో అనేక ప్రమాదాలు జరిగినప్పుడు ఇదే పద్ధతులను ప్రైవేటు కంపెనీల అవలంబించి కార్మికులను సింగరేణి సంస్థను దారుణంగా మోసం చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. ప్రమాదంలో గాయపడిన కార్మికుడు కుటుంబం సభ్యులు అందించిన సమాచారం ప్రకారం సరైన వైద్యం అందించకపోవడంతో బాధితుడు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. రెండు కాళ్లు కోల్పోయిన కార్మికుడు కుటుంబాన్ని ఎవరు ఆదుకోవాలని కనీసం సింగరేణి యాజమాన్య సంస్థకు కూడా సమాచారం ఇవ్వకపోవడం ఎంతవరకు న్యాయమని ఆయన ఆరోపించారు. ఇటువంటి ప్రమాదాలు ఎన్నో జరిగిన ఇటు సింగరేణి యాజమాన్యం గాని అందులో పని చేస్తున్న ప్రైవేటు కంపెనీలు యాజమాన్యాలు కానీ కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ ఉత్పత్తి వైపే దృష్టి సారించడం చాలా దుర్మార్గమైన చర్యని అని ఆరోపించారు. ఇంత జరుగుతున్న ఓబి కంపెనీలో ప్రైవేట్ సంస్థలు తీరు మారకపోవడం చాలా విచారకరమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థలో ప్రైవేటు యాజమాన్యం పెత్తనంతో ఎంతోమంది ప్రైవేట్ కార్మికులు ప్రాణాలు సైతం పోగొట్టుకుంటున్నారని అయినా ఇరు వర్గాలు కూడా స్పందించడం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం సంఘటనపై విచారణ జరిపించి బాధ్యులపై చర్య తీసుకోవాలని రాంగోపాల్ డిమాండ్ చేశారు. ఈ స్థితిలో కూడా సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని అని హెచ్చరిక జారీ చేశారు. రెండు కాళ్లు పోగొట్టుకున్న కార్మికుడిని సింగరేణి యాజమాన్యం ప్రైవేట్ కంపెనీ యాజమాన్యం పూర్తిస్థాయిలో ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**మహేశ్వరం, జనవరి 5 (నినాదం న్యూస్):** వీరశైవ లింగాయత్ లింగ బలిజ సమాజం కడ్తాల్ మండలం కమిటి అధ్యక్షులు చాట్ల సర్వేశ్వర్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమం కి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు మిర్యాణం అనిల్ కుమార్ మరియు రేవల్ల రాజు శర్మగారుభక్తి టివి కోటి దీపోత్సవం ప్రధాన అర్చకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా మహాత్మా బసవేశ్వరుడు చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలనతో పూజలు చేసి ప్రారంభించారు అలాగే గత సంవత్సరం మరణించిన మండల కేంద్రం చెందిన మిరియణం శరణబసప్ప గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి ఆత్మ శాంతి కొరకు మౌనం పాటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సభా అధ్యక్షులు చాట్ల సర్వేశ్వర్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వీరశైవ లింగాయత్ లింగ బలిజ కులస్తులకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలన అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు, జిల్లా అధ్యక్షులు అనిల్ కుమార్ మాట్లాడుతూ లింగా బలిజ కులస్తులు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని వారికి అన్ని విధాల సహాయం సహకారాలు అందిస్తానని తెలిపారు ఈ యొక్క గౌరవ సలహాదారులు మల్లికార్జున అయ్యగారు, కార్యక్రమంలో కోశాధికారి ఉప్పు బుచ్చప్ప, నేతీ ఈశ్వరప్ప నేతి మల్లేష్ మిర్యాణం సంతోష్ నాగభూషణం, నీలకంఠం, రాజు, రుద్రంగి మహేష్ కణుతాల నాగప్ప, కణుతాల మల్లప్ప, ఆకుల సంతోష్ కుమార్, మిరియణం రఘు,గౌరి శంకర్, సుధకర్ తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్‌కు ఘన సన్మానం




**మహేశ్వరం, జనవరి 5 (నినాదం న్యూస్):** తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన అనూష అనే అమ్మాయి కానిస్టేబుల్ ఉద్యోగం పొందిన సన్మానించారు. ఆదివారం ఉప్పల చారిటబుల్ ట్రస్టు సహకారంతో కానిస్టేబుల్ ఫిజికల్ ట్రైనింగ్ పొంది నా తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన సంగనామని అనూష తండ్రి జంగయ్య కానిస్టేబుల్ ఉద్యోగం పొందిన సందర్భంగా ఆదివారం కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి జెడ్పిటిసి మాజీ తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ కు మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన అనూష అనే అమ్మాయికి మంజుల వెంకటేష్‌తో నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమెకు శాలువాతో ఘనంగా సత్కరించారు. ప్రస్తుతం అనూష రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తున్నారు. ఆమెకు ప్రత్యేక అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సమాజ సేవలు అన్ని రంగాలు రాణించాలన్నారు. ఉజ్వల భవిష్యత్తు తీర్చదిద్దడం ఉప్పల వెంకటేష్ తోనే సాధ్యమన్నారు. సహాయ సహకారాలు అందించడంలో ఉప్పల వెంకటేష్ తోనే సాధ్యమని ఆయన కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు



**హైదరాబాద్, జనవరి 5 (నినాదం న్యూస్):** సికింద్రాబాద్ డిప్యూటీ కమిషనర్ సుభాష్ గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డిని తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.


### మల్లిఖార్జున స్వామి కళ్యాణోత్సవంలో పాల్గొన్న భీమ్ భరత్



**చేవెళ్ల, జనవరి 05 (నినాదం న్యూస్):** చేవెళ్ల నియోజకవర్గం మొయినబాద్ మండలం నాగి రెడ్డి గూడ గ్రామంలో శ్రీ శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి వారి జాతర కళ్యాణ మహోత్సవం లో చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జ్ భీమ్ భరత్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆశీస్సులు ప్రజలందరి పైన ఉండాలని కోరారు. అనంతరం చిలుకూరు చర్చ్ ప్రార్థనా లో పాల్గొని క్రైస్తవ సోదరులకు, గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.శ్రీరామ్ నగర్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు ఎం ప్రభాకర్ వారి నాన్న ఎల్లయ్య గారు ఈరోజు మరణించగా వారి పార్థివ దేహానికి ఘన నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ పార్లమెంట్ సభ్యులు ఎం అంజన్ కుమార్ యాదవ్, రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్, మొయినాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాణయ్యా, సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి, ఎంపీటీసీ రాజు, బాకారాం మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, దామర్లపల్లి మాజీ సర్పంచ్ బార్ల యాదయ్య, కొమరబండ సుభాష్, చిలుకూరు రాజు, వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గణేష్, నాగి రెడ్డి గూడ యాదవ సంగం సభ్యులు, అధ్యక్షులు, సంజీవ, సంజీవ రెడ్డి, చిలుకూరు గ్రామ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహా పడిపూజ

- పాల్గొన్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, బిఆర్ఎస్ నాయకుడు కార్తీక్ రెడ్డి



**చేవెళ్ల, జనవరి 05(నినాదం న్యూస్):** చేవెళ్ల మండలం ఊరెళ్ల గ్రామంలో మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్ ఆధ్వర్యంలో మహా పడిపూజను గ్రామంలో ఘనంగా నిర్వహించారు. మహా పడి పూజకు చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పట్లోళ్ళ కార్తీక్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహా పడి పూజకు అయ్యప్పస్వామి భక్తులు వేలాదిగా పాల్గొని స్వామివారిని స్మరించుకున్నారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల అయ్యప్ప స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
(భారత ప్రభుత్వ యాజమాన్య సంస్థ)
మహబూబ్‌నగర్-II బ్రాంచి Sol Id : 03501- మహబూబ్‌నగర్ రీజియన్
మొబైల్ : 9490501008 ఇ-మెయిల్ ఐడి : ubin0803502@unionbankofindia.bank
Ref: 03501/SARFAESIA/Possession Notice/57579350/2024-25 తేది : 01-01-2025

**స్వాధీనత ప్రకటన**

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్8(1)) (స్థిరాస్తి కొరకు)

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మహబూబ్‌నగర్-II బ్రాంచి, (Sol Id: 03501) యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్, 2002 (చట్టం 54/2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువు కోవల్సిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు నోటీసు అందిన తేది నుండి అరవై రోజుల్లోగా నోటీసులో తెలిపిన మొత్తము రూ. 25,83,753/- (ఇరవై ఐదు లక్షల ఎనభై మూడు వేల ఏడు వందల యాభై మూడు రూపాయలు మాత్రమే)లను + ఈ తేది వరకు వడ్డీ + ఇతర ఛార్జీలను చెల్లించవల్సిందిగా ఋణగ్రహీత/లు

ఋణగ్రహీత/దరఖాస్తుదారు : శ్రీమతి బాలమణి శంబు భర్త మధుసూదన్ శంబు, చిరునామా-1: ఫ్లాట్ నెం. 402, 4వ అంతస్తు, శ్రీ సాయి బాలాజీ టవర్స్, రాయచూర్ రోడ్, మహబూబ్‌నగర్, తెలంగాణ-509001. చిరునామా-2 : ఇ.నెం. 2-3-13/A, రాయచూర్ రోడ్, మహబూబ్‌నగర్ పట్టణం & జిల్లా, తెలంగాణ రాష్ట్రం-509001. చిరునామా-3 : 1-7-153/A/1, న్యూగంజ్, మహబూబ్‌నగర్ పట్టణం & జిల్లా, తెలంగాణ రాష్ట్రం-509001. చిరునామా-4 : ఇ.నెం. 2-1-311 నుండి 2-1-326, సర్వే నెం. 512, ఫ్లాట్ నెం. 204, 2వ అంతస్తు, వైష్ణవి లక్ష్మీ వెంకట విల్లా, పట్వారీ కంపౌండ్, వెజిటెబుల్ మార్కెట్, యాక్సిస్ బ్యాంక్ పైన, నల్లకుంట, హైదరాబాద్, తెలంగాణ-500044. మొబైల్ : 9885295084.

సహదరఖాస్తుదారు : శ్రీ శంబు మధుసూదన్ తండ్రి శంబు శంకరయ్య, (M/s అక్షయ ట్రేడర్స్ యజమాని & M/s శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఇండస్ట్రీస్ భాగస్వామి) చిరునామా-1: ఫ్లాట్ నెం. 402, 4వ అంతస్తు, శ్రీ సాయి బాలాజీ టవర్స్, రాయచూర్ రోడ్, మహబూబ్‌నగర్, తెలంగాణ-509001. చిరునామా-2 : ఇ.నెం. 2-3-13/A, రాయచూర్ రోడ్, మహబూబ్‌నగర్ పట్టణం & జిల్లా, తెలంగాణ రాష్ట్రం-509001. చిరునామా-3 : 1-7-153/A/1, న్యూగంజ్, మహబూబ్‌నగర్ పట్టణం & జిల్లా, తెలంగాణ రాష్ట్రం-509001. చిరునామా-4 : ఇ.నెం. 2-1-311 నుండి 2-1-326, సర్వే నెం. 512, ఫ్లాట్ నెం. 204, 2వ అంతస్తు, వైష్ణవి లక్ష్మీ వెంకట విల్లా, పట్వారీ కంపౌండ్, వెజిటెబుల్ మార్కెట్, యాక్సిస్ బ్యాంక్ పైన, నల్లకుంట, హైదరాబాద్, తెలంగాణ-500044. మొబైల్ : 9885295084.

గ్యారంటర్ : శ్రీ వేపూరి రాజేందర్‌రెడ్డి తండ్రి వేపూరి చిన్నారెడ్డి, చిరునామా-1: ఇ.నెం. 6-1-89/1, హనుమాన్‌పుర, మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ-509001. చిరునామా-2: డోర్ నెం. 45/A, అల్లీపూర్, రాయచూర్ రోడ్, మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ-509001. మొబైల్ : 9885166060.

వారిని కోరుతూ 25-09-2024వ తేదీనాటి డిమాండ్ నోటీసును జారీ చేయబడినది. బకాయి మొత్తమును చెల్లించడంలో ఋణగ్రహీత విఫలమైనందున, ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకోవల్సిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద తమకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువసంతకందారు 01 జనవరి 2025న స్వాధీనపర్చుకున్నారు. ముఖ్యంగా ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరిక చేయునది ఏమనగా సదరు ఆస్తితో ఎట్టి లావాదేవీలు జరపరాదు మరియు సదరు ఆస్తితో జరిపే ఎట్టి లావాదేవీలైనా రూ. 25,83,753/- (ఇరవై ఐదు లక్షల ఎనభై మూడు వేల ఏడు వందల యాభై మూడు రూపాయలు మాత్రమే)లను + ఈ తేది వరకు వడ్డీ + ఇతర ఛార్జీలు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మహబూబ్‌నగర్ బ్రాంచి-II (Sol Id: 03501) యొక్క ఛార్జీకి లోబడి ఉంటాయి. హామీగల ఆస్తిని విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి సదరు చట్టంలోని సెక్షన్ 13(8) నందలి నిబంధనలను గమనించవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

**ఆస్తి-1 షెడ్యూల్:** శ్రీ శంబు మధుసూదన్ తండ్రి శంబు శంకరయ్య & శ్రీ శంబు లక్ష్మణ్ తండ్రి శంబు శంకరయ్యలకు చెందిన తెలంగాణ రాష్ట్రం-509001, మహబూబ్‌నగర్ పట్టణం & జిల్లా, బోయపల్లి రైల్వేగేట్, మార్కెట్‌యార్డు సమీపాన, కొత్తచెరువు రోడ్, ఇ.నెం. 1-7-153/A1, 137.00 చ॥ గజాల విస్తీర్ణం, నివాస గృహం EMD మరియు సరిహద్దులు : తూర్పు : రైల్వే సరిహద్దు, పడమర : గంజ్ రోడ్, ఉత్తరం : సీరి, దక్షిణం : శంబు వీరయ్య నివాసం.

**ఆస్తి-2 షెడ్యూల్:** శ్రీమతి బాలమణి శంబు భర్త మధుసూదన్ శంబు కు చెందిన తెలంగాణ రాష్ట్రం-509001, మహబూబ్‌నగర్ పట్టణం & జిల్లా, రాయచూర్ రోడ్డు, అశోక్ టాకీస్ X రోడ్స్, శ్రీ సాయి బాలాజీ టవర్స్, నాల్గవ అంతస్తు, ఫ్లాట్ నెం. 402, వార్డు నెం. 2, బ్లాక్ నెం. 3, ఇ. నెం. 2-3-13/A & 2-3-13/A/1, 750.00 చ॥ అడుగుల విస్తీర్ణపు ప్లింత్ ఏరియా, నివాస గృహం EMD మరియు సరిహద్దులు : తూర్పు : 80'-0" అడుగుల వెడల్పు రోడ్, పడమర : నాలా, ఉత్తరం : పొరుగువారి ఆస్తి, దక్షిణం : పొరుగువారి ఆస్తి.

ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై/ ఫ్లాట్ నెం. 401 అవతల ప్రక్క ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై/ ఫ్లాట్ నెం. 403 అవతల ప్రక్క ఓపెన్ టు స్కై, ఉత్తరం: 5'-0" అడుగుల కారిడార్, దక్షిణం: ఓపెన్ టు స్కై.

తేది: 01-01-2025
ప్రదేశం: మహబూబ్‌నగర్
చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మహబూబ్‌నగర్-II బ్రాంచ్, (Sol Id: 03501)

## హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యంకు ఘన స్వాగతం



**వైరా, జనవరి 5(నినాదం న్యూస్):** నియోజకవర్గ కేంద్రమైన వైరాలో తెలంగాణ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ అభివృద్ధి చైర్మన్ నాయుడు సత్యనారాయణకు ఆదివారం ఘనంగా స్వాగతం పలికారు. స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయం నుంచి రింగ్ రోడ్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి ఆ గిరిజనుల నృత్యాలతో మహిళల కోలాటాలతో భారీ జన సందోహం మధ్య ఘన స్వాగతం పలికి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు వనమా విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూవాళ్ల దుర్గ ప్రసాద్, తెలంగాణ రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి, నూతి సత్యనారాయణ, దొడ్డ పుల్లయ్య, దాసరి దానియేలు, కట్టా కృష్ణార్జునరావ్ , నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సెల్‌టవర్స్ నిర్మాణం వద్దు


- గో బ్యాక్ సెల్ టవర్స్ అంటూ కదం తొక్కిన హెచ్చ్ఏఎల్ కాలనీవాసులు
- గాజులరామారం ప్రధాన రహదారిపై రాస్తారోకో ధర్నా




**కుత్బుల్లాపూర్, జనవరి 5 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ హెచ్ఐఎల్ కాలనీ నివాసులు సెల్‌టవర్ నిర్మాణం వద్దు ప్రజల ఆరోగ్యాలతో ఆడుకోవద్దు అంటూ స్థానికులు కదం తొక్కారు. గో బ్యాక్ సెల్‌టవర్స్ అంటూ ఆదివారం ఉదయం గాజులరామారం ప్రధాన రహదారిపై ప్లే కార్డ్స్ చేతబూని రాస్తారోకో నిర్వహించి ధర్నా చేపట్టారు. అంతకుముందు ఉదయం ఎమ్మెల్యే కేపీ వివేకానంద నివాసానికి వెళ్లి సెల్ టవర్ నిర్మాణం చేపట్టకుండా చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందించిన సెల్ టవర్ నిర్మాణ పనులు కొనసాగించడంతో స్థానికులు సహనం కోల్పోయారు. హెచ్ఏఎల్ కాలనీలో పారడైస్ ఫంక్షన్‌హాల్ వెనకాల కొత్తగా నిర్మిస్తున్న సెల్ ఫోన్ టవర్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ ధర్నా చేపట్టారు. ఇందులో భాగంగా కాలనీవాసులు పిల్లలతో సహా హెచ్ఏఎల్ కాలనీ కమాన్ దగ్గర రాస్తారోకో నిర్వహించి సెల్ టవర్ నిర్మాణానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సెల్‌టవర్ నిర్మాణంతో నిలిపివేయాలని కోరుతూ నిర్వహించిన రాస్తారోకో, ధర్నాతో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. పోలీస్ పోలీస్ అధికారులు జోక్యం చేసుకొని కాలనీవాసులకు చెప్పడంతో రాస్తారోకో ఆగింది. జీడిమెట్ల పోలీసులు సెల్ఫోన్ టవర్ నిర్మిస్తున్న ప్రాంతానికి వచ్చి ఆ ఫ్లాట్ ఓనర్‌తో మాట్లాడి సోమవారం ఉదయం పోలీస్ స్టేషన్‌కు రావాలని సూచించారు. వారితోపాటు కాలనీ వాళ్ళని కూడా రావాలని కోరారు. అప్పటివరకు ఎలాంటి నిర్మాణము చేయొద్దని ప్లాట్ ఓనర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఏఎల్ కాలనీ పెద్దలు మూర్తి, ఆంజనేయులు, కమలాకర్, శ్రీనివాస్ రావు, మోహన్, పరుస శ్రీనివాస్, శ్రీనివాసరెడ్డి, శంకర్, జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ

- మహా పడిపూజ నిర్వహించిన కావలి స్వరూప వెంకటేష్ బాబు



**చేవెళ్ల, జనవరి 05(నినాదం న్యూస్):** స్వామియే శరణం అయ్యప్పా..శరణం అయ్యప్పా.. స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో అంతరం గ్రామం మార్మోగింది. చేవెళ్ల మండలం అంతరం గ్రామానికి చెందిన కావలి స్వరూప వెంకటేష్ బాబు ఆధ్వర్యంలో గ్రామంలోని హనుమాన్ దేవాలయం వద్ద అయ్యప్ప స్వామి మహా పడిపూజను వైభవంగా నిర్వహించారు. మడపతి నాగరాజు నేతృత్వంలో జరిగిన పూజా కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు పాల్గొని అయ్యప్ప నామ స్మరణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు. మిరుమిట్లు గొలిపే విద్యుత్ కాంతులతో%ా% శబరిమలై సన్నిధిని తలపించేలా ప్రత్యేక అలంకరణ చేశారు. అష్టాదశ కలశాలతో ..అయ్యప్ప స్వామికి పంచామృతాభిషేకం చేసి కనుల పండుగగా అయ్యప్ప మహా పడిపూజను నిర్వహించారు. అయ్యప్ప స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. స్వామి 18 మెట్ల పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించి అయ్యప్ప,గణపతి, కుమార స్వామి విగ్రహలను ప్రతిష్టించి పూజలు చేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ బాబు మాట్లాడుతూ.. అయ్యప్ప స్వామి కృపా కటాక్షాలు గ్రామ ప్రజలపై ఉండాలని ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో జీవించాలని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రార్థించారు. ప్రతి ఒక్కరు భక్తి భావన కలిగి ఉండాలని సూచించారు. అనంతరం అయ్యప్ప స్వాములకు భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మహా పడి పూజకు కార్యక్రమానికి చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగి రెడ్డి, అంతరం గ్రామ మాజీ సర్పంచ్ సులోచన అంజన్ గౌడ్, గుడి మల్కాపూర్ డైరెక్టర్ పాండు యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గణపురం నరేందర్, మండల యూత్ కాంగ్రెస్ కార్యదర్శి గణపురం తరుణ్, రామస్వామి, అల్లి ప్రవీణ్, విష్ణు, అంబేద్కర్ సంఘం నాయకులు మణికంఠ, తెలుగు నవీన్, శ్రీనివాస్ రెడ్డి, గురు స్వాములు వెంకటేష్, శంకరయ్య, సన్నిధానం గురుస్వామి స్నేహిత్, గంట స్వాములు బాలకృష్ణ శేఖర్ నవీన్ కుమార్, విష్ణువర్ధన్ రెడ్డి, కన్నె స్వాములు అరుణ్ హరి బాలు సాయి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సంపాదకీయం

# ఇందిరా గాంధీ హంతకుల ఉరి తీత పూర్వాపరాలు



అమృతసర్ లోని స్వర్ణ దేవాలయం కేంద్రంగా బింద్రెన్ వాలా తదితరులు ఉగ్రవాద కార్యకలాపాలు సాగిస్తున్న నేప ద్యంలో, స్వర్ణ దేవాలయాన్ని ఉగ్రవాదుల నుంచి విడిపించే చర్యగా ఆపరేషన్ బ్లూ స్టార్కు దివంగత ప్రధాని ఇందిరా గాంధీ ఆదేశమిచ్చారు. భింద్రన్ వాలే, అమిక్ సింగ్, షాబేగ్ సింగ్ వంటి ప్రముఖులు సహా, ఆ ఆపరేషన్లో చాలా మంది మరణించారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం సైన్యం పక్షాన 79మంది, ఉగ్రవాదుల వైపున 492 మంది మరణించారు. ఐతే ఇతరుల కథనాల ప్రకారం సైనికులు 500 కన్నా ఎక్కువ సంఖ్యలోనూ, ఇతరులు 3వేల మంది, వీరిలో అధిక సంఖ్యాకులు సైనికచర్యలో చిక్కుకు పోయిన సాధారణ భక్తులు, చనిపోయారు. ఈ చర్యకు ప్రతీకారంగా ప్రధాని నివాసంలోనే ఆమె అంగరక్షకులే ఇందిర దారుణ హత్యకు పాల్పడ్డారు. ఈ దారుణ సంఘటన జరిగిన రోజు ఏమి జరిగిందో తెలుసుకుందాం. 1984 అక్టోబర్ 30 మధ్యాహ్నం ఇందిరా గాంధీ చేసిన చివరి ప్రసంగాన్ని ఎప్పటి లాగే ఆమె సమాచార సలహాదారు హెచ్వై శారదాప్రసాద్ తయారు చేశారు. ఆరోజు ఆమె ముందుగా తయారు చేసుకున్న ప్రసంగ పాఠం కాకుండా సొంతంగా మాట్లాడారు. ఆమె మాట్లాడే తీరులోనూ మార్పు కనిపించింది. ఇదిర ప్రసంగం ఇలా సాగింది: "నేనీ రోజు ఇక్కడున్నాను. రేపు బహుశా ఇక్కడ ఉండక పోవచ్చు. నేను ఉంటానా, ఉండనా అన్న దానిపై నాకేమీ బాధ లేదు. నేను సుదీర్ఘ కాలమే జీవించాను. నేను ప్రజాసేవలో నా జీవితాన్ని గడిపినందుకు గర్వపడుతున్నా. నేను నా చివరి శ్వాస వరకూ సేవ చేస్తూనే ఉంటాను. నేను చనిపోతే నా ఒక్కో రక్తం బొట్టూ దేశాన్ని పటిష్టం చేయడానికి తోడ్పడు తుంది." ఆ రాత్రి ఢిల్లీకి చేరుకునే సరికి ఇందిర బాగా అలసి పోయారు. ఆ రోజు రాత్రి ఆమె చాలా తక్కువ సేపు నిద్రపోయారు. ముందు గదిలో పడుకున్న సోనియా ఉదయం 4 గంటల సమయంలో ఆస్థమా మందు వేసుకోవడం కోసం బాత్రూంకు వెళ్లినప్పుడు ఇందిర మెలకువతోనే ఉన్నారు. ఆమె కూడా తన వెనుకే బాత్రూం వరకూ వచ్చారనీ, మందు వెదకడంలో తనకు సహాయం చేశారనీ సోనియా గాంధీ తన పుస్తకం 'రాజీవ్'లో రాశారు. మళ్లీ ఇబ్బంది కలిగితే తనను పిలవమనీ, తాను మెలకువ తోనే ఉంటానని ఇందిర తనకు చెప్పారని సోనియా రాశారు.

తక్కువ అల్పాహారం తీసుకుని, ఉదయం ఏడున్నరకల్లా ఇందిర తయారయ్యారు. ఆ రోజు ఆమె నల్లటి అంచున్న కాషాయ రంగు చీర కట్టుకున్నారు. మొదటి అపాయింట్మెంట్ పీటర్ ఉస్తీనోవ్తో. ఆయన ఇందిరా గాంధీపై ఒక డాక్యుమెంటరీ తీస్తున్నారు. ఒక రోజు ముందు జరిగిన ఒడిశా పర్యటనలో కూడా ఉస్తీనోవ్ ఆమెను చిత్రీకరించారు. మధ్యాహ్నం ఆమె బ్రిటన్ మాజీ ప్రధానమంత్రి జేమ్స్ కాలెఘన్నూ, మిజోరం నాయకుడొకరినీ కలవాల్సి ఉంది. ఆ రాత్రి ఆమె బ్రిటన్ రాకుమారి యాన్కు విందు ఇవ్వాల్సి ఉంది. అల్పాహారం తర్వాత మేకప్ మ్యాన్ ఆమె ముఖంపై పౌడర్, బ్లషర్ అద్దుతుండగా డాక్టర్ కేపీ మాథుర్ అక్కడికి చేరుకున్నారు. ఆమెను చూడడానికి ఆయన రోజూ వచ్చే సమయం అదే. ఆమె డాక్టర్ మాథుర్ను లోపలికి పిలిచి అక్కడే మాట్లా డారు. తొమ్మిది గంటల 10 నిమిషాలకు ఆమె బయటికి వచ్చినప్పుడు ఎండ తీవ్రంగా ఉంది. ఆమెపై ఎండ పడకుండా ఉండేందుకు ఓ సైనికుడు నారా యణ్ సింగ్ నల్లరంగులో ఉన్న గొడుగును పట్టుకొని ఆమె పక్కన నడుస్తున్నారు. ఆమెకు కాస్త వెనకాల ఆర్కే ధావన్, ఇందిరా గాంధీ వ్యక్తిగత సహాయకులు నాథు రామ్ ఇంకొంచం వెనుక ఉన్నారు. అందరి కన్నా వెనుక ఆమె ప్రైవేట్ సెక్యూరిటీ ఆఫీసర్ సబ్ ఇన్స్పెక్టర్ రామేశ్వర్ దయాళ్ ఉన్నారు. ఇందిర అక్బర్ రోడ్ వైపు నుంచి వికెట్ గేట్ వైపు వెళుతున్నప్పుడు ఆమె ధావన్తో మాట్లాడు తున్నారు. ఆరోజున కార్యక్రమాల గురించి ధావన్ ఆమెకు వివరిస్తున్నారు. ఇంతలో అక్కడ డ్యూటీలో ఉన్న ఓ సెక్యూరిటీ గార్డు బియాంత్ సింగ్ రివాల్వర్ తీసి ఇందిరా గాంధీపై కాల్పులు జరిపాడు. బుల్లెట్ ఆమె కడుపులో దిగింది. పాయింట్ బ్లాంక్ రేంజిలో మరో రెండు రౌండ్ల కాల్పులు జరిపాడు. దీంతో ఆమె భుజం, గుండె, వీపుపై తీవ్ర గాయాలయ్యాయి. అక్కడి నుంచి ఐదడుగుల దూరంలో సత్వంత్ సింగ్ తన థామ్సన్ ఆటో కార్బైన్ గన్ పట్టుకొని అక్కడే నిలబడి, ఇందిరా గాంధీ కింద పడుతు న్నప్పుడు దిగ్భ్రాంతి చెంది కదల లేక పోయాడు. బియాంత్ సింగ్ అతనిని కాల్పులు జరపమని గట్టిగా అరిచాడు. సత్వంత్ సింగ్ వెంటనే తన థామ్సన్ ఆటో కార్బైన్ లో ఉన్న మొత్తం 25 బుల్లెట్లను ఆమె శరీరంలోకి దించాడు. అప్పుడు అందరి కన్నా వెనకాల నడుస్తూ వచ్చిన రామేశ్వర్ దయాళ్ ముందుకు పరిగెత్తే క్రమంలో ఆయన ఇందిరా గాంధీ దగ్గరకు చేరుకోక ముందే తొడ, కాళ్లపై సత్వంత్ జరిపిన కాల్పుల తో కిందపడి పోయాడు.అప్పుడే బియాంత్ సింగ్, సత్వంత్ సింగ్ తమ ఆయుధాలను కింద పడేసి "మేమేం చేయాలను కున్నామో చేసేశాం. ఇప్పుడు మీరు ఏం చేయాలను కుంటున్నారో చేసుకోండి." అన్నారు. దగ్గరలో ఉన్న ఓ రూమ్ నుంచి ఐటిబీపీ దళాలు పరిగెత్తుకొచ్చి సత్వంత్ సింగ్ను అదుపులోకి తీసు కున్నాయి. ఎప్పుడూ అక్కడ ఓ అంబులెన్స్ ఉండేది. కానీ, ఆ రోజు డ్రైవర్ ఎందుకో రాలేదు. అప్పుడే ఇందిరా గాంధీ రాజకీయ సలహాదారు మఖన్ లాల్ ఫోతేదార్ కారు తీయండని అరిచాడు. ఇందిరమ్మను ఆర్కే ధావన్, భద్రతా అధికారి దినేష్ ఇద్దరూ అక్కడి నుంచి లేపి తెల్లటి అంబాసిడర్ కారు వెనుక సీటులో పడుకో బెట్టారు. ముందు సీట్లో ధావన్, ఫోతేదార్, డ్రైవర్ ముగ్గురూ కూర్చున్నారు. సోనియా గాంధీ అరుస్తూ పరిగెత్తుకుని వచ్చారు. రక్తసిక్తమైన ఇందిర తలను సోనియా గాంధీ తన ఒడిలో పెట్టుకున్నారు. కారును వేగంగా ఎయిమ్స్ వైపు కు తీసుకెళ్లారు. సోనియా గాంధీ గౌన్ ఇందిరా గాంధీ రక్తంతో తడిసి పోయింది. కారు తొమ్మిది గంటల 32 నిమిషాలకు ఎయిమ్స్కు చేరింది. ఎమర్జెన్సీ వార్డు గేటు తెరిచి ఇందిరా గాంధీని కారు నుంచి కిందకి దింపేందుకే మూడు నిమిషాల సమయం పట్టింది. అప్పుడు అక్కడ ఒక్క స్ట్రెచర్ కూడా అందుబాటులో లేదు. ఎలాగోలా ఒక స్ట్రెచర్ను ఏర్పాటు చేశారు. ఇందిరా గాంధీని కారు నుంచి బయటకు తీసుకు వస్తున్నపుడు అక్కడున్న డాక్టర్లు కంగారు పడుతూ, వెంటనే ఎయిమ్స్ సీనియర్ కార్డియాల జిస్టుకు ఫోన్ చేసి సమాచారం అందించారు. కొద్ది నిమిషాల్లోనే డాక్టర్ గులేరియా, డాక్టర్ ఎంఎం కపూర్, డాక్టర్ ఎస్ బలరాం అక్కడ ప్రత్యక్షమయ్యారు. ఎలక్ట్రో కార్డియోగ్రామ్లో ఇందిరా గాంధీ గుండె ఎక్కడో పని చేస్తున్నట్లుగా చూపిస్తోంది కానీ పల్స్ రేట్ మాత్రం చూపించడం లేదు. ఒక డాక్టరు ఆమె ఊపిరి తిత్తులకు ఆక్సిజన్ చేరాలని, ఆమె మెదడు పని చేయాలని ఆమె నోటి ద్వారా శ్వాస నాళంలోకి ఒక ట్యూబు వేశాడు. ఇందిరా గాంధీ శరీరంలోకి 80 బాటిళ్ల రక్తాన్ని ఎక్కించారు. "ఆమెను చూసిన వెంటనే ఆమె ఇక లేరని అనుకున్నాను. దాన్ని నిర్ధారించేందుకు ఈసీజీ స్కానింగ్ చేశాం. అప్పుడే అక్కడున్న ఆరోగ్య శాఖ మంత్రి శంకరానంద్ను ఇప్పుడేం చేద్దాం అని అడిగా. ఆమె మరణించారని ప్రకటించాలా? అని అడిగితే ఆయన వద్దన్నారు. ఆ తర్వాత ఆమెను ఆపరేషన్ థియే టర్లో తీసుకెళ్లాం" అని డాక్టర్ గులేరియా పేర్కొన్నారు. డాక్టర్లు ఆమె శరీరాన్ని హార్ట్ అండ్ లంగ్ మెషీన్పై పెట్టారు. ఈ మెషీన్ వల్లే ఆమె రక్త ఉష్ణోగ్రత 37 డిగ్రీల నుండి 31 డిగ్రీలకు పడిపోయింది. ఆమె చనిపోయారని తెలిసినా ఎయిమ్స్ ఎనిమిదో అంతస్తుపై ఉన్న ఆపరేషన్ థియేటర్లో ఆమెను తీసుకెళ్లారు. కాల్పులతో ఆమె కాలేయంలో కుడి భాగం ఛిద్రమైందని నిర్ధారించారు. ఆమె పెద్ద ప్రేగులో దాదాపు 12 రంధ్రాల య్యాయి. చిన్న ప్రేగు కూడా దాదాపు దెబ్బతింది. ఓ ఊపిరితిత్తి లోకి బుల్లెట్ దూసుకెళ్లింది. బుల్లెట్ల తో ఆమె వెన్నెముక కూడా దెబ్బ తింది. కేవలం ఆమె గుండె మాత్రమే సురక్షితంగా ఉంది. ఇందిర మరణించారని కాల్పులు జరిపిన నాలుగు గంటల తర్వాత ప్రకటించారు. దాదాపు రెండు గంటల 23 నిమిషాలకు ఇందిరా గాంధీ ఇక లేరని ప్రకటించారు. ఇందిరా గాంధీపై ఇలాంటి దాడి జరగొచ్చనే విషయంపై ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు ముందే ఆందోళన వ్యక్తం చేశాయని ఇందిరా గాంధీ జీవిత చరిత్ర రాసిన ఇందర్ మల్హోత్రా పేర్కొన్నారు. సిక్కు భద్రతా సిబ్బందిని మొత్తం ఆమె ఇంటి నుంచి తీసేయాలని ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు సిఫారసు కూడా చేశాయి. కానీ దీనికి సంబంధించిన ఫైలు ఇందిరా గాంధీ వద్దకు వెళ్ళిన పుడు ఆమె ఆగ్రహించి "ఆరింట్ వి సెక్యులర్ ? (మేము లౌకిక నాయ కులం కామా?) అని ప్రశ్నించారు. ఆ తర్వాత ఒకేసారి ఇద్దరు సిక్కు భద్రతా సిబ్బందిని ఆమె వద్ద డ్యూటీలో ఉంచ కూడదని నిర్ణయించారు. సందర్భం కలిసొచ్చి బియాంత్, సత్వంత్ ఇద్దరూ ఒకేచోట ఉండి ఆపరేషన్ బ్లూ స్టార్ కి ఇందిరా గాంధీపై ప్రతీకారం తీర్చుకున్నారు. ఇందిరా గాంధీ హత్య కేసులో నిందితులకు చివరకు ఉరిశిక్ష విధించ బడింది. ఐదేండ్ల తర్వాత ఇందిరా గాంధీని చంపారన్న నేరారోపణలపై తీహార్ జైలులో బియాంత్సింగ్, సత్వంత్ సింగ్, కేహార్ సింగ్ ముగ్గురికి ఉరిశిక్ష విధించబడి, 6 జనవరి 1989న శిక్ష అమలు చేయబడింది.

**రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494**

# సిక్కు మతస్థుల ఆరాధ్య దైవం గురు గోవింద్ సింగ్ జీ !



సిక్కు మతస్థుల 10వ సిక్కు గురు సాహెబ్ అయిన గురు గోవింద్ సింగ్ జీ 358వ జయంతి ఉత్సవాలను ప్రతి ఏట 06 జనవరిన ఘనంగా నిర్వహించడం ఆనవాయితీ వస్తున్నది. ధైర్య సాహసాలు, సమానత్వం, సమన్యాయం, ప్రేరణలకు మారు పేరుగా నిలిచిన దార్శనికుడు, మహానాయకుడు, ఆధ్యాత్మిక మార్గదర్శి, నిస్వార్థ సేవకుడిగా గురు గోవింద్ సింగ్ సిక్కు మత స్థులకి కాకుండా సమస్త మానవజాతికి లభించిన అపురూప వరంగా భావించాలి. తమ ప్రజల హక్కుల పరిరక్షణకే కాకుండా తమ ప్రాంతాలపై దండ యాత్ర చేసిన మొఘల్ చక్రవర్తుల పాల నను ఎదిరించిన సాహసి గురు గోవింద్ సింగ్ వ్యక్తిత్వం మహో న్నతం. కరుణ కలిగిన నాయకుడు, శాంతి స్థాపనకు పాటుపడిన ఘనుడు, ఉత్తమ రచ యిత అయిన గురు గోవింద్ సింగ్ జీ తన జీవితాన్ని సిక్కు మత స్థుల సద్గురువుగా కీర్తిని, వారి మనస్సులోకి దైవంగా తిష్ట వేశారు.

**అసాధారణ పోరాట యోధుడు:** ఇస్లాం మతంలోకి మారడానికి అంగీకరించని కారణంగా గురు గోవింద్ సింగ్ జీ తండ్రి గురు తేజ్ బహదూర్ను నాటి పాలకులు చంపి వేసిన కారణంగా తమ వారి రక్షణకు తనదైన ఒక పటిష్టమైన సిక్కు ఆర్మీని "ఖల్సా ఫౌజ్" పేరుతో రూపొందించారు. మొఘల్ పాలకులను ఆధ్యాత్మికంగా, రాజకీయంగా వ్యతిరేకించిన గురు గోవింద్ సింగ్ జీ ధైర్యం నిరుపమానం, అసాధారణం. అత్యున్నత నైపుణ్యం కలిగిన వీరుడిగానే కాకుండా ఉన్నత వ్యూహకర్తగా పేరు తెచ్చుకున్న ఆధ్యాత్మిక గురువుగా స్వయం రక్షణ నేర్చిన వీరుడే కాకుండా మిలిటరీ శిక్షణ పొందిన మహనీయుడు మన గురు గోవింద్ సింగ్ జీ. "ఖల్సా ఫైజ్ లేదా సిక్క్ ఆర్మీ"ని రూపొందించిన గురు జీ నిర్మించిన తన సైన్యం మొఘల్ పాలకుల గుండెల్లో రైళ్లు పరుగెత్తించింది. కళలు, సాహిత్యానికి పెద్దపీట వేసిన గురు గోవింద్ సింగ్ జీ స్వయాన కవి, వ్యాసకర్తగా మేధావులకే మహాగురువుగా నిలిచారు. పంజాబీల సాహిత్యం, సంగీతాలను సుసంపన్నం చేసిన ఆయన వారి సం స్కృత వారసత్వానికి దారి దీపంగా వెలుగొందారు.

**అభ్యుదయ భావాల రూపశిల్పి :** సిక్కుల్లో ఆధ్యాత్మిక అభివృద్ధి, స్వయం–క్రమశిక్షణ, మానవీయ సేవాగుణాలను జాగృతం చేయడానికి "ఖల్సా పంథ్"ను ఏర్పాటుచేశారు. అన్యాయాన్ని ఎదిరించడంలో ధైర్యసాహసాలను తన మతస్థుల్లో నూరి పోసిన యోధుడిగా గురు జీ నేటికీ సిక్కుల ఆదర్శ గురువుగా పూజలు అందుకుంటున్నారు. ఆ కాలంలోనే మహిళా హక్కులు, సాధికారతకు కృషి చేసిన దార్శనికుడు మన గురు గోవింద్ సింగ్ జీ. మహిళల్లో ఆధ్యాత్మిక భావనలు, విద్య, యుద్ధ నైపుణ్యాలను పెంపొందించడంలో ఆయన చేసిన కృషి శ్లాఘనీయం. నాటి భారత సమాజంలో అమలులో ఉన్న 'సతీ సహగమనం', 'పరదా' లాంటి సాంఘిక దురాచారాలను వ్యతిరేకిస్తూ అభ్యుదయ భావాలకు పురుడు పోశారు. 'గురు గ్రంథ్ సాహిబ్' మత గ్రంథాన్ని పూర్తి చేయడంలో ఆయన పాత్ర కూడా మరువలేనిది. సిక్కుల మత గ్రంథంగా గురు గ్రంథ్ సాహిబ్ను నిలిపిన మహోన్నత వ్యక్తి మన గురు జీ. సిక్కిజమ్కు ప్రత్యేకమైన ఐదు నియమాలు కేష్ (కత్తిరించని కేశాలు), కంగా (చెక్క దువ్వెన), కారా (స్టీల్ కంకణం), కచెరా(కాటన్ లోదుస్తులు), కిర్పన్(చిన్న కత్తి)లను పాటించాలని సూచించారు.

**స్ఫూర్తివంతమైన గురు జీ జీవిత విశేషాలు:** 22 డిసెంబర్ 1666న పాట్నాలో జన్మించిన గోవింద్ సింగ్ జన్మదినాన్ని నానక్షాహి క్యాలెండర్ ప్రకారం నిర్వహిస్తున్నారు. తన తండ్రి గురు తేజ్ బహదూర్త చూపిన బాటలో నడుస్తూ తన తొమ్మిదవ ఏటి నుంచే మత బోధనలు ప్రారంభించిన గురు గోవింద్ అనతి కాలంలోనే సిక్కుల మార్గదర్శిగా, ఆరాధ్య దైవంగా మారిపోయారు. 1699లో నిమ్న నిరుపేద వర్గాలకు చెందిన ఐదుగురు వ్యక్తులను ఎంచుకొని వారితో ధైర్యసాహసాలు, ఆధ్యాత్మిక భావనలను పెంపొందించి ఒక గొప్ప అభ్యుదయవాదిగా నిరూపించుకున్నారు. 07 అక్టోబర్ 1708న నాందేడ్, మహారాష్ట్రలో అమరత్వం పొందిన గురు గోవింద్ సింగ్ జీ సిక్కుల పవిత్ర మత గ్రంథంగా "గురు గ్రంథ్ సాహిబ్"ను ప్రకటించారు. గురు గోవింద్ సింగ్ జీ చూపిన సన్మా ర్గం, స్ఫూర్తి, ఆధ్యాత్మిక విలువలు, మానవీయ భావనలు, పేదరిక నిర్మూలన ప్రయత్నాలు, అసమానతలపై పోరాటాలు, ఇస్లాం మతస్థుల బలవంతపు మత మార్పిడుల వ్యతిరేక పోరు, ఖల్సా సైన్య సృష్టి, ఆలోచింపజేసే అద్భుత కవిత్వం, జీవన మార్గాలను చూపే మహోన్నత రచనలు నేటికీ సిక్కులకు, ఇతర మతస్థులకు దారి దీపంగా నిలుస్తున్నాయి.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి , 9949700037**

# సంగీత సామ్రాజ్య రారాజు త్యాగరాజు

అసంఖ్యాక కీర్తనలకు ప్రాణం పోసి, కర్ణాటక సంగీతంలోని నియమాలను సోదాహరణంగా నిరూపించి, కర్ణాటక సంగీతానికి మూల స్తంభమై, త్రైమూర్త్య వాగ్గేయకారులలో ఒకరై, నాదోపాసన ద్వారా, భగవంతుని తెలుసుకో వచ్చునని నిరూపించి, ఆరాధనీయులు అయినారు... త్యాగ య్య, త్యాగబ్రహ్మగా వినుతికెక్కిన వాగ్గేయ కారుడు కాకర్ల త్యాగరాజు. త్యాగయ్య కీర్తనలు, శ్రీరామునిపై ఆయనకుగల విశేష భక్తిని, వేదాలపై, ఉపనిషత్తులపై ఆయనకున్న జ్ఞానాన్ని తెలియ పరుస్తాయి. ఉపనయనం తరువాత తండ్రిగారి బోధలు, 18వ ఏట రామకృష్ణానంద పరబ్రహ్మం ఉపదేశం చేసిన రామ షడక్షరీ మంత్ర ప్రభావం, తల్లి అలవర్చిన భక్తి సంగీతాలు బాల్యంలోనే బీజాంకురాలై త్యాగ రాజస్వామి వారిలో మూర్తీభవించాయి. నేటి ఆంధ్రప్రదేశ్ లోని ప్రకాశం జిల్లా కంభం మండలం కాకర్ల గ్రామంలో, 1767 లో మే 4న, తెలుగు వైదిక కుటుంబీకులైన కాకర్ల రామబ్రహ్మం, సీతమ్మ పుణ్య దంపతులకు త్యాగరాజు మూడవ సంతానంగా జన్మించారు. ఆయన జన్మనామం కాకర్ల త్యాగ బ్రహ్మం. ములకనాడు తెలుగు బ్రాహ్మణులు, త్రిలింగ వైదీకులు, అయన పూర్వీ కులు ప్రస్తుత ప్రకాశం జిల్లా కంభం మండలంలో కాకర్ల అను గ్రామం నుండి తమిళ దేశానికి వలస వెళ్లారు. తండ్రి తంజావూరు ప్రభువు శరభోజి వద్ద ఉండే వారు. తాత గిరిరాజ కవి. త్యాగ బ్రహ్మం విద్యకోసం, తిరువారూర్ నుండి తిరువయ్యూరు వెళ్లారు. అక్కడ సంస్కృతం, వేద వేదాంగములు ఆమూలాగ్రంగా పఠించి, శొంఠి వెంకట రమణయ్య వద్ద, భక్తిశ్రద్ధలతో సంగీతంలో ప్రావీణ్యం సంపాదించు కున్నారు. తండ్రి పిన్న వయసు నందే స్వర్గ ప్రాప్తి నొందగా, అన్నదమ్ముల మధ్య భాగ పరిష్కారంలో, తమ వంతు వచ్చిన, శ్రీరామ లక్ష్మణ కుల విగ్రహాలను పూజిస్తూ, "ఉ ఛ" వృత్తి స్వీకరించి, ఇష్ట దైవమైన శ్రీ రాముని పై కృతుల రచనలో అధికభాగం గడిపారు. త్యాగయ్య 96 కోట్ల శ్రీరామ నామ జపం ఆచ రించి భగవద్దర్శనం, ఆశీర్వచనం పొందారని చెబుతారు. 18 ఏళ్ల వయ సులో, పార్వతి అనే యువతిని వివాహ మాడారు. పార్వతి చిరు ప్రాయ మరణంతో, ఆమె సోదరి కమలను పరిణయ మాడారు. సీతా లక్ష్మి అనే కూతురు కలిగింది, ఆమె ద్వారా మనమడు కూడా కలిగాడు. కానీ, మన మడు చిన్నతనం లోనే మృతి చెందడంతో, ఆయనకు వారసులు లేకుండా పోయారు. శొంఠి వెంకట రమణయ్య శిష్యరికంలో 13వ ఏటనే "నమో నమో రాఘవా" అనే కీర్తనను "దేశిక తోడి రాగం"లో స్వరపరిచారు. త్యాగరాజు మంచి వైణికులు కూడా. గురువుగారి గృహములో చేసిన కచేరీలో, త్యాగరాజ పంచరత్న కృతులలో ఐదవది అయిన, "ఎందరో మహానుభావులు" కీర్తన స్వరపరచి గానం చేశారు. త్యాగయ్య గొప్పతనాన్ని గుర్తించిన గురువు, తంజావూరు రాజుకు చెప్పగా, ఆ రాజు ధన, కనక, వస్తు, వాహనాలతో సభకు ఆహ్వానించాడు. కానీ తనకు "నిధి కన్నా రాముని సన్నిధి సేవే సుఖమ"ని భావించి, త్యాగయ్య అన్నింటిని తిరస్కరించారు. సంగీతంలో తన ప్రావీణ్యాన్ని ప్రదర్శించడం కన్నా, భగవదా రాధనకు ఒక సాధనంగానే చూశారాయన. తంజావూరు రాజు కానుకల తిరస్కార ఫలితంగా, సోదరుడు జపేశుడు, త్యాగయ్యచే నిత్య పూజలందుకునే, శ్రీరామ పట్టాభిషేకం విగ్రహాలను, కావేరీ నదిలో విసిరి వేయగా, శ్రీరామ వియోగాన్ని భరించలేక... దక్షిణ దేశ యాత్రలు చేసి, ఎన్నో ఆలయాలు, తీర్థ క్షేత్రాలను దర్శించారు. ఈ క్రమంలో అత్యద్భుత కీర్తనలను రచించారు. "రామేతి మధురం వాచం" అన్నట్లు 96 కోట్ల సార్లు రామ నామాన్ని జపించి, స్వీయానుభవ భావనలే కృతి రూపంలో మలచి గాంధర్వగాన మధురానుభూతిగా లోకానికి అందించారు. భూలో క నారదుడైన త్యాగరాజ స్వామికి, దేవ ఋషి అయిన "నారదుడే స్వయం గా సంగీతంలోని రహస్యాలను చెప్పి, "స్వరార్ణవము" ఇచ్చినట్లు, సందర్భంలోనే "సాధించెనే మనసా" అనే పంచ రత్న మాలిక లోని మూడవ కృతి చేసినట్లు ప్రాచుర్యంలో ఉన్నది. నారద అనుగ్రహ ఫలితంగానే అనేక విషయాలు గ్రహించి, 24వేల రచనలు, 800కీర్తనలు గావించాడు. మంత్రోపదేశంతో "స్వర్ణార్ణవం, నారదీయం" అనే రెండు సంగీత రహ స్మార్థ శాస్త్ర గ్రంథ రచనలు గావించారు. త్యాగయ్య కృతులను ప్రాపం చికం, తాత్వికం, కీర్తనం, నిత్యానుష్టానం, అని నాలుగు విధాలుగా గుర్తిం చారు. చాలావరకు తెలుగులో రచనలు చేసినా, అవి తెలుగు నాట కన్నా, తమిళ నాట ఎక్కువ ప్రాచుర్యం పొందాయి. జగదానంద కారకా అనే కీర్తన శ్రీరాముని 109 నామాలను ఉటంకిస్తుంది. "జగదానంద కారకా (నాట), దుడుకు గల (గౌళ), సాధించినే (అరభి), ఎందరో మహాను భావులు (శ్రీ), కన కన రుచిరా (వరాళీ.. అనేవి పంచ రత్న మాలికగా, "త్యాగరాజ ఆరాధనోత్సవాలలో ప్రారంభం కీర్తనలుగా గానం చేయ బడతాయి. త్యాగరాజ స్వామి పరమపదించిన దినమైన, పుష్య కృష్ణ పక్ష పంచమి నాడు, శ్రీ త్యాగరాజ ఆరాధనోత్సవాలు కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రధానంగా తమిళనాడు లోని తంజావూరు జిల్లా తిరువయ్యూరు లోని, త్యాగయ్య సమాధి ప్రాంగణాన, ఉత్సవాలు ఏటా జరుగుతాయి. త్యాగయ్య 1847 జనవరి 6న తన 79వ ఏట మరణించగా, ఆయన మరణానికి ముందు సన్యాసిగా మారగా, ఆయన భౌతిక కాయాన్ని కావేరీ తీరాన ఖననం చేసి, అక్కడ స్మారక చిహ్నాల నిర్మాణం గావించారు. ఆయన శిష్యగణం అక్కడే సంస్కరణ కార్యక్రమాలు జరుపగా, 1903 తర్వాత పట్టించుకునే స్థితిలో, ప్రముఖ సంగీత విద్వాంసులైన, ఉ మయాల్పురం కృష్ణ భాగవతార్, సుందర భాగవతార్లు తమ గురువు సమాధి దయనీయ స్థితికి చలించి, పునరుద్ధరణ గావించారు.1905లో త్యాగయ్య వర్ధంతి దినాన తిరువయ్యూరులో, అన్నదానం, సంప్రదాయ పూజలు ఘనంగా నిర్వహించారు. నాటినుండి దేశంలో పలుచోట్ల ఆరాధనోత్సవాలు నిర్వహిస్తుండడం అనవాయితీగా వస్తున్నది. అలాగే త్యాగయ్య జన్మదినం రోజుని భారతీయ సంగీత దినోత్సవంగా జరుపు కుంటారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494...**

# బహుముఖ ప్రజ్ఞాశాలి బాడిగ నరసింహారావు

ఆయన నట సామ్రాట్ అక్కినేని నాగేశ్వర్ కు నట జీవిత ఆరంభంలో స్త్రీ పాత్ర ధారణలో అభినయం నేర్పారు. మహా నటి సావిత్రికి నృత్యంలో శిక్షణ ఇచ్చారు. బందా, స్థానం, బళ్ళారి, సిఎస్సార్, కస్తూరి, రేలంగి లాంటి మేటి నటులతో కలిసి నటిం చారు. కవి సామ్రాట్ విశ్వనాథచే తన నాట్యానికి భావ నాట్యం అనే పేరు పెట్టబడి, హరికథా పితామహుడు ఆదిభట్ల నారాయణ దాసు ఆశు కవితాశీ స్సులు, స్థానం నరసింహా రావుచే బంగారు పతకం అందుకున్నారు. కృష్ణశాస్త్రి, శ్రీశ్రీ, నండూరి వంటి కవుల గీతాలకు నాట్యాన్ని కూర్చారు. స్త్రీ పాత్ర ధారణలో సాటిలేని మేటి అనిపించు కున్నారు. ఆయనే బహుముఖ ప్రజ్ఞాశాలి బాడిగ వెంకట నరసింహారావు. ఒక టిన్నర శతాబ్దాల తెలుగు నాటక రంగ చరిత్రలో ప్రత్యేక స్థానం పొందింది గుడివాడ నాటక రంగం. పౌరాణిక, చారిత్రాత్మక, సాంఘీక నాటకాల ప్రదర్శనలకు కేర్ ఆఫ్ అడ్రస్ గా నిలి చింది. ఎందరో నటులు, నటీమణులు, సంగీత విద్వాంసులు, నృత్యకారులు, రచయితలు, చిత్రకారులు, జానపద కళాకారులు, నాటక సంస్థలు, డ్రామా డ్రెస్ కంపెనీలు, వివిధ వాయిద్య కారులతో సుసంపన్న మయింది. వెండితెరకు తళుకు లీనిన తారలను, నేపధ్య సంగీతానికీ, గానానికి అజరా మరమైన స్వరాన్ని అలంకరించింది గుడివాడ. బివి స్వగ్రామం కౌతవరం అయినా, గుడివాడ లో స్థిర నివాసం ఏర్పర చుకొని కళాకా రునిగా ప్రసిద్ధి కెక్కారు బి.వి.నర సింహారావుగా లబ్ధ ప్రతిష్టులయిన బాడిగ వెంకట నరసింహారావు. 1913 ఆగస్టు 15న కృష్ణాజిల్లా కౌతరం గ్రామంలో జన్మించిన బి.వి. వందల సంఖ్యలో బాల గేయాలు రాశారు. కథలూ, నాటికలు, గేయ నాటికలు, బాల సాహిత్యంపై అనేక వ్యాసాలు రాశారు. బాల సాహిత్యం తయారు చేయ డమే గాక, ఆడి, పాడి ప్రచారం చేశారు. బాడిగ వెంకట నరసింహారావు (ఆగస్టు 15, 1913 – జనవరి 6, 1994) బాలబంధు బిరుదాం కితుడు, ప్రముఖ కవి, సాహితీ వేత్త, బాల సాహిత్య కారుడు, నటుడు, నాట్యా చార్యుడు, చిత్రకారుడు, బాల గేయ రచయితగా గుడివాడ పేరును దేశమంతటా చాటిన బహుముఖ ప్రజ్ఞాశాలి. రంగస్థలం మీద స్త్రీ వేషధారణ చేయటంలో అందెవేసిన చేయి. వెండి తెర వేల్పులు... అక్కినేని నాగేశ్వర్ రావు కు ఆడవేషాలు వేసే కాలంలో అభిన యంలో ఆయన శిక్షణ ఇచ్చారు. మహా నటి సావిత్రిని నృత్యంలో తీర్చి దిద్దారు. అభినయం, సంగీ తం, చిత్రలేఖనం పుట్టు కతో ప్రాప్తిం చాయి. తోటి పిల్లలతో కలసి ఆవూ పులి, హరిశంద్ర, ధ్రువ, మొదల యిన చిన్న నాట కాలు వేయడంతో ప్రారంభమయినది బి.వి. రంగ స్థల జీవితం. కాకినాడ ఆంధ్ర సేవా సంఘంలో కస్తూరి శివరావు, రేలంగి వెంకట్రామయ్య ఆయనకు సహ ధ్యాయులుగా ఉండేవారు. గయో పాఖ్యానం లోని కృష్ణార్జునుల సంవాదాన్ని పరబ్రహ్మ శాస్త్రి వేయించారు. ఇందులో అర్జును డుగా బి.వి నటించారు. గజేంద్ర మోక్షం కథా గీతాన్ని ఆనంద భైరవి రాగాన్ని, ఆది తాళంలో నేర్చు కున్నారు. కూచిపూడి భాగవతుల యక్ష గానాలు, దేవదాసి నృత్యం, చూచిందే తడవుగా అభినయించే వారు. కిలాంబికృష్ణమాచార్యులు వద్ద అనార్కలి నాట్య శిక్షణ తీసు కున్నారు బివి. తులాభారం లో సత్యభామ, రుక్మాంగదలో మోహిని, చింతామణిలో చింతా మణి, పాత్రాభినయాన్ని క్షుణ్ణంగా అభ్యసించి ప్రదర్శించారు. 1940లో మద్రాసు ఆంధ్ర సంఘంలో బి.వి సరసన సలీంగా బందా కనక లింగేశ్వర రావు నటించారు. స్థానం నరసింహారావు, బళ్ళారి రాఘవ, సిఎస్సార్, నగరాజారావు, కస్తూరి శివరావు, రేలంగి వెంకట్రా మయ్య, మొదలయిన గొప్ప నటులతో కలసి ఎన్నో స్త్రీ పాత్రలలో నటించారు. క్షణంలో చీర సింగారించి కోవటం ఆయనకే సొంతం. సినీ నటి సావిత్రికి నృత్యంలో, అక్కినేనికి ఆడవేషాలు వేసే కాలంలో అభినయంలో శిక్షణ ఇచ్చారు. ఆంధ్ర జాలరి సంపత్ కుమార్ ఆయన ప్రశిష్యులు. అంతర్జాతీయ ఖ్యాతి పొంచిన కోరాడ నరసింహారావు బి. వి.కి ఏకలవ్య శిష్యులు. చల్లపల్లి, ముక్త్యాల, జయంతి పురం, బొబ్బిలి, వేగాయమ్మ పేట, సంస్థానాలలో జానపద నాట్యం చేసారు. బందరు టౌన్ హాల్ లో మునిమాణిక్యం నరసింహారావు బి.వి. నాట్య ప్రదర్శన ఏర్పాటు చేసారు.

# తెలుగు సాహిత్యానికి జ్ఞానానందకవి ఎనలేని సేవ

తెలుగు పద్య కవులలో జ్ఞానానంద కవి స్థానం విశిష్టమైనది. తెలుగు పద్యానికి వన్నె తెచ్చిన గొప్ప కవి ఆయన. సురగాలి తిమోతి జ్ఞానానందకవి 1922 జూలై 16వ తేదీన విజయనగరం జిల్లా బలిజపేట మండలం పెదపెంకి గ్రామంలో సురగాలి ఎలయ్య, పాపమ్మ దంపతులకు జన్మించారు. ఆరవ ఏటనే రచనలు రాయడం ప్రారంభించారు. భీమునిపట్నం బోర్డింగ్ స్కూల్లో 8వ తరగతి వరకు విద్యాభ్యాసానంతరం కాకినాడలో ఉపాధ్యాయ శిక్షణ పొందారు. అనంతరం ఆయన తొలిసారిగా 14వ ఏటనే అప్పటి విశాఖ జిల్లా అలజంగి గ్రామంలో తెలుగు పండితులుగా ఉపాధ్యాయ వృత్తిలో చేరి,1982లో పదవీ విరమణ చేశారు. వసంతగానం(1947), గాంధీ (1950), దేశ బంధు, పాంచ జన్యము (1956), ప్రభంజనం, పర్జన్యం (తొలి భాగము)(1959), గోల్కొండ, క్రీస్తు చరిత్ర (1963), విజయాభిషేకం (1966), పర్జన్యం (రెండో భాగము)(1969), అక్షరా భిషేకం (1971), ఆమ్రపాలి (1972), అక్షరాక్షతలు (1973), అక్షర గుచ్ఛము (1975), వెలుగు బాట (1976), క్రీస్తు ప్రబంధం (1977), క్రీస్తు ప్రబంధం తొలి భాగము (1992), నా జీవిత గాథ తొలిభాగం (1977), అక్షర పూజ (1979), హరిజనులు అంట రాని వారా (1980), పిల్లన గ్రోవి (1982), రాజధాని (1987), వంశ ధార (1989), ది విజన్ ఇన్ ది వర్సస్ ఆఫ్ డాక్టర్ జ్ఞానందకవి (1990), కూలీ నుండి కళా ప్రపూర్ణ వరకు (1988), ధర్మాగ్రహము (1998), వివేకానంద గానం (2004), రెండు వేల పద్యాలతో క్రీస్తు ప్రబంధం, మన దేశం, రోజలు మారాలి (లఘునాటిక) బాష్ప సందేశం, పిల్లన గ్రోవి, రాజధాని, ఆహ్వానం, రెండం కితాలు, ఆరు దశాబ్ధాల కవితా పరిశ్రమ, అభినందన పద్యగద్య వ్యాస సంపుటిలతో పాటు జ్ఞానందకవి చేసిన పలు రచనలు విశేష ప్రాచుర్యం పొందాయి. విజయవాడలో 1950 మే 20వ తేదీన కవికోకిల, కాకినాడలో 1961 ఏప్రిల్ 24న కవిలోక విభూషణ, 1968 నవంబర్ 10వ తేదీన విద్వత్ కవి చూడామణి, 1968 నవంబర్ 15వ తేదీన సాహితీ వల్లభ, 1974 జనవరి 27న మహాకవి, ఆంధ్ర విశ్వ విద్యాలయంలో 1974 ఆగష్టు 3వ తేదీన కళా ప్రపూర్ణ, విజయవాడలో 1974 సెప్టెంబర్ 29వ తేదీన అభినవ జాషువ, బొబ్బిలి చిలుకల పల్లిలో 1975 సెప్టెంబర్ 28వ తేదీన సాహితీ కృషి వల, 1979 అక్టోబర్ 28న కవి సార్వభౌమ, విశాఖ, రామచంద్ర పురంలో 1982 సెప్టెంబర్ 28వ తేదీన కవితా శ్రీనాధ, 1982 లో పద్యవిద్యా ప్రభు, విజయనగరం జిల్లాలో 1987 డిశంబర్ 7న కవితా విశారద, 1988 లో నాటి ముఖ్య మంత్రి ఎన్టి.రామారావు చేతుల మీదుగా కవి సార్వభౌమ బిరుదు పొందారు. 1991లో భారత ప్రభుత్వ పద్మశ్రీ అవార్డు,1991 ఫిబ్రవరి 7వ తేదీన బ్రహ్మ విభూషణ, 1996లో డి.లిట్ స్వీకరించారు. ఆయన రచనలు, జీవితంపై ఐదు విశ్వ విద్యాలయాల్లో పరిశోధనలు జరిగాయి. ఆయన రచనలు పలు విశ్వ విద్యాలయాల్లో పాఠ్యాంశాలుగా ఉన్నాయి. జ్ఞానానందకవి, ఆంధ్ర ప్రదేశ్ అధికార భాషా సంఘం, ఆంధ్రప్రదేశ్ లైబ్రరీ యాక్ట్ రివ్యూ కమిటీ, ఆంధ్రప్రదేశ్ సాహితీ అకాడమీ, ఆంధ్ర విశ్వ విద్యాలయ అకాడమీ కౌన్సిల్, తూర్పు గోదావరి జిల్లా రెడ్క్రాస్ సంఘం, తూర్పు గోదావరి జిల్లా



గ్రంథలాయ సంస్థ సభ్యుడిగా పలు పదవులు నిర్వహించారు. సాహితీ సంస్థలను ఏర్పాటు చేయడంపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు. 1967 లో సాహితీ సమాఖ్య, 1972లో సాహి త్య కళా పీఠం, 1980లో జాషువా కవి సాహిత్య పీఠాల్ని ఏర్పాటు చేశారు. కవిసామ్రాట్ విశ్వ నాథ సత్య నారాయణ, బెజవాడ గోపాల్ రెడ్డి, ఆచార్య ఎన్జీ రంగ, డాక్టర్ సి నారాయణ రెడ్డి, అయ్యదేవర కాళేశ్వర రావు, డాక్టర్ దివాకర్ల వెంకటావధాని, దేవులపల్లి రామా నుజ రావు, జస్టిస్ ఆవుల సాంబ శివ రావు, డాక్టర్ నండూరి రామ కృష్ణమా చార్య, డాక్టర్ కొలుకలూరి ఇనాక్, ఆర్ఎస్ సుదర్శనంలతో పాటు నాటి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు ప్రత్యేకంగా అభినందించిన వారిలో ఉన్నారు. భారత దివం గత రాష్ట్రపతి కెఆర్ నారాయణన్ నుండి 2000 సంవత్సరంలో జ్ఞానంద కవి అత్యున్నతమైన పద్మశ్రీ అవార్డును స్వీకరించారు. ఆయన 2011 జనవరి 6 తేదీన లోకాన్ని వదిలి వెళ్లారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494**

# కృష్ణా జిల్లా కమ్మవారంటే ఆషామాషీ కాదు

- ఏబీ వేంకటేశ్వరరావు సంచలన వ్యాఖ్యలు



**అమరావతి, జనవరి 05(నినాదం న్యూస్) :** కృష్ణా జిల్లా కమ్మవారంటే ఆషామాషీ కాదని రిటైర్డ్ డీజీపీ ఏబీ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. కృష్ణా జిల్లాలో అనేక మంది ప్రముఖులకు పుట్టినిల్లుగా ఉందని ఆయన గుర్తు చేశారు. ఎన్టీఆర్, రామోజీరావు, ఘంటసాల, విశ్వనాథ సత్యనారాయణ, కాకాని వెంకటరత్నం సహా అనేక మంది ప్రముఖులకు ఈ కృష్ణా జిల్లానే పుట్టినిల్లు అని సోదాహరణగా వివరించారు. విజయవాడలోని గంగూరులో ఆదివారం కమ్మ వారి సేవా సమితి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో రిటైర్డ్ డీజీపీ ఏబీ వెంకటేశ్వరరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. కృష్ణా జిల్లా వారిని విమర్శించే వారు.. దమ్ముంటే ఆంధ్రాబ్యాంక్‌ను పునరుద్ధరించండంటూ వారికి సవాల్ విసిరారు. అలాగే దమ్ముంటే మరో రామోజీరావును చూపించండంటూ విమర్శకులకు ఏబీ వెంకటేశ్వరరావు సూచించారు. అయితే గత ఐదేళ్లలో కమ్మ వారిపై బహిరంగ యుద్ధం ప్రకటించారన్నారు. ఈ సంక్రాంతిని విమోచన, విముక్తి దినంగా భావించాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. గతంలో జరిగిన ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన అవసరం ఏంతైనా ఉందన్నారు. మన పూర్వీకులు మనకు మంచి మార్గదర్శనం చూపించారని చెప్పారు. వారు చూపిన మంచి లక్షణాలు.. తర్వాతి తరాలు అంది పుచ్చుకోవడాన్ని బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. ఇక కమ్మ వారి స్థితిగతులు స్థిరంగా లేవన్నారు. కమ్మ వారు మేధో వలసకు గురవుతున్నారన్నారు. దీన్ని భర్తీ చేసేందుకు ఎలా ముందుకు వెళ్లాలనే దానిపై ఆలోచించాల్సి ఉందన్నారు. కష్టాలు రాగానే కుంగి పోకుండా ఉండే వైనాన్ని పూర్వీకులు మనకు నేర్పించారని.. దీనిని ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలన్నారు. ప్రపంచంలో మనకున్న గుర్తింపును నిలబెట్టుకుని భావి తరాలకు అందివ్వాలన్నారు కమ్మ వారి సేవా సమితి ద్వారా చేస్తోన్న సేవలు అభినందనీయమన్నారు. కమ్మ సామాజిక వర్గంలో చాలా మంది పేదరికంలో ఉన్నారని.. ఆయా కుటుంబాలను అన్ని విధాలా సహకరించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. వారిని ప్రోత్సహిస్తే.. మన పిల్లల్లో మరో సత్య నాదేళ్ల, ఎన్టీఆర్‌లను చూడవచ్చునని ఏబీ వెంకటేశ్వరరావు అభిప్రాయపడ్డారు. ఈ సంక్రాంతి సంబరాల్లో భాగంగా.. మహిళలకు, యువతకు, పిల్లలకు పలు పోటీలతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బోడె ప్రసాద్, సృజనా చౌదరితోపాటు జల వనరుల శాఖ సలహాదారు కన్నయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు. పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ ముందు ఇంటింటా సందడి నెలకొంటుందన్నారు. విజయవాడలోని కమ్మ సేవా సంఘం ఏర్పాటు చేసి.. పేదవారిని ఆదుకుంటున్నారన్నారని వివరించారు. సామాజిక బాధ్యతతో సేవా కార్యక్రమాలు చేపడుతూ పేదవారికి ఉపయోగపడుతున్నారని వివరించారు. కమ్మ సామాజిక వర్గానికి చెందిన ఎంతో మంది ఉన్నత స్థాయికి ఎదగడం సంతోషకరమని పేర్కొన్నారు.

**ప్రభుత్వ జలవనరుల శాఖ సలహాదారు కన్నయ్యనాయుడు మాట్లాడుతూ..**

తాను ఎక్కువగా మాట్లాడనన్నారు. కానీ అధికంగా పని చేస్తానని చెప్పారు. అయితే తనకు ఫారిన్ ఆఫర్లు వచ్చినా వాటిని సైతం వదులుకున్నానని తెలిపారు. దేశంలో రైతుల కోసం పని చేస్తున్నానని స్పష్టం చేశారు. అందులోభాగంగా పలు రాష్ట్రంలో సాగు నీటి ప్రాజెక్టుల గేట్లు ఏర్పాటు చేస్తూ.. రైతులకు సేవలందిస్తున్నానని వివరించారు. తెలుగు రాష్ట్రంలో నాటి సీఎం ఎన్టీఆర్.. తనకు 1984లో శ్రీశైలం గేట్లు ఏర్పాటు చేసేందుకు అవకాశమిచ్చారన్నారు. అలాగే 2009, అక్టోబర్‌లో శ్రీశైలం డ్యాం ప్రమాదకర పరిస్థితిలో ఉన్న సమయంలో సైతం తాను ధైర్యంగా వెళ్లి డ్యాం గేట్లు ఎత్తి ప్రజలను రక్షించానని గుర్తు చేశారు. ఇక పోలవరం ప్రాజెక్టుకు తొలుత డిజైన్ రూపొందించింది తానేనని వివరించారు. దక్షిణాదిలో ఎక్కడ.. రైతులకు అత్యవసర పరిస్థితి ఏర్పడిన.. వాలంటర్‌గా సేవలందిస్తున్నానన్నారు. అలాగే తుంగభద్రలో గేట్లు కొట్టుకుపోతే వాటిని సైతం విజయవంతంగా అమర్చానని తెలిపారు. ఇటీవల ప్రకాశం బ్యారేజీ వద్ద గేట్లు విరిగి పోతే వేగంగా మరమ్మతులు చేశానని.. ఆ సమయంలో తాము గేట్లు ఏర్పాటు చేయడం వల్లే 40 వేల రైతు కుటుంబాలు సంక్రాంతి చేసుకుంటున్నాయన్నారు. ప్రకాశం బ్యారేజీ వద్ద గేట్లు దెబ్బ తిన్నప్పుడు సీఎం చంద్రబాబు తనకు ఫోన్ చేశారని గుర్తు చేశారు. ఆ వెంటనే వచ్చి వేగంగా గేట్ల మరమ్మతులు చేసి రైతులు నష్ట పోకుండా కాపాడానన్నారు. ఎవరైనా ఆకలితో ఉంటే అన్నం పెట్టకుండా వదల వద్దన్ని సూచించారు. రైతన్నల వల్లే పేదరికం నిర్మూలన అవుతుందని ఆయన స్పష్టం చేశారు. రైతులు నీటిని సమర్థంగా వినియోగించుకుని దేశాన్ని, రాష్ట్రాన్ని, సమాజాన్ని ఉద్ధరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. పూడిక పెరగడం వల్ల డ్యాంలలో నీటి నిల్వ సామర్థ్యం తగ్గుతోందన్నారు. ఆ క్రమంలో శ్రీశైలం ప్రాజెక్టులో పూడిక తీయడం కష్టతరమన్నారు. గోదావరి నుంచి నీటిని కృష్ణా నదికి మళ్లిస్తే రాయలసీమ ప్రాంతం సస్యశ్యామలమవుతుందని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించాలని గతంలో భావించినపుడు.. ఆ నిర్ణయం తీసుకోవద్దంటూ కేంద్రానికి లేఖలు రాశానని కన్నయ్యనాయుడు వివరించారు. ఇక పోలవరం డ్యాం సకాలంలో పూర్తి చేసేందుకు ఆర్ అండ్ ఆర్ అడ్డుగా వస్తోందన్నారు. పోలవరం సకాలంలో పూర్తి చేస్తే రాష్ట్రం సస్యశ్యామలం అవుతుందని చెప్పారు.

**ఎమ్మెల్యే సుజనా చౌదరి మాట్లాడుతూ..**

సూర్యచంద్రులు ఉన్నంత వరకు కులమతాలు కచ్చితంగా ఉంటాయని స్పష్టం చేశారు. ఇతర కులాలను ఎవరూ కించ పరచ వద్దని సూచించారు. వారి అభివృద్ధికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. అందరూ కలసి పని చేస్తేనే మనకు రాజ్యాధికారం వస్తుందని స్పష్టం చేశారు. సమర్థత, సామర్థ్యం పెంచుకునేందుకు కమ్మ సేవా సమితి ద్వారా సేవ చేయవచ్చునని అభిప్రాయపడ్డారు. అందరూ కలసి పని చేస్తేనే సమాజాభివృద్ధి సాధ్యమన్నారు. ఓ ఇంజనీర్, ఎంటర్‌ప్రెన్యూర్‌గా తాను ఎప్పుడూ కులం చూడనన్నారు. సామర్థ్యం ఆధారంగా తాను ఉద్యోగులను నియమించి.. ప్రోత్సహించానని గుర్తు చేశారు. ప్రభుత్వాల్లో కమ్మ వారి ప్రాధాన్యత పెంచేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజానికి అన్ని కులాలు మతాల వారికి సేవ చేస్తే మనకు మంచి జరుగుతుందన్నారు. రాజ్యాధికారం రావడానికి అందరూ సేవా భావాన్ని అలవర్చుకోవాలని పేర్కొన్నారు. కమ్మ వారంతా విశాల దృక్పథంతో ముందుకు వెళ్లి సాయం చేస్తే అభివృద్ధిలోకి వెళ్ల వచ్చునని ఎమ్మెల్యే సుజనా చౌదరి పేర్కొన్నారు.

# ఏపీలో కొత్త వైరస్ కేసులు : ఆరోగ్యశాఖ స్పందన ఇదే..



**అమరావతి, (నినాదం న్యూస్) :** ఆంధ్రప్రదేశ్‌లో హెచ్‌ఎంపీవీ కేసులు ఏం లేవు అని ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి తెలిపారు. ఇప్పటి వరకూ మన భారత దేశంలో కానీ, ఏపీలో కానీ ఎక్కడా ఇలాంటి కేసులు నమోదు కాలేదని స్పష్టం చేశారు. వైరస్ పట్ల ఆందోళన చెందాల్సిన అవసరమేమీ లేదని అన్నారు. చైనాలో గుర్తించిన మరో కొత్త వైరస్ హెచ్‌ఎంపీవీ (హ్యూమన్ మెటా న్యూమో వైరస్) కి సంబంధించిన కేసులు రాష్ట్రంలో ఎక్కడా లేవు అని చెప్పారు. ఈ వైరస్ కారణంగా ప్రజలు ఎవరూ భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదని అన్నారు. న్యూమో విరిలే కుటుంబానికి చెందిన ఈ వైరస్ కరోనా వైరస్ తరహాలోనే ఒకరి నుంచి మరొకరికి సంక్రమిస్తుందని అన్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు, వ్యాధి నిరోధకశక్తి తక్కువగా ఉన్న వారిపై ఈ వైరస్ ప్రభావం ఎక్కువగా ఉంటుందని అన్నారు. వైరస్ సోకిన వారి దగ్గు, తుమ్ముల వల్ల వెలువడే తుంపర్ల ద్వారా, వారితో సన్నిహితంగా మెలగటం, కరచాలనం, స్పర్శ వంటి చర్యల ద్వారా ఈ వైరస్ వ్యాపిస్తుందని చెప్పారు. పాత్రలపై వైరస్ ఉన్నట్లయితే, తాకిన తర్వాత అదే చేతితో నోరు, ముక్కు, కళ్లను తాకటం ద్వారా మన శరీరంలోకి ఈ వైరస్ వ్యాపిస్తుందని అన్నారు. వైరస్ సోకిన తర్వాత వ్యాధి లక్షణాలు 3 నుంచి 10 రోజుల్లోగా బయటపడనున్నాయని అన్నారు. హెచ్‌ఎంపీవీ సోకిన వారికి సాధారణ జలుబు (ఫ్లూ) లాంటి లక్షణాలు ఉంటాయని చెప్పారు దగ్గు, ముక్కు దిబ్బెడ, ముక్కు కారడం, గొంతు నొప్పి, శ్వాస సంబంధిత సమస్యలు కూడా కన్పిస్తాయని తెలిపారు. కొన్నిసార్లు న్యూమోనియా, బ్రాంకైటిస్ (ఆస్తమా) వంటి శ్వాసకోశ సమస్యలకు కూడా ఇది దారి తీస్తుందని అన్నారు. చిన్న పిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ వ్యాధి నిరోధకశక్తి తక్కువగా ఉన్న వారిలో ఈ వైరస్ తీవ్ర అనారోగ్యాన్ని కలిగిస్తుందని చెప్పారు. వైరస్ వ్యాప్తిని నిరోధించడానికి కోవిడ్ సమయంలో పాటించిన తరహాలోనే జాగ్రత్తలు పాటించాలని సూచించారు. 20 సెకన్లపాటు సబ్బు నీటితో తరచూ చేతులను శుభ్రంగా కడుక్కోవడం, దగ్గినపుడు, తుమ్మినపుడు, నోటిని, ముక్కును చేతిరుమాలు అడ్డు పెట్టుకోవాలని అన్నారు. రద్దీగా ఉండే ప్రదేశాలకు దూరంగా ఉండటం, వాడిన వస్తువులను ఇతరులతో పంచుకోకుండా ఉండటం వంటి చర్యలతో పాటు తగినంత పౌష్టికాహారం, మంచినీరు తీసుకోవాలి, తగినంత నిద్ర పోవాలని ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి సూచించారు. వైరస్ లక్షణాలు కన్పించిన వారు క్వారంటైన్‌లో ఉండటం మంచిదని అన్నారు. వైరస్ సోకిన వ్యక్తులు లేదా లక్షణాలు కన్పిస్తున్న వ్యక్తులు ఇతరులతో కరచాలనం చేయరాదని, ఉపయోగించిన టవల్స్, రుమాళ్ల వంటి వాటిని మళ్లీ వాడరాదని, చేతులతో తరచూ కళ్లు, ముక్కు, నోటిని తాకరాదని, బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మివేయరాదని సూచించారు. అదే విధంగా వైరస్ లక్షణాలున్న వ్యక్తులకు సమీపంగా ఇతరులు ఉండకూడదని అన్నారు. వైరస్ సోకినట్లు అనుమానం ఉన్న వారు వైద్యుల సలహా మేరకు మందులు వాడాలని సూచించారు. ఇప్పటి వరకూ హెచ్‌ఎంపీవీకి నిర్దిష్టమైన యాంటీ వైరల్ చికిత్స అనేది లేదని తేల్చిచెప్పారు. వ్యాక్సిన్లు కూడా అభివృద్ధి చేయలేదని అన్నారు. ఆరోగ్య సంరక్షణ కోసం నొప్పి నివారణ మందులు, ఆక్సిజన్ తెరపీ వంటివి ఇవ్వటం జరుగుతుందని స్పష్టం చేశారు. వైరస్ తీవ్రతకు ఎక్కువగా గురయ్యే చిన్న పిల్లలు, వృద్ధులకు ప్రభుత్వ ఆస్పత్రుల్లో తగిన చికిత్స అందిస్తారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తంగా ఉంటూ పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించి అవసరమైన నిర్ణయాలు తీసుకుంటామని ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి పేర్కొన్నారు.

# పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీలను పట్టించుకోలేదు

- ఇచ్చిన మాట ప్రకారం 42శాతం రిజర్వేషన్లు అమలు చేసి తీరుతాం
- ప్రజాపాలనతో ప్రజాస్వామ్య పునరుద్ధరణ
- కేసీఆర్ కుటుంబం జైలుకెళ్లడం ఖాయం
- విలేకరుల సమావేశంలో రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి





**నిజామాబాద్, జనవరి5 (నినాదం న్యూస్) :** పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ బీసీలకు చేసింది శూన్యమని, బీసీ రిజర్వేషన్లను 27శాతానికి పరిమితం చేశారని, తాము ఇచ్చిన మాట ప్రకారం 42శాతం రిజర్వేషన్లు అమలు చేసి తీరుతామని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. ఆదివారం రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత బీసీల గురించి మాట్లాడటం హాస్యాస్పదమని, దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందని విమర్శించారు. ప్రజలు అవినీతి పాలనను వద్దనుకొని కాంగ్రెస్ ను గెలిపించారని అన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్యం పునరుద్దరించడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రభుత్వం బడ్జెట్ లో రూ.20వేల కోట్లు కేటాయించిందని, ఇళ్లు లేని వారందరికీ ఇళ్లిస్తామని పేర్కొన్నారు. అలాగే ఈనెల 26వ తేదీ నుంచి అర్హులకు రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవసాయేతర భూములకు రైతుబంధు ఇవ్వడంతో రూ.21వేల కోట్లు దుర్వినియోగం అయ్యాయని భూపతిరెడ్డి ఆరోపించారు. తమ ప్రభుత్వం పంటలు పండే ఎన్ని ఎకరాలకైనా రైతుభరోసా ఎకరానికి రూ.12వేలు ఇవ్వాలని నిర్ణయించిందన్నారు. రైతు భరోసా రూ.15వేలకు బదులు రూ.12వేలు ఇవ్వడానికి కారణంగా కేసీఆర్ చేసిన అప్పులే కారణమని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు బీఆర్ఎస్, బీజేపీలకు లేదన్నారు. కౌలు రైతులకు సైతం ప్రయోజనం కలుగుతుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.7లక్షల కోట్ల అప్పును మోపి వెళ్లిపోయినా తమ ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ ఫలాలను అందిస్తోందన్నారు. కేసీఆర్ ప్రాజెక్టుల పేరుతో వేల కోట్లు దుర్వినియోగం చేశారని, ఆయన కుటుంబ జైలుకెళ్లడం ఖాయమని భూపతిరెడ్డి అన్నారు. ప్రజల కోసం జైలుకెళ్తానని ప్రగల్భాలు పలికిన కేటీఆర్ జైలుకెళ్లడం ఖాయమని తెలియడంతో స్టే తెచ్చుకున్నారని విమర్శించారు. బీజేపీ భారతీయ జూటా పార్టీ అని, పసుపు బోర్డు హామీ ఇప్పటికీ అతీగతీ లేదని విమర్శించారు. బీజేపీది రైతు వ్యతిరేక ప్రభుత్వమని, నల్ల చట్టాలను తీసుకొచ్చి ఆరు వేల మందిని పొట్టనపెట్టుకుందన్నారు. రైతు భరోసా వంటి పథకాన్ని బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైనా అమలు చేస్తున్నారా? అని ప్రశ్నించారు. ఈ విలేకరుల సమావేశంలో నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, సీనియర్ నాయకులు అగ్గు భోజన్న, ఎల్లయ్య, అదే ప్రవీణ్ కమార్ తదితరులన్నారు.

# అడవిలో తప్పిపోయిన బీటెక్ విద్యార్థులు..

**అన్నమయ్య జనవరి5 (నినాదం న్యూస్) :** సరదాగా గడిపేందుకు ఎంతో హుషారుగా శేషాచలం వెళ్లిన విద్యార్థులకు అనుకోని ఘటన ఎదురైంది. జీవితంలో ఎప్పుడూ చూడని కఠిన పరీక్ష సవాల్ విసిరింది. విషాదయాత్ర కాస్త విషాదాంతంగా ముగిసింది. వాటర్ ఫాల్స్ చూడాలన్న సరదా వారిని అడవిపాలు చేసింది. ప్రమాదవశాత్తూ ఒకరు మృతిచెందగా.. మిగతా విద్యార్థులంతా అడవిలో తప్పిపోయారు. రాత్రంతా ఆ అడవిలోనూ బిక్కుబిక్కుమంటూ గడిపారు. పోలీసులు రంగ ప్రవేశం చేయడంతో కథ మలుపు తిరిగింది. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తికి చెందిన ఆరుగురు బీటెక్ విద్యార్థులు విహారయాత్ర కోసం అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు పరిధిలోని శేషాచలం అడవులకు శుక్రవారం వెళ్లారు. నిన్న ఉదయం శేషాచలం వాటర్ ఫాల్స్ వద్దకు చేరుకున్న యువకులంతా మధ్యాహ్నం వరకూ అటవీ ప్రాంతాన్ని కలియ తిరిగారు. అనంతరం సరదాగా ఈతకొట్టేందుకు వాటర్ ఫాల్స్‌లోకి దిగారు. అయితే కాసేపటికే వాటర్ ఫాల్ వద్ద సుడిగుండం ఏర్పడింది. దీంతో ఈతకు దిగిన విద్యార్థి సాయిదత్త అందులో చిక్కుకుపోయాడు. అతడిని రక్షించేందుకు తోటి స్నేహితులు ప్రయత్నించి విఫలం అయ్యారు. చివరికి సాయిదత్త ప్రాణాలు కోల్పోవడంతో కన్నీరుమున్నీరుగా విలపించారు. స్నేహితుడు సాయిదత్త మరణాన్ని దిగమింగుకుంటూ మృతదేహాన్ని తీసుకుని అటవీ మార్గం గుండా మిగిలిన ఐదుగురు విద్యార్థులు బయలుదేరారు. అయితే అప్పటికే సూర్యాస్తమయం కావడం, చీకటి కమ్ముకోవడంతో వారంతా శేషాచలం అడవుల్లో దారితప్పారు. నిన్న సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకూ అడవిలోనే బిక్కుబిక్కుమంటూ గడిపారు. సెల్ ఫోన్ సిగ్నల్స్ కూడా లేకపోవడంతో ఎవరికి విషయం చెప్పాలో అర్థంకాక బోరున విలపించారు. కాసేపటి తర్వాత ఓ విద్యార్థి ఎట్టకేలకు తాము తప్పిపోయినట్లు పోలీసులకు సమాచారం అందించాడు. తామున్న లొకేషన్‌ను వారికి షేర్ చేశాడు. దీంతో రంగంలోకి దిగిన రైల్వేకోడూరు పోలీసులు, అటవీశాఖ అధికారులు వారిని రక్షించేందుకు బయలుదేరారు. అర్ధరాత్రి వేళ విద్యార్థులున్న ప్రాంతానికి చేరుకుని వారిని సురక్షితంగా రైల్వేకోడూరు పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు.

# బాబు రాకకు ముందే.. కుప్పానికి అభివృద్ధి వరాలు..

- కడా కార్యాలయ విస్తరణకు రూ.42.20 కోట్లు
- రోడ్ల మరమ్మతులకు రూ.34.27 కోట్లు
- మహిళా శక్తి భవన నిర్మాణంకోసం
- 18.70 ఎకరాల కేటాయింపు



**కుప్పం, జనవరి5 (నినాదం న్యూస్) :** ముఖ్యమంత్రి చంద్రబాబు రాకకు ముందే కుప్పం ప్రజలపై వరాల జల్లు కురిసింది. కుప్పం మున్సిపాలిటీ, నియోజకవర్గ అభివృద్ధికోసం కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ప్రత్యేక జీవోలు విడుదల చేసింది. కుప్పం పురపాలక సంఘం అభివృద్ధి కోసం ఏకంగా రూ.92.20 కోట్లు మంజూరయింది. ఈ నిధుల్లో రూ.22 కోట్లతో ఎన్టీఆర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం, రూ.19.50 కోట్లతో మురుగు కాలువల నిర్మాణం, రూ.10 కోట్లతో మున్సిపాలిటీ పరిధిలోని వివిధ కూడళ్లు, ప్రధాన రహదారుల సుందరీకరణ, రూ.19 కోట్లతో ఉద్యాన వనాల అభివృద్ధి, రూ.3 కోట్లతో విద్యుత్తు దీపాల ఏర్పాటు, రూ.70 లక్షలతో అంగన్‌వాడీ, వసతి గృహాలు తదితర ప్రభుత్వ భవనాల మరమ్మతు పనులు చేపట్టనున్నారు. ఇవిగాక మరికొన్ని అభివృద్ధి పనులు చేయనున్నారు. అలాగే నియోజకవర్గ పరిధిలోని రహదారుల మరమ్మతులు, అభివృద్ధికోసం రూ.34.27 కోట్లు మంజూరయ్యాయి. ఆయా అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించనున్నారు.

# అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- మంత్రి గుమ్మడి సంధ్యారాణి కీలక వ్యాఖ్యలు




**అమరావతి, జనవరి5 (నినాదం న్యూస్) :** మౌలిక సదుపాయాలు కల్పనలో విద్య, వైద్యం, తాగునీరు, సాగునీరు, రోడ్లు అభివృద్ధి చేయటమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి తెలిపారు. 100 రోజుల్లో 100 రోడ్లు ప్రారంభించేలా ప్లాన్ చేస్తున్నామని అన్నారు. 6 నెలల్లో సీసీ, బీటీ రోడ్లు, పలు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. సాలూరు నియోజకవర్గంలో ఆగస్టులో గ్రామసభలు, అక్టోబరులో పల్లె పండగలు ఘనంగా చేసి, అందరి ఆమోదంతో ప్రతిపాదించుకున్న రోడ్లను 100 రోజుల్లో పూర్తి చేసి ప్రారంభం చేస్తున్నామని అన్నారు. జనవరి 6వ తేదీన ఒకేసారి 100 రోడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముహూర్తం ఖరారు చేసినట్లు తెలిపారు. ఈ 100 రోడ్ల ప్రారంభోత్సవం సందర్భంగా నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి నార చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లకు మంత్రి సంధ్యారాణి కృతజ్ఞతలు తెలిపారు. గిరిజన గ్రామాల్లో గిరిజన ప్రజల కోసం రోడ్లు నిర్మించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే శంకుస్థాపనలు చేసిన అనతి కాలంలోనే ప్రారంభోత్సవాలు చేసి అభివృద్ధికి బాటలు వేస్తున్నామని చెప్పారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ ఆరు నెలల్లో అభివృద్ధి, సంక్షేమం అనేది ఎంత చక్కగా జరుగుతుందో మనందరికీ తెలుసునని గుర్తుచేశారు. గత ఐదు సంవత్సరాలుగా జగన్ హయాంలో చాలా ఇబ్బంది పడే పరిస్థితి ఉందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం కోసం ముఖ్యంగా పల్లెల్లో వెలుగులు నింపడానికి రహదారి సౌకర్యం కల్పించాలని నిర్ణయం తీసుకున్నారని మంత్రి గుమ్మడి సంధ్యారాణి అన్నారు.

# గత ప్రభుత్వం తప్పిదం వల్లే విశాఖ సెంట్రల్ జైల్లో ఈ పరిస్థితి : అనిత




**విశాఖ, జనవరి5 (నినాదం న్యూస్) :** రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆదివారం ఉదయం విశాఖ సెంట్రల్ జైలును సందర్శించారు. జైల్లో ప్రస్తుత పరిస్థితి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం హోంమంత్రి మాట్లాడుతూ.. విశాఖ సెంట్రల్ జైల్లో గంజాయి సరఫరా ఆరోపణలు వచ్చాయని, పూర్తి స్థాయిలో విచారణ చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం తప్పిదాల వలనే విశాఖ సెంట్రల్ జైల్లో ఇలాంటి పరిస్థితి వచ్చిందని, ఖైదీల రక్షణే ముఖ్యమని అన్నారు. ఇటీవలే జైల్లో సెల్ ఫోన్లు బయటపడ్డాయని, సెల్ ఫోన్లు బయటపడిన చోట కూడా పరిశీలించామని, విచారణ అనంతరం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఫోన్‌లో ఎవరు ఎవరుతో మాట్లాడారో తెలుసుకుని వారిపై కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**జైల్లో గంజాయి మొక్క..**

జైల్లో గంజాయి మొక్క కనిపించిందని, విధులు సమర్థవంతంగా నిర్వహించకపోతే, సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని, ఎవ్వరిని ఉపేక్షించేది లేదని హోంమంత్రి అనిత సంచలన వ్యాఖ్యలు చేశారు. విచారణ చేసిన తర్వాతే విశాఖ సెంట్రల్ జైల్లో ఉద్యోగులను బదిలీలు చేస్తామని, ఇప్పుటి వరకు ఎవ్వరిని సస్పెండ్ చేయలేదని ఆమె తెలిపారు. యూనిఫాం సర్వీసులో ఉన్నవారు ధర్నాలో, బందులో పాల్గొనకూడదన్నారు. కొత్త సూపరింటెండెంట్ సెంట్రల్ జైలును ప్రక్షాళన చేస్తున్నారన్నారు. టెక్నాలజీని కూడా ఉపయోగించుకుంటామని, సెంటర్ జైల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని, పదిరోజులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. విశాఖ సెంట్రల్ జైల్ నుండి కొంతమంది ఖైదీలను రాజమండ్రి జైల్‌కు తరలిస్తున్నామన్నారు. గత ఐదు సంవత్సరాలు సెంట్రల్ జైల్‌ను విజిట్ చేసిన దాఖలాలు లావని విమర్శించారు. టెక్నాలజీ నుండి ఎవ్వరు తప్పించుకోలేరన్నారు. పది, పదిహేను రోజుల్లో సెల్ ఫోన్ వ్యవహారంలో విచారణ రిపోర్టు వస్తుందని, జైల్లో సిబ్బందిని పెంచుతామని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు. కాగా విశాఖ సెంట్రల్ జైలు భద్రత, కదలికలపై ఎన్నో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జైల్లోని బ్యారెక్స్‌పై జైలు సూపరింటెండెంట్ మహేష్ బాబు తనిఖీలు చేపట్టారు. జైల్లోని అన్ని బ్లాక్ లలో అధికారులు సోదాలు నిర్వహించారు. నాలుగు రోజుల నుంచి తనిఖీలు చేయడంతో మూడు సెల్ ఫోన్లు, ఒక్క సెల్ బ్యాటరీ, రెండు డేటా కేబుల్లు స్వాధీనం చేసుకున్నామని అధికారులు వెల్లడించారు. నాలుగు రోజుల క్రితం విశాఖ మాజీ ఎంపీ కుటుంబం కిడ్నాప్ కేసులో నిందితుడు హేమంత్ కుమార్ డైరెక్ట్ లో దొరికిన రెండు సెల్ ఫోన్లు, బ్యాటరీ, రెండు డేటా కేబుళ్ళు. నిన్న నర్మదా బ్లాక్ లో జైలు సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలోనే హోంమంత్రి అనిత ఈ రోజు విశాఖ సెంట్రల్ జైలును సందర్శించారు.

# కలకలం రేపుతున్న చిరుతల సంచారం

## బిక్కుబిక్కుమంటూ ఆ జిల్లాల ప్రజలు..



**కృష్ణా జిల్లా, (నినాదం న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చిరుత పులుల సంచారం తీవ్ర కలకలం రేపుతోంది. కృష్ణా, అనంతపురం జిల్లాల ప్రజలను చిరుతలు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. గన్నవరం మండలం మెట్లపల్లి శివారులో ఆదివారం ఉదయం పులి సంచారం తీవ్ర కలకలం సృష్టించింది. మెట్లపల్లి సమీపంలోని ఆయిల్ పామ్ తోట వద్ద చిరుత సంచరించినట్లు ఆర్టీసీ బస్ కండక్టర్ రవికిరణ్ తెలిపారు. ఇవాళ తెల్లవారుజామున 3 గంటలకు స్థానికంగా ఉన్న కొండగట్టుపైకి వెళ్తుండగా.. అదే సమయంలో పులి తన పిల్లలతో రోడ్డు దాటుతుండడాన్ని కండక్టర్ గుర్తించాడు. చిరుత కనిపించడంతో ఒక్కసారిగా ఆందోళనకు గురైన రవికిరణ్ విషయాన్ని వెంటనే ఆగిరిపల్లి పోలీసులకు తెలిపాడు. దీంతో పోలీసులు, అటవీశాఖ అధికారులు రంగంలోకి దిగారు. కండక్టర్ నుంచి పూర్తి వివరాలు సేకరించి చిరుతను పట్టుకునేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. మరోవైపు పెద్దపులి సంచరిస్తుందన్న వార్త మెట్లపల్లి, చుట్టుపక్కల గ్రామాల ప్రజలను హడలెత్తిస్తోంది. పొలం పనులు, పక్క గ్రామాలకు వెళ్లాలన్నా సరే వణికిపోతున్నారు. ఎటువైపు నుంచి వచ్చి మీద పడుతుందోనని తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. అటవీశాఖ అధికారులు త్వరగా దాన్ని పట్టుకోవాలని కోరుతున్నారు. మరోవైపు అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో చిరుతపులి సంచారం కలకలం సృష్టిస్తోంది. రాజన్న అనే రైతు పొలంలోని రెండు ఆవు దూడలపై పులి దాడి చేసి చంపేసింది. చిరుత సంచారం వార్త తెలుసుకున్న స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. అయితే విషయాన్ని అటవీశాఖ అధికారులకు సమాచారం అందించినా వారు పట్టించుకోలేదంటూ గ్రామస్థులు ఆందోళనకు దిగారు. చిరుతల సంచారంపై ఇప్పటికే పలుమార్లు ఫిర్యాదు చేసినా అధికారుల నుంచి స్పందన లేదని స్థానికులు వాపోతున్నారు. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పొలం పనులకు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిరుత దాడి చేయకముందే దాన్ని పట్టుకుని తమ ప్రాణాలు రక్షించాలంటూ అటవీశాఖ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రీమియర్ స్పెషల్ లీగ్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే





**మణుగూరు, జనవరి 5(నినాదం న్యూస్):** నియోజకవర్గ స్థాయి స్పెషల్ ప్రీమియర్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్ను స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదివారం ప్రారంభించారు. క్రికెట్ టోర్నమెంట్ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా అనేక టీములు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ యువతకు క్రీడల వల్ల మంచి శారీ దారుఢ్యం మానసిక ఉల్లాసం మంచి ఆరోగ్య పరిస్థితి మెరుగుపడుతుందని ఎమ్మెల్యే సందర్భంగా స్పష్టం చేశారు. నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించడం నాకు ఎంతో సంతోషంగా ఉందని ఆయన సందర్భంగా స్పష్టం చేశారు. ఇటువంటి క్రీడల ద్వారా యువకులను రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రోత్సహిస్తుందని వారికి ప్రోత్సాహక బహుమతులు కూడా అందజేస్తామని అని పేర్కొన్నారు. ముఖ్యంగా నిరుద్యోగ యువకులు క్రికెట్ టోర్నమెంట్ ద్వారా ఎంతో నైపుణ్యమైన క్రీడాకారులుగా అభివృద్ధి చెందే అవకాశం ఉందని ఆయన అన్నారు. ముఖ్యంగా యువతకు చదువుతోపాటు క్రీడలను కూడా ప్రోత్సహిస్తూ ఉంటే వారు మానసిక స్థితి కూడా సవ్యంగా ఉంటుందని ఆయన అన్నారు. నిరుద్యోగ యువకులు వారికి ఇటువంటి క్రీడలు లేకుండా ఉంటే ఎన్నో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. క్రీడల వల్ల మనుషుల్లో ప్రావీణ్యత నైపుణ్యత పెంపొందించే అవకాశం ఉందని ఆయన అన్నారు. నియోజకవర్గ స్థాయిలో మరిన్ని క్రీడా పోటీలను నిర్వహిస్తామని అవి కూడా జిల్లా స్థాయిలో నియోజకవర్గంలోని క్రీడలు నిర్వహించే ఏర్పాట్లు చేస్తామని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇటువంటి క్రీడల వల్ల మనిషిలో మానవత్వాన్ని పెంపొందించే అవకాశం ఉందని దానివల్ల సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని ఆయన అన్నారు. మనిషి భావాలకు వ్యతిరేకంగా నిర్వహించే కార్యకలాపాల కంటే క్రీడల్లో పాల్గొనటమే మేలని ఆయన అన్నారు. యువతను ముఖ్యంగా నిరుద్యోగులను క్రీడల వైపు వాళ్ళ దృష్టిని మలిస్తే సమాజ స్థాపన కూడా పాటుపడే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఈరోజు దేశంలో అగ్రగామిగా ఉన్న క్రీడాకారులంతా గ్రామీణ స్థాయి నుంచి ఎదిగిన వాళ్లేనని వాళ్ళని స్ఫూర్తిగా తీసుకొని క్రీడాకారులంతా ముందుకు సాగాలని ఆయన అన్నారు. క్రీడలతోపాటు చదువులు కూడా అభివృద్ధి చేసుకుంటూ మంచి స్థాయిలో ఎదగాలని క్రీడాకారుల కు పిలుపునిచ్చారు. క్రీడల్లో ఓడిన వారు కూడా నిరుత్సాహ పడకూడదని మరోసారి కూడా విజయం వైపు నడిచే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. గెలుపు ఓటములను బేరీజ్ చేయటమే క్రీడల ఉన్న ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు. నియోజకవర్గ స్థాయిలో ఎక్కడ క్రీడలు నిర్వహించిన క్రీడాకారులకు కావలసినటువంటి క్రీడా సామాగ్రిని రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఉచితంగా పంపిణీ చేస్తామని ఆయన అన్నారు.



నియోజకవర్గ స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులను జిల్లా స్థాయికి ఎంపిక చేస్తామని, అలాగే జిల్లా స్థాయిలో కూడా విజయం సాధించిన యువకులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేసే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. యువకులను విద్యార్థులను తల్లిదండ్రులు చదువుల పట్ల క్రీడలు పట్ల ప్రోత్సాహం అందించాలని అప్పుడే యువకులు చెడుదోవ పట్టే అవకాశం ఉండదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోతు కిషోర్ నాయక్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి మారం వెంకటరెడ్డి బెల్లంకొండ రామారావు కనితి కృష్ణ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలి



**ఖమ్మం, జనవరి05( నినాదం న్యూస్)** ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్ తెలిపారు. ఆదివారం ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని కొత్తగూడెం సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశం లో పగడాల మల్లేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలసమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు రుణమాఫీ సక్రమంగా జరగలేదన్నారు. అర్హులైన ప్రతి రైతుకు రెండు లక్షలరుణమాఫీ వర్తింపజేయాలని తెలిపారు. కేంద్ర మంత్రి అమిత్ షా అంబేడ్కర్ పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యాలను తీవ్రంగా ఖండించారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తికానందున మరి కొంత సమయం సర్వే చేసేందుకు గడువు పెంచాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సంసలాపురం సర్వే నెం. 408లో కొత్తగూడెంలో స్మశానవాటికకు గతంలో నాలుగున్నర ఎకరాల స్థలాన్ని కేటాయించారని అక్కడ ఎటువంటి వసతులు లేవనిఆయన తెలిపారు. స్మశానవాటికలో మౌలిక వసతులు కల్పించాలని పలుమార్లు అధికారులకు విన్నవించినా ఇప్పటి వరకు పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనాఅధికారులు దృష్టిసారించి స్మశానవాటికలో మౌలిక వసతులు కల్పించడంతో పాటు చుట్టు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసంనిరంతరం పోరాడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు చింతకాయల వెంకటేశ్వర్లు, కొత్తగూడెం శాఖ కార్యదర్శి 'రావుల హన్మంతరావు, 14వ డివిజన్ కార్యదర్శి ప్రతానపు రామనాథం, 15వ డివిజన్ కార్యదర్శి జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, బుడిగె వెంకన్న, మత్స్య సొసైటీఅధ్యక్షులు ముద్రబోయిన అప్పారావు, పోతురాజు వెంకటేశ్వర్లు, రావుల సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

## హైందవ శంఖారావానికి బయలుదేరిన మండలవాసులు



**ఆళ్లపల్లి, జనవరి05( నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో మన దీక్ష – దేవాలయాల రక్ష బహిరంగ సభను విజయవాడలోని గన్నవరం విమానాశ్రయం వద్ద కీసరపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించారు. లక్షలాది మందితో జనవరి 05 న ఆంధ్రప్రదేశ్ విశ్వహిందూ పరిషత్ హైందవుల శంఖారావంకు పిలుపునిచ్చారు. ఈ శంఖారావానికి మండల కేంద్రానికి చెందిన హైందవులు తౌడోజు సురేష్, వెలిశాల నరేష్, తీగల ముఖేష్, గడ్డం సాయి కుమార్ లు బయలుదేరారు. ఈ విశ్వహిందూ పరిషత్ తరుపున హైందవుల దేవాలయాల రక్షణ కొరకు ప్రతీ ఒక్క హిందువు పాటుపడాలని వారు పిలుపునిచ్చారు. హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, దేవాలయాలకు రక్షణ కల్పించాలని ఈ బహిరంగ సభ ద్వారా హైందవులు గుడులు రక్షించుకోవాలని వారు కోరారు.

# ఘనంగా గంగపుత్రుల క్యాలెండర్ ఆవిష్కరణ

- గంగపుత్రులకు ప్రభుత్వం అండగా ఉంటుంది
- మేయర్ పునకొల్లు నీరజ

**ఖమ్మం, జనవరి05( నినాదం న్యూస్):** గంగపుత్రులకు ప్రభుత్వం అండగా ఉండి, వారి సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని మేయర్ నీరజ అన్నారు. ఆదివారం కోణార్క్ హెూటల్లో జిల్లా గంగపుత్ర సంఘ సమావేశం నిర్వహించబడింది . ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్ , రాష్ట్ర గంగపుత్ర సంఘం అధ్యక్షులు గడప శ్రీహరి పాల్గొన్నారు . నగర మేయర్ పునుకొల్లు నీరజ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు . అనంతరం వారు మాట్లాడుతూ గంగపుత్రులకు ప్రభుత్వం అండగా ఉంటుందని , వారికోసం ప్రత్యేకంగా ఫిష్ మార్కెట్లు ఏర్పాటు చేయడమే కాక వారు వ్యాపారం లో అధిక లాభాలు పొందేలా ప్రభుత్వం సహకారం అందిస్తుందని తెలిపారు . తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ తుమ్మల నాగేశ్వరావు అన్ని కులాలను సమాన దృష్టిలో చూస్తూ అందరూ ఎదగాలని ఎల్లప్పుడూ ఆశిస్తారని గంగపుత్రుల డిమాండ్ల సాధనకు మా వంతు కృషి చేస్తామని తెలిపారు . మత్స్య శాఖ అధికారి శివప్రసాద్ మాట్లాడుతూ గంగపుత్రులు ఐకమత్యంగా మెలుగుతూ వారి వృత్తిని కొనసాగించాలని వారికి ఎట్టి ఆపద వచ్చిన ప్రభుత్వ పక్షాన సహకారం అందిస్తామని తెలిపారు . రాష్ట్ర అధ్యక్షులు గడప శ్రీహరి మాట్లాడుతూ గంగపుత్రులు ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా వెనుకబడి ఉన్నారని వారు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు . చేపలు పట్టే హక్కు గంగపుత్రులకు జన్మ హక్కుగా ఉందని , వారికి ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని కోరారు . జిల్లా అధ్యక్షులు కన్నం ప్రసన్న కృష్ణ మాట్లాడుతూ మత్స్యకారులకు ఆసరా పింఛను వర్తింపజేయాలని , జిల్లా కేంద్రంలో గంగపుత్రులకు స్థలం కేటాయించాలని వారు కోరారు . ఖమ్మం నగర గంగపుత్ర సంఘానికి నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన చేతి కృష్ణ , కార్యదర్శి



డోలి శ్రీనివాస్ , కోశాధికారి కందరబోయిన మురళి నియామకపత్రాలు అందజేసి వారు సంఘ శ్రేయస్సు కోసం తోడ్పాటునందించాలని కోరారు . నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమానికి ఆర్థిక సహకారం అందించిన దేశ బోయిన సురేష్ ని సంఘీయులందరూ అభినందించారు . ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కన్నం వైష్ణవి , జిల్లా గంగపుత్ర సంఘం అధ్యక్షులు కన్నం ప్రసన్న , కృష్ణ కోశాధికారి పెద్దపల్లి సుధాకర్ , యూత్ ప్రధాన కార్యదర్శి దేశబోయిన సురేష్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాక ఓం ప్రకాష్ , రాష్ట్ర కార్యదర్శి పాకాల ఉపేందర్ , రాష్ట్ర యూత్ అధ్యక్షులు అంబటి సుధాకర్ , నాయకులు దేశ బోయిన తిరుపతయ్య , వంగాల వెంకట్ , చింతల మల్లేశం , పిల్లి సుదర్శన్ , కన్నం రమేష్ , కీర్తి శ్రీనివాస్ , సింగం అంజయ్య , పూస కిరణ్ , జీజుల రోహిత్ , కుడుముల సత్యనారాయణ , సింగు శ్రీనివాస్ , నరుగుల రవికుమార్ , గోధుమల శ్రీనివాస్ , కీర్తి నాగరాజు , వడ్డే బోయిన రవి , గుండు ఉపేందర్ , కందరబోయిన వెంకటేశ్వర్లు , మోసం యుగంధర్ , పెద్దపల్లి సంజయ్ , కన్నం నరేందర్ , అంబటి రఘుబాబు , నరుగుల బలరాం శంకర్ , దామెర దయాకర్, నరుగుల మురళి తదితరులు పాల్గొన్నారు.

# గౌడ్లు రాజకీయంగా చైతన్యమంతమవ్వాలి

- గౌడ్ల సంక్షేమానికి కృషి : నాయుడు సత్యనారాయణ గౌడ్
- గౌడ సంఘాలన్నీ ఐక్యమవ్వాలి : మాజీ ఎమ్మెల్సీ బాలసాని
- జిల్లావ్యాప్తంగా గౌడ సంఘాలన్నింటిని ఒకే వేదిక మీదకు తెచ్చేందుకు కృషి చేస్తాం : అమరగాని

**ఖమ్మం, జనవరి05( నినాదం న్యూస్):** గౌడ్ల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని , వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ గౌడ్ అన్నారు . శ్రీ బాలాజీ ఎస్టేట్స్ కార్యాలయంలో ఖమ్మం జిల్లా గౌడ సంఘం ఆధ్వర్యంలో నాయుడు సత్యనారాయణ గౌడ్ ను ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అయన మాట్లాడుతూ గౌడ్ యొక్క సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని , గౌడన్నల సమస్యలు ఏమైనా ఉంటే మా దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు . రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గౌడన్నలు అత్యధిక స్థానాలు కైవసం చేసుకోవాలని , పార్టీలకతీతంగా సంఘటితం కావాలని ఆయన పిలుపునిచ్చారు . బీసీ గణన పూర్తయ్యాక మెజారిటీ స్థానాలు బీసీలకు కేటాయించనున్నట్లు అయన తెలిపారు . ఖమ్మం జిల్లా నుండి గౌడ బిడ్డను చట్టసభలకు పంపుదామని , దానికి అందరూ సహకారం తీసుకోవాలన్నారు . పెండింగ్ లో ఉన్న గౌడన్నల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు . మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ గౌడ్ మాట్లాడుతూ అన్ని గౌడ సంఘాలను ఏకం చేసి గౌడ్ ల ఐక్యత ధ్యేయంగా పనిచేయాలన్నారు . గౌడ విద్యార్థుల వసతి కోసం త్వరలోనే గౌడ హాస్టల్ శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించుకుంటామన్నారు .గౌడ లను సంఘటిత పరుస్తూ అన్ని రంగాల్లో మన వారి అభివృద్ధి ధ్యేయంగా గోపా పనిచేయాలన్నారు . గౌడ సంఘం రాష్ట్ర నాయకులు అమర గాని వెంకన్న



గౌడ్ మాట్లాడుతూ గౌడన్నలు సర్వాయి పాపన్న స్ఫూర్తితో ముందుకెళ్లాలన్నారు. తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీ కత్తి నెహ్రూ గౌడ్ మాట్లాడుతూ సమాజంలోని వివిధ రంగాల వృత్తి నిపుణులను ఐక్యం చేస్తూ విద్యా, ఉద్యోగ , ఉపాధి మరియు రాజకీయ రంగాలలో గౌడ్ అన్నలు నిర్మాణాత్మక పాత్ర పోషించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో గౌడ సంఘం నాయకులు పోతగాని కృష్ణారావు గౌడ్, రేఖల భాస్కరరావు గౌడ్ , వడ్డెబోయిన నరసింహారావు గౌడ్ , వత్సవాయి రవి గౌడ్, నూతి సత్యనారాయణ గౌడ్ , బోడపట్ల వెంకన్న గౌడ్, శ్రీనివాసరావు గౌడ్ , డా. కేసగాని రాజశేఖర్ గౌడ్ , యార్లగడ్డ నరసింహారావు గౌడ్ , నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ , బిచ్చల తిరుమలరావు గౌడ్ , విద్యా సంస్థల అధినేత ఈవి రమేష్ గౌడ్ , గోపా. రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాళ్ళ పెల్లి రామక్రిష్ణ , ముక్క శేఖర్ గౌడ్ , బెల్లంకొండ శరత్ గౌడ్, దానయ్య గౌడ్, తలుపులూరి సుజాత గౌడ్ , తోడేటి దుర్గాప్రసాద్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, కుక్కల నాగేశ్వరరావు గౌడ్ , చేబ్రోలు ఇంద్రసేన గౌడ్, తిరుపతమ్మ గౌడ్ ఝాన్సీ గౌడ్ , కవిత గౌడ్ , కోసూరు శ్రీనివాస్ గౌడ్, నాగేశ్వరరావు గౌడ్, తల్లాడ వెంకన్న గౌడ్ , లింగయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ యూత్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ..

**ఖమ్మం, జనవరి05( నినాదం న్యూస్):** ఉమ్మడి జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా తాతా మధుసూదన్ బాధ్యతలు స్వీకరించి నేటికీ మూడు సంవత్సరాలు పదవి బాధ్యతలు పూర్తి చేసుకున్న సందర్భంగా యూత్ నాయకులు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి నందు బాలింతలకు, ఎన్ఎస్పి క్యాంపులోని జీవన సంధ్య వృద్ధాశ్రమం లో వృద్ధులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యువజన నాయకులు మాట్లాడుతూ: తమ అభిమాన నాయకుడు ఉమ్మడి జిల్లా శాసనమండలి సభ్యుడిగా పదవి బాధ్యతలు చేపట్టి మరియు ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షుడిగా నియమించబడి విజయవంతంగా 3 సంవత్సరాల పదవి బాధ్యతలు పూర్తి చేసుకున్న సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు.. పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ తనదైన శైలిలో ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం చేస్తున్న తాతా మధుసూదన్ గారు విజయవంతంగా వారి రాజకీయ ప్రస్తావన కొనసాగించాలని ఆకాంక్షిస్తూ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ ఖమ్మం జిల్లా యువజన నాయకులు బలుసు మురళీకృష్ణ, షారుక్ అర్షత్ గార్లతోపాటు పార్టీ నాయకులు సద్దాం షేక్ మరియు యూత్ విభాగం సభ్యులు మునఫ్, గుత్తా ప్రణయ్, కోమటిల్లి సాయి కృష్ణ చైతన్య, పసునూటి సురేష్, కంచర్ల సాయికుమార్, అభినవ్, నాని, కోనపర్తి గోపీనాథ్, విష్ణు, భరత్ చౌదరి, మనోజ్, ప్రజ్ఞాపూరం గణేష్, అయుబు ఛాయా, రాజు, శ్రీధర్, సన్నీ, అజిత్, చాణిక్య, గోపి, సోహెల్, హిమం, నిజాముద్దీన్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## అహింస ధర్మ ప్రచార అవగాహన ర్యాలీ




**ఖమ్మం, జనవరి05( నినాదం న్యూస్):** ఖమ్మం పట్టణంలో ఆదివారం పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సర్దార్ పటేల్ స్టేడియం నుండి ముస్తాఫ్ నగర్ గోదాదేవి పిరమిడ్ వరకు అహింస ధర్మ ప్రచార అవగాహన ర్యాలీ జరిగింది . తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాసిన ఆనంద్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగు రాష్ట్రాల నుండి మరి నేషనల్ అధ్యక్షులు కట్ట రెడ్డి పాల్గొన్నారు . తెలుగు రాష్ట్రాల నుంచి పిరమిడ్ పార్టీ మాస్టర్లు రావడం జరిగింది . ఈ కార్యక్రమం చాలా అద్భుతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రెటరీ చింత అనిల్ కుమార్, ఆంధ్రప్రదేశ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రశేఖర్ , ఉత్తర తెలంగాణ ఇన్చార్జ్ అంజయ్య , మహిళా విభాగం ఉత్తర తెలంగాణ రజిత వాణి , పి ఎస్ ఎస్ ఎం ఖమ్మం అధ్యక్షురాలు , కాటేపల్లి శైలజ , నల్గొండ జిల్లా నుండి కర్నాటి రాంబాబు , అరవింద్ రెడ్డి , శ్రీనివాస్ , విజయ్ , పలువురు సభ్యులు పాల్గొన్నారు . ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ప్రజల్లో ఆత్మజ్ఞానాన్ని అహింసా సిద్ధాంతాన్ని శాఖాహారాన్ని అవగాహన చేయడం . ఆత్మజ్ఞానం పరిపాలకులు అయిన నాడే ప్రజలకు సుపరిపాలన అందించడం జరుగుతుందని అనే ఉద్దేశంతో అవగాహన చేయడం కోసం ఈ కార్యక్రమం జరిగిందని పేర్కొన్నారు .

## చదువుతోపాటు క్రీడల్లో ముందుండాలి

- సేవాలాల్ మహారాజ్ క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించిన డీఎస్పి చంద్రభాను నాయక్



**ఖమ్మం, జనవరి05( నినాదం న్యూస్):** సేవాలాల్ మహారాజ్ పేరుతో క్రికెట్ టోర్నమెంట్ ను సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించారు . ఈ సేవాలాల్ మహారాజ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ఇల్లందు డిఎస్పి చంద్రభాను నాయక్ విచ్చేసి టోర్నమెంట్ నిర్వాహకులు బాలాజీ , కార్యదర్శి రవి నాయక్ , తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బానోత్ కిషన్ నాయక్ , డాక్టర్ భవసింగ్ లతో కలిసి సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రారంభించారు . అంతకుముందు జడ్పీ సెంటర్ అంబేద్కర్ విగ్రహం నుంచి ర్యాలీగా బంజారా సంస్కృతి సాంప్రదాయాలు , ఆచార వ్యవహారాలతో ప్రదర్శనగా బయలుదేరి సర్దార్ పటేల్ స్టేడియం కు చేరుకోవడం జరిగింది . స్టేడియం ముందు బంజారా ఆటపాటలతో ధూంధాం నిర్వహించారు . ఈ క్రికెట్ పోటీలకు మొదటి బహుమతి డాక్టర్ విజయ చౌహాన్ , డాక్టర్ సుష్మ లత 50వేల రూపాయలు , రెండో బహుమతి డాక్టర్ వెంకన్న 30 వేల రూపాయలను , మూడవ బహుమతి పదివేల రూపాయలను గాంధీ నాయక్ ఆర్ ఎస్ ఐ ప్రకటించారు . ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ పేరుతో వరుసగా రెండవ సంవత్సరం ట్రోఫీని నిర్వహిస్తూ బంజారా యువకులను ప్రోత్సహిస్తున్న అసోసియేషన్ అధ్యక్ష , కార్యదర్శులను అభినందించారు . భవిష్యత్తు కాలంలో కూడా ఇదే విధమైన స్ఫూర్తిని ప్రదర్శిస్తూ ఉండాలని కొనియాడారు . ఈ కార్యక్రమంలో డాక్టర్ హరికుమార్ , డాక్టర్ దేవేందర్ , దేవేందర్ శ్యాం కుమార్ , డాక్టర్ ప్రేమ్ కుమార్ , డాక్టర్ వెంకటేశ్వర్లు , డాక్టర్ లక్ష్మణ్ సింగ్ , డాక్టర్ రవికుమార్ , డాక్టర్ విశ్వనాథ్ , డాక్టర్ అరుణ్ , డాక్టర్ రంగారావు, డాక్టర్ రవీందర్ , డాక్టర్ చందు , డాక్టర్ కృష్ణ , డాక్టర్ మోహన్ , డాక్టర్ చంద్రబోస్ , గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

- ఖమ్మం ఐఎన్టియుసి ఆత్మీయ సమ్మేళనంలో తుమ్మల యుగంధర్



**ఖమ్మం, జనవరి05(నినాదం న్యూస్):** కార్మికుల సంక్షేమం కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని జిల్లా కాంగ్రెస్ నాయకుడు తుమ్మల యుగంధర్ అన్నారు. ఆదివారం ఖమ్మం స్థానిక మేకల బిక్షమయ్య ఫంక్షన్ హాల్ లో జిల్లా ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు కొత్త సీతారాములు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న ఐ ఎన్ టి యు సి కార్మికులు, కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమానికి 26 సంఘాల,సంఘటిత, అసంఘటిత, రంగ జిల్లా భాద్యులు ఐ ఎన్ టి యు సి మండల ప్రెసిడెంట్లు హాజరైనారు, ఈ కార్య క్రమానికి జనరల్ సెక్రటరీ లు నాగన్న గౌడ్, జలీల్, ఖమ్మం నగర కార్పొరేటర్లు మేడారపు వెంకటేశ్వర్లు, ఆళ్ల నిరోషా అంజి రెడ్డి , రెడ్డి, మందడపు శ్రీనివాస్ పద్మ, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సౌజన్య , కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు మొక్క శేఖర్ గ విచ్చేసినారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహణ జిల్లా ప్రధాన కార్యదర్శి పమ్మి వెంకటేశ్వరరావు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పాషా, అధ్యక్షులు నరాల నరేష్ మోహన్ నాయుడు, ఆటో యూనియన్ పార్లమెంటరీ అధ్యక్షులు పాల్వంచ కృష్ణ, నగర ఉపాధ్యక్షులు, జనరల్ సెక్రటరీ, వర్కింగ్ ప్రెసిడెంట్లు ఫజల్, కొంగర సంగయ్య , కేంబసార్ధి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## భక్త జనంతో కిక్కిరిసిన ఆలయాలు



**మంగపేట, జనవరి 05 ( నినాదం న్యూస్ ) :** ములుగు జిల్లా మంగపేట మండలంలోని మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనృసింహ స్వామి ఆలయం, వాగొడ్డు గూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని లక్ష్మీనర్సాపురంలో శ్రీనాగులమ్మ ఆలయానికి, కోమటిపల్లి సమీపంలోని ముక్కుడు పోశమ్మ ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. ఆదివారం సెలవు దినం కావడంతో రెండు తెలుగు రాష్ట్రాలలోని పలు ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు హేమాచలానికి విచ్చేసి స్వామి వారిని దర్శించుకుని, తమ మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు చేసిన లక్ష్మీనృసింహ స్వామి నామస్మరణతో హేమాచల క్షేత్రం మారు మ్రోగిపోయింది. స్వామి వారిని దర్శించుకున్న అనంతరం భక్తులు ఆలయ సమీపంలోని దైత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన భక్తుల గోత్ర నామాలతో పూజలు నిర్వహించిన ఆలయ అర్చకులు కైంకర్యం రాఘవాచార్యులు, ముక్కామల రాజశేఖరశర్మ, కారంపూడి పవన కుమారాచార్యులు, ఈశ్వరచంద్ శర్మ, వెంకటనారాయణ శర్మ తదితరులు పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలు అందించి, ఆలయ చరిత్రను, శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారి మహిమలను వివరించారు. ఆలయ ప్రాంగణంలో దాతల సహకారంతో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదాన సత్రంలో భక్తులు భోజనాలు చేశారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రవణం సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆలయ సిబ్బంది, శివరాజు శేషు, జి.గణేష్. ఎస్.నవీన్, ఇ.నాగార్జున్. జి.మహేష్, అజయ్, పుల్లయ్య, నరేష్, రమేష్, నర్సింగరావు తదితరులు తగిన ఏర్పాట్లను చేశారు. రాజుపేట శివారు లక్ష్మీనర్సాపురంలోని శ్రీ నాగులమ్మ ఆలయానికి ఆదివారం భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారికి పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. బాడిశ వారి ఇలవేల్పు అయిన నాగులమ్మ ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ మేనేజింగ్ ట్రస్టీ, ఆలయ ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామిజీ (దేవర బాల ), ఆలయ పూజారి బాడిశ నాగరమేష్ ల ఆధ్వర్యంలో తగిన ఏర్పాట్లను చేశారు.

## సివిల్స్‌కి ఎంపికైన అభ్యర్థులకు సింగరేణి చేయూత

### -ప్రజా భవన్‌లో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా చెక్కుల పంపిణీ

### -హర్షం వ్యక్తం చేసిన సివిల్స్ అభ్యర్థులు




**భూపాలపల్లి,జనవరి 5 (నినాదం న్యూస్):** నూతనంగా సివిల్స్ ఇంటర్వ్యూలకు ఎంపికైన అభ్యర్థులకు సింగరేణి యాజమాన్యం తన చేయూతను అందించింది. హైదరాబాద్ ప్రజాభవన్ లో రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం కార్యక్రమం ద్వారా సింగరేణి ఆధ్వర్యంలో యుపిఎస్సి సివిల్స్ ఇంటర్వ్యూకు ఎంపికైన 20మంది అభ్యర్థులకు రూ.లక్ష చొప్పున సాయం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, పలువురు ఎమ్మెల్యేలు, ప్రభుత్వం సీఎస్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ.. అత్యంత వెనుకబడిన బీహార్ రాష్ట్రం నుండి అనేకమంది సివిల్స్ కు ఎంపిక అవుతున్నారని, ఇక్కడ కూడా అలాంటి సహకారం అందించాలని ఆలోచనతోనే ప్రజా ప్రభుత్వం సివిల్ అభ్యర్థులకు సాయం చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 55 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలను ఇచ్చినట్లు ఈ సందర్భంగా గుర్తు చేశారు. తమ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చే ప్రయత్నం చేస్తుంటే, కోర్టులో కేసులు వేస్తూ విపక్షాలు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాయని సీఎం అసహనం వ్యక్తం చేశారు. సివిల్ అభ్యర్థులకు తాము చేసేది ఆర్థిక సాయం కాదని, ప్రభుత్వం వారికి అందిస్తున్న ప్రోత్సాహంగా భావించాలని సీఎం సూచించారు. కష్టంతో పాటు కమిట్మెంట్ ఉంటేనే, తప్పక విజయం వరిస్తుందని సీఎం అన్నారు. సివిల్స్ ఇంటర్వ్యూ కి వెళ్లే ప్రతి ఒక్కరూ(20 మంది) సెలెక్ట్ అవ్వాలని సీఎం ఆకాక్షించారు.

## రాష్ట్ర స్థాయి కరాటే ఛాంపియన్స్ పోటీలో ప్రతిభ కనబరిచిన రేసు యువనీత్ రెడ్డి



**డోర్నకల్ /మరిపెడ జనవరి 05(నినాదం న్యూస్ ):** కర్ణాటక రాష్ట్రంలోని పుత్తూరు జిల్లాలో జరిగిన నేషనల్ బుడోకన్ 42వ కరాటే పోటీలో మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రం నివాసి ఆర్ఎస్ ప్లాజా రేసు సునీత సత్తిరెడ్డి దంపతుల కుమారుడు రేసు యువనీత్ రెడ్డి ఖమ్మం ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థి హైదరాబాద్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ లో సిల్వర్ మెడల్ సాధించగా,కర్ణాటక కట కేటగిరిలో మొదటి ప్రైజ్ ని అందుకున్నారు.రాష్ట్ర స్థాయిలో కరాటే పోటీల్లో రాణించడంతో రేసు యువనీత్ రెడ్డి ని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ రవీందర్ రెడ్డి ఎంతో అభినందించారు.భవిష్యత్తులో కరాటే పోటీలో జాతీయస్థాయిలో పాల్గొని మరిన్ని మెడల్స్ ను అందుకుని ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలన్నారు.

## బెల్లం టీ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కంచరకుంట్ల రాంరెడ్డి, పాక చిరంజీవి



**చౌటుప్పల్ జనవరి 5 (నినాదం న్యూస్ ) :** చౌటుప్పల్ మున్సిపల్ స్థానిక భాస్కర్ థియేటర్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన బెల్లం టీ షాప్ ను మునుగోడు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కంచరకుంట్ల రాంరెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాక చిరంజీవి ల చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.అనంతరం బెల్లం టీ నిర్వాహకులు ఏడవేలి స్వామికి శాలువా కప్పి సన్మానం చేశారు.ఈ సందర్బంగా రాంరెడ్డి, చిరంజీవి లు మాట్లాడుతూ యువత ఉద్యోగాల మీదనే ఆధార పడకుండా స్వశక్తి తో వ్యాపారాలు ప్రారంభించి అభివృద్ధి చెందాలని సూచించారు. బెల్లం టీ షాప్ నిర్వాహకులు ఏడవెల్లి స్వామి మాట్లాడుతూ సాధారణంగా టీ అంటే చెక్కర తో తయారు చేస్తారు. కానీ బెల్లం టీ తాగితే ఆరోగ్యం చాలా బాగుటుందని. బెల్లం టీ మనుషులు ఆరోగ్యం గా ఉండడానికి దోహద పడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఏడవెల్లి హరీష్,పిల్ల మల్లేష్,బొమ్మిరెడ్డి సంజీవరెడ్డి,ఎర్ర సాని శేఖర్,శివ, శివకృష్ణ,శామల లింగస్వామి,చింతల శ్రీశాంత్, వాకుడోతూ శ్రీకాంత్ నాయక్,బోయ లింగస్వామి,షబ్బీర్,రామచంద్రం పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం


### -కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



**కోదాడ, జనవరి 5(నినాదం న్యూస్):** నిరుపేదలకు అండగా, మహిళా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. ఆదివారం కోదాడ పట్టణ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆమె పంపిణీ చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా కళ్యాణ లక్ష్మి చెక్కులు 123 చెక్కులకు గాను కోటి 23 లక్షల 14 వేల 268 రూపాయలు మంజూరైనట్లుగా తెలిపారు. అనంతగిరి మండలంలో 22 మునగాల మండలంలో 23 చిలుకూరు మండలంలో 11 కోదాడ పట్టణం రూరల్ మండలాలకు కలిపి 32 నడిగుడెం మండలం 29 చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా మంజూరైన 291 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సైతం పంపిణీ చేశారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని కుల, మతాలకు అతీతంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.ప్రతి ఇంటికి కుటుంబ భారాన్ని మోసే ఇంటి పెద్దగా బాధ్యతలు నిర్వహిస్తున్నామని ఆమె అన్నారు గత ప్రభుత్వాల మాదిరిగా అరచేతిలో స్వర్గాన్ని చూపే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం హామీలకు పరిమితం కాలేదని గుర్తు చేశారు.ప్రతి కుటుంబ పేదరిక సమస్యను ఆదుకోవడానికి పార్టీ ప్రాధాన్యత నిస్తుందని తెలిపారు. ఆర్డీవో సూర్యనారాయణ కోదాడ తహసిల్దార్ వాజిద్ అలీ, నడిగూడెం తాసిల్దార్ రామకృష్ణారెడ్డి,అనంతగిరి డిప్యూటీ తహసిల్దార్ పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందుల్లో మున్సిపాల్టీలు..?

- పట్టణ ప్రగతి నిధులు రాక 20 నెలలు ?
- పెండింగ్లో కాంట్రాక్టర్ల బిల్లులు? ఆదాయం తక్కువ- ఖర్చు ఎక్కువ
- మున్సిపాల్టీటీ ఆదాయం ప్రభుత్వ ఖాతాలో జమ




**కోదాడ,జనవరి 5(నినాదం న్యూస్):** రాష్ట్రంలోని మున్సిపాల్టీటీలు తీవ్ర ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నాయి. సిబ్బందికి జీతాలు కూడా ఇవ్వలేని స్థితికి చేరుకున్నాయి. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అనాలోచిత నిర్ణయం వల్ల. మున్సిపాల్టీల ఆదాయం ప్రభుత్వ ఖాతాలో జమ అవుతుండటంతో స్థానికంగా జీతాలు చెల్లించలేని దుస్థితి ఏర్పడింది. అదేవిధంగా అభివృద్ధి కుంటుపడింది. 2019 తర్వాత మున్సిపాల్టీలకు రావాల్సిన స్టాంప్ డ్యూటీని ప్రభుత్వ ఖాతాలో వేసుకుంటోంది. అదేవిధంగా జీఎస్టీ వచ్చాక నిధులు తగ్గాయి. దీంతో మున్సిపాల్టీలకు నేరుగా వచ్చే ఆదాయం ప్రభుత్వ ఖాతాలో జమయ్యాక... విడుదల చేసే విధానం వచ్చింది. వాటి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ఉన్న మున్సిపాల్టీల సంఖ్య కంటే అదనంగా మేజర్ గ్రామ పంచాయతీలను మున్సిపాల్టీలుగా చేశారు. అదేవిధంగా పలు గ్రామాలను మున్సిపాల్టీలలో విలీనం చేశారు. పట్టణ ప్రగతి కింద నిధులు మంజూరు చేసేవారు.. అవి కొన్ని నెలలుగా నిలిచిపోయాయి... అభివృద్ధి కుంటుపడింది.

**నిధులు ఇలా...**

కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే 14వ, 15వ ఆర్థిక సంఘం గ్రాంట్లను పట్టణ ప్రగతి గ్రాంట్లతో కలిపి ఫిబ్రవరి 2020నుంచి మున్సిపాల్టీలకు నెలవారీ గ్రాంట్ కింద నిధులు మంజూరు చేస్తూ వచ్చింది. ఈ నిధుల నుంచి డంపింగ్ యార్డు, పబ్లిక్ మరుగుదొడ్లు, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం, షాపింగ్ కాంప్లెక్స్ లు, ఫుట్పాత్లు నీటి సరఫరా లైన్లు, పచ్చదనం పెంపు, శ్మశాన వాటికలు తదితర మౌలిక వసతులు చేపట్టారు. పై పనులు పూర్తి కాగానే జిల్లా కలెక్టర్, ఆడిషనల్ కలెక్టర్ల అనుమతితో మున్సిపాల్టీలలో రోడ్లు, డ్రైన్లు, కల్వర్టులు కరెంట్ బిల్లులు, సిబ్బంది జీతభత్యాలు, ఇతర పనులు చేసుకునే అవకాశం ఉండేది. ఇదే విషయమై పురపాలక సంచాలకులుగా గతంలో పనిచేసి రిటైర్మెంటైన ఎన్.సత్యనారాయణ రివ్యూ సమావేశంలో చెప్పారు. దీంతో పలు మున్సిపాల్టీలలో వచ్చిన ఆదాయంతోపాటు రాబోవు ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులు పెద్దఎత్తున పనులు చేయించారు. కానీ 20 నెలల నుంచి మున్సిపాలిటీలకు పట్టణ ప్రగతి నిధులు మంజూరు కాకపోవడంతో రూ. లక్షల్లో కాంట్రాక్టర్ల బిల్లులు పెండింగ్లో ఉన్నాయి. కొన్ని మున్సిపాల్టీలలో కరెంట్ బిల్లులు, వీధి దీపాలు మెయింటనెన్స్ చేసే ఈఈఎస్ఎల్ పేమెంట్లు, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ సిబ్బంది జీతాల చెల్లింపులు. నిలిచిపోయాయి. పీఎఫ్, ఈఎస్ఐ కూడా చెల్లించిన పరిస్థితి నెలకొంది.

**నాణ్యత లేని పనులు.. అభివృద్ధి పనులు.**

పట్టణాల్లో వివిధ నిధుల ద్వారా చేపట్టే సీసీ, బీటీ రోడ్లు, మురికి కాలువలు, కల్వర్టుల నిర్మాణంలో నాణ్యత లోపించి వేసిన రోడ్లు ఒకటి రెండేండ్లలోపే గుంతల మయంగా మారి కంకరతేలుతున్నాయి. ఇంజినీరింగ్ అధికారులు పర్సంటేజీలపై చూపుతున్న శ్రద్ద పనుల నాణ్యతలో చూపడం లేదనే విమర్శలు ప్రతి మున్సిపాలిటీలోనూ వినిపిస్తున్నాయి.మున్సిపాల్టీల ప్రధాన ఆదాయం,ఇంటి పన్ను, సల్లాబిల్లులు వసూలు, ఇంటి నెంబర్ జారీలో రెవెన్యూ అధికారుల చేతివాటంతో ఇంటి పన్ను తక్కువ వేసి ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్న పరిస్థితి నెలకొంది. ఆన్లైన్లో ఆశించిన అన్ని గృహాలను నమోదు చేయకుండా ట్యాక్సును వసూలు చేసి తమ జేబులలో వేసుకుంటున్నారన్న ఆరోపణలొస్తున్నాయి. రాష్ట్రంలోని చాలా మున్సిపాల్టీలలో అకౌంట్స్ విభాగంలో చైర్మెన్, కమిషనర్ల ఒత్తిళ్లతో ఫైల్స్ లేకున్నా చెక్కులు డ్రా చేసుకుంటున్నారు. ఇవన్నీ అడిట్ లో కనిపించకుండా మ్యారేజ్ చేస్తూ ఆదాయానికి గండికొడుతున్నారు.

**మున్సిపాలిటీ ఆదాయం ఏటుపోతున్నది ?**

2018 వరకు కూడా మున్సిపాల్టీలకు ఇంటి పన్నులు, నల్లా బిల్లులు, స్టాంపు , డ్యూటీ (రిజిస్ట్రేషన్పై పన్ను) ఎంక్రోచ్ మెంట్ పన్ను ఎంటర్టైన్మెంట్ పన్ను వాల్యూయేషన్ నేషన్, బర్త్, డెత్ సర్టిఫికెట్స్ జారీ ఫీజు, ఓనర్షిప్ సర్టిఫికెట్స్ జారీ ఫీజులు, భవన నిర్మాణం అనుమతి ఫీజులు, లేఅవుట్ ఫీజులు, మడిగెల అద్దెలు, ఖాళీ స్థలాలపై పన్ను విధించి మున్సిపల్ సాధారణ నిధుల కింద ఆదాయం సమకూర్చుకునే వారు. ఈ నిధులకు సరిపడా సిబ్బందిని నియమించుకొని వారికి జీతభత్యాలు, పారిశుధ్య నిర్వహణ మెయింటనెన్స్, మౌలిక వసతులు, పండుగలు, ప్రభుత్వ కార్యక్రమాలను నిర్వహించే వారు. కానీ 2019 నుంచి మున్సిపాల్టీలకు రావాల్సిన స్టాంపు డ్యూటీని ప్రభుత్వం ఇవ్వకుండా నేరుగా ప్రభుత్వ అకౌంట్ జమ చేసుకుంటోంది. అదేవిధంగా వాణిజ్య పన్నుల శాఖ నుంచి రావాల్సిన ఆదాయం జీఎస్టి వచ్చాక మున్సిపాల్టీలకు రూపాయి కూడా రావడం లేదు. 2019లో రూపొందించిన కొత్త చట్టం వల్ల మున్సిపాల్టీ నుంచి ఎలాంటి ధృవీకరణ పత్రాలు జారీ కావడం లేదు. బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్లు నేరుగా మీసేవ అకౌంట్ల ద్వారా ప్రభుత్వ అకౌంట్ లో జమ అవుతున్నాయి. నేటికీ కొన్ని మున్సిపాల్టీల నుంచి భవన నిర్మాణాలు ఎన్ని ఇచ్చారు? ఎంత ఆదాయం మున్సిపాల్టీలకు పేమెంట్ చేశారన్న దానికి లెక్కాపత్రం లేని పరిస్థితి. పట్టణాలలో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. అధికారుల అలసత్వం, సరిపడా సిబ్బంది లేకపోవడం ఇబ్బందులకు దారి తీస్తోంది. ఇందులోనే ఉన్న సిబ్బంది తోనే ప్రజాప్రతినిధులు, అధికారులకు సంబంధించిన వసులు చేయిస్తున్నారు.

## రైతు భరోసా పథకంలో మాట మార్చిన సీఎం రేవంత్ రెడ్డి



**నర్సంపేట, జనవరి 5(నినాదం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీఇచ్చిన రైతు భరోసా మాట మార్చిందని బి ఆర్ఎస్ పార్టీ నర్సంపేట మండలం అధ్యక్షుడు నామాల సత్యనారాయణ అన్నారు. మండల కమిటీ సమావేశం ఆదివారం పార్టీ కార్యాలయం లో జరిగింది. ఈ సందర్భంగా సత్య నారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో భాగంగా ప్రతీ ఎకరాకు రైతు భరోసా పథకం ద్వారా సంవత్సరానికి 15 వెలు ఇస్తాం అని చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిందన్నారు. ఎకరాకు 12 వెలు ఇస్తాం అని రైతులను మోసం చేస్తుంది అని విమర్శించారు.అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తరువాత రైతులకు రెండు సీజన్లు రైతుభరోసా ఇవ్వలేదని అట్టి పాత రైతుభరోసా రూపాయలు ఎకరాకు 15 వెలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.రైతులకు రుణ మాఫీ 40 వేల కోట్లు చెల్లించ వలసి ఉండగా కేవలం 20 వేళ కోట్లు మాఫీ చేసి సగం మంది రైతులకు రుణ మాఫీ చేయకుండా మోసం చేస్తుందన్నారు..కౌలురైతులకు రైతుభరోసా ద్వారా ఎకరకు రూపాయలు 15 వెలు ఇస్తాం అని చెప్పి ఇప్పుడూ వారి గురించి ఏమి మాట్లాడటం లేదని విమర్శించారు.రైతులకు తప్పుడు హామీలు ఇచ్చి,ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే అన్ని పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహరములు,మోతే జై పాల్ రెడ్డి,కొమల్ల గోపాల్ రెడ్డి,మోతే పద్మనాభ రెడ్డి,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మంచిక నర్సయ్య,మోటూరి రవి,కోడారి రవి,భూక్యా వీరన్న,కడారి కుమారస్వామి, కట్ల సుదర్శన్ రెడ్డి తల్లపెల్లి రాంప్రసాద్ కందుల రాజీ రెడ్డి,అల్లి రవి,పత్రీ కుమారస్వామి,చుండు ప్రశాంత్,తుత్తూరు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ లెక్చరర్స్ క్యాలెండర్ ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి



**నర్సంపేట, జనవరి4(నినాదం న్యూస్):** పాలిటెక్నిక్ లెక్చర్ అసోసియేషన్ అధ్యక్షులు(పిఎల్ ఏ ) అజ్మీర శ్రీనివాస్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పాలిటెక్నిక్ కళాశాలను నర్సంపేటకు మంజూరు చేయాలని ఆదివారం వినతి పత్రాన్ని అందజేశారు.అనంతరం పాలిటెక్నిక్ లెక్చరర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ నర్సంపేట చుట్టుపక్కల ప్రాంతంలోని యువతకు సాంకేతిక విద్య అందుబాటులోకి తెచ్చే లక్ష్యాన్ని ఎమ్మెల్యే దొంతి కి వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడుతూ పాలిటెక్నిక్ అసోసియేషన్ యొక్క చొరవను అభినందించి, పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. పోలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుతో ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థ బలోపేతంలో సాంకేతిక విద్య ప్రాధాన్యతను గుర్తిస్తామన్నారు.నర్సంపేటలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల స్థాపన నైపుణ్య అభివృద్ధి, ఉద్యోగ అవకాశాల పెంపు, ప్రాంతీయ సామాజిక ఆర్థిక అభివృద్ధికి ప్రధాన పాత్ర తప్పక పోషిస్తుందని మాధవరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తి కిరణ్ గౌడ్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు మెరురు సాంబయ్య, పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి జన్ను మురళీ, తదితరులు పాల్గొన్నారు.

## రబీ ఆయకట్టుకు సాగు నీరును విడుదల చేసినఎమ్మెల్యే



**నర్సంపేట, జనవరి 5(నినాదం న్యూస్):** పాఖాల ఆయకట్టు రైతులకు రబీ సాగుకు పూర్తి ఆయకట్టు వరకు నీరు అందిస్తామని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఆదివారం ఖానాపురం మండలంలోని పాకాల చెరువు కింద రబీ (యాసంగి )సాగుకు తూముల నుండి నీటిని ఎమ్మెల్యే దొంతి విడుదల చేశారు.మొదట కట్టపై నున్న మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా మాధవరెడ్డి మాట్లాడుతూ పాకాల చెరువు కింద చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తామన్నారు. దేవాదుల పైప్ లైన్ తో దాదాపు 90 రోజుల పాటు మోటార్ల తో నీటిని పోయించాలనే సంకల్పంతో 10 రోజుల నుండి నీటిని సరఫరా చేస్తున్నామన్నారు. 220 కోట్లతో పాకాల చెరువు కాలువలు శాశ్వత నిర్మాణం పనుల కోసం ప్రతి పాదనలు పంపించడం జరిగిందన్నారు. మరమ్మత్తు పనులు ప్రభుత్వం మంజూరు చేయగానే చేస్తామని పేర్కొన్నారు. వచ్చే సీజన్ వరకు పనులను ప్రారంభించడం జరుగుతుందన్నారు. వర్షా కాలం తో పాటు తుఫాన్ ప్రభావం వల్ల ఇబ్బంది కలుగని తక్కువ రోజుల పంట గల విత్తనాల పంటల సాగును రైతులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా పేరిట కాంగ్రెస్ పార్టీ మోసం పోస్టర్ విడుదల



**నర్సంపేట, జనవరి 5(నినాదం న్యూస్):** కాంగ్రెస్ రైతు భరోసా పేరిట చేసిన మోసానికి సంబందించిన పోస్టర్ ను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదివారం విడుదల చేశారు, ఈ సందర్బంగా పెద్ది మాట్లాడుతూ నిన్నటి కేబినెట్ నిర్ణయం రైతులను మోసం చేసినట్లు భావిస్తున్నామన్నారు.వరంగల్ వేదికగా రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఖర్గే రైతులకు అనేక పథకాలు అమలు చేస్తామని హామీలు ఇచ్చారన్నారు.సీఎం రేవంత్ రెడ్డి సిగ్గు.. నైతిక విలువలు ఉంటే వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టినట్టు రూ. 15 వేలు ఇస్తానని 70 లక్షల మందిని మోసం చేసేలా రేవంత్ మాట్లాడాదన్నారు.6 వేలు ఒక పంట చొప్పున ఏటా 12 వేలు ఇస్తామనడం పచ్చి మోసమన్నారు.బోనస్ విషయం బోగస్ చేశారని,రైతుల నుంచి 30 శాతం మాత్రమే ధాన్యం కొనుగోలు చేశారని వివరించారు.రైతు రుణమాఫీ పూర్తి కాలేదని,నాలుగవ విడత రుణమాఫీ బటన్ నొక్కినా ఇంకా అమలు కాలేదని పేర్కొన్నారు.ఒక్క నెక్కొండ మండలంలోనే 600 మంది రైతులు ఎదురు చూస్తున్నారన్నారు.రైతులు కాంగ్రెస్ పై తిరుబాటుకు సిద్ధంగా ఉన్నారని,సీఎం రేవంత్ రెడ్డి నిస్సిగ్గుగా కేబినెట్ వేదికగా రైతులకు ఎగనామం పెడుతున్నారని ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీ అన్ని మోసాలే చేస్తోందని, రైతు భరోసా గురించి మాట్లాడేందుకు మంత్రులే మొహం చాటేశారన్నారు. రైతులు క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు పడుతున్నారని,యూరియా, డీఏపీ కొరత ఉందన్నారు.రైతులను మోసం చేసిన రేవంత్ రెడ్డిపైన సెక్షన్ 420 (ప్రస్తుతం బిఎన్ఎస్ ఎస్ 318 సెక్షన్ ) రేవంత్ రెడ్డి పై చీటింగ్ కేసు పెట్టాలని పెద్ది డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి మీద రైతుల తిరుగుబాటు వరంగల్ నుంచే ఉంటుందని,రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు గ్రామాల్లో తిరగలేరని హెచ్చరించారు.

## నగరాలకు ధీటుగా కోదాడ అభివృద్ధి

### -వ్యాయామానికి ,మానసిక ఉల్లాసానికి స్విమ్మింగ్ పూల్స్

### -ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



**కోదాడ, జనవరి 5 (నినాదం న్యూస్):** నగరాలకు ధీటుగా కోదాడ పట్టణం అన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందడం అభినందనీయమని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని అనంతగిరి రోడ్ లో రంగన్న గుడి వెనుక కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు యజాసుద్దీన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రాయల్ స్విమ్మింగ్ పూల్ ను ఆమె ప్రారంభించి మాట్లాడారు కోదాడలో అత్యధిక సదుపాయాలతో స్విమ్మింగ్ పూల్ ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. స్విమ్మింగ్ తో శారీరక వ్యాయామం మానసిక ఉల్లాసం కలుగుతాయి అన్నారు దీర్ఘకాలిక వ్యాధులు ఊబకాయం తగ్గేందుకు స్విమ్మింగ్ దివ్య ఔషధం అన్నారు వీటితోపాటు ఆత్మరక్షణకు ఈత ఎంతో దోహదపడుతుందన్నారు. నిర్వాహకులు నాణ్యమైన సేవలు అందించి స్విమ్మింగ్ పూల్ ను అభివృద్ధి చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో టి పి సి సి డెల్గేట్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు మున్సిపల్ వైస్ చైర్మన్ కందులకోటేశ్వరరావు, బాగ్దాద్ ఈదుల కృష్ణయ్య చింతలపాటి శ్రీనివాసరావు, మహమ్మద్ అబ్దుల్ అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలకు ఆకర్శితులయి పార్టీలో చేరికలు

### -దుదియా తండా నుంచి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు



**కోదాడ, జనవరి 5 (నినాదం న్యూస్):** సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి కార్యకర్తలు, నాయకులు చేరుతున్నారని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. చిలుకూరు మండలం దుదియా తండా గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీకి చెందిన 100 కుటుంబాలు ఆదివారం దుదియా తండా కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గుగులోతు రవి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సమక్షంలో పార్టీలోకి చేరారు. పట్టణ క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ చెరికలకు పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే ప్రతి ఒక్కరిని సాధరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు లావూరి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ గుగులోతు నాగేశ్వరరావు, భూక్య సత్రం, గుగులోతు నాగేశ్వరరావు గుగులోతు రాములు భానోత్ బాలు బోడలింగా తోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు బాదావత్ శ్రీనివాస్, ఉపేందర్, రామ్ సింగ్ ,నరేందర్, శివ ,బాలు, మోతిలాల్ ,వీరభద్రం తదితరులు ఉన్నారు.

## కబడ్డీ అసోసియేషన్ కమిటీల ఎన్నిక

**కోదాడ/అనంతగిరి, జనవరి 5 (నినాదం న్యూస్):** అనంతగిరి మండల కబడ్డీ అసోసియేషన్ హడహక్ కమిటీల ఎన్నికను ఈ నెల 10వ తేదీన ఆయా మండల కేంద్రాల్లో జిల్లా కబడ్డీ అసోసియేషన్ హడహక్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు కమిటీ జిల్లా చైర్మన్, కన్వీనర్ భూలోకరావు, కర్తయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్హత కలిగిన కబడ్డీ క్రీడాకారులు ఈ ఎన్నికలో పాల్గొని నూతన కమిటీలను ఎన్ను కోవాలని కోరారు.

# మిషన్ భగీరథతో చెరువులకు పునరుజ్జీవనం చేసిన ఘనత బీఆర్ఎస్‌దే..







**• ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, జనవరి 5 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 - జీడిమెట్ల డివిజన్‌లో 40 లక్షల రూపాయలతో చేపట్టిన "అల్లం చెరువు" సుందరీకరణ పనులను కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అవిభక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత పాలకుల హయాంలో అడుగడుగునా వివక్షకు గురైన తెలంగాణ రైతాంగాన్ని ఆదుకునేందుకు మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పూడికతీతను చేపట్టి తెలంగాణ రాష్ట్రంలోని చెరువులను పునరుజ్జీవనం అందించిన ఘనత టిఆర్ఎస్ అధినేత కెసిఆర్ కే దక్కుతుందన్నారు. మిషన్ కాకతీయ లో భాగంగానే అల్లం చెరువును సుందరీకరణ చేపట్టామని, నేటి యాంత్రిక జీవనంలో గజిబిజీగా గడిపే సమీప కాలనీవాసులకు ఆహ్లాదకర వాతావరణాన్ని అందించేందుకు ఈ చెరువును సుందరీకరణ చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, వార్డు సభ్యురాలు పద్మ, కాలే నాగేష్, సమ్మయ్య నేత, నరేందర్ రెడ్డి, అనిల్, కాలే గణేష్, బాల మల్లేష్, విజయ్ హరీష్, పులి మహేష్, సమీప కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే, కుంగ్‌ఫూ పోటీలలో జాతీయస్థాయిలో గుర్తింపు సాధించాలి

**• కొలను హనుమంత రెడ్డి**







**కుత్బుల్లాపూర్, జనవరి 5 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్130 డివిజన్ వాసులు శ్రీనివాస్, మహబూబ్, శంకర్ మాస్టర్స్ అద్వార్యంలో నిర్వహించిన అల్ ఇండియా మోడోతోవ నేషనల్ లెవెల్ కుంగ్ ఫు కరాటే పోటీలలో పాల్గొని విజేతలుగా నిలిచిన వారికి షీల్డ్ లు మెడల్స్ అందజేసే కార్యక్రమానికి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ స్వీయ రక్షణకు, ఆత్మ రక్షణకు కరాటే, కుంగ్ ఫ్యూ విద్య ఎంతో అవసరమన్నారు. ఈ విద్యలో రాణించుటకు కావలసిన శిక్షణను పొంది జాతీయ అంతర్జాతీయ స్థాయి పోటీలలో విజేతలుగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 130 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోమన్నా గారి శ్రీధర్ రెడ్డి, హరికిరణ్, కరణ్, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, పాద్మ రావు తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనలో కుత్బుల్లాపూర్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం

**• ఎమ్మెల్యే కెపి. వివేకానంద్**


**కుత్బుల్లాపూర్, జనవరి 5 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన 125 - గాజులరామారం డివిజన్ వీనస్ రాక్స్, 129 - సూరారం డివిజన్ విశ్వకర్మ కాలనీ, 132 - జీడిమెట్ల డివిజన్ బిహెచ్‌ఈఎల్ విస్టా కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌ను కలిసి ఆయా కాలనీలలో సీసీ రోడ్డు పనులపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో దాదాపు 6000 కోట్ల రూపాయల నిధులతో కుత్బుల్లాపూర్ నియోజక వర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామని, రానున్న రోజుల్లో కూడా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇంకా ఏమైనా అభివృద్ధి పనులు మిగిలిపోయి ఉంటే అభివృద్ధి పనులు పూర్తిచేసి నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో వీనస్ రాక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు విసి.వేమారెడ్డి, జనరల్



సెక్రెటరీ మురళీధర్ రెడ్డి, ట్రెజరర్ అరవింద్, విశ్వకర్మ కాలనీ వాసులు, బిహెచ్ఎల్ విస్టా రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మంజునాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వంశీకృష్ణ, కోశాధికారి బి.అమరేందర్ ఆయా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సాయి సంకల్ప్ కాలనీలో మౌలిక వసతులు కల్పించండి

**• ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన కాలనీవాసులు**



**కుత్బుల్లాపూర్, జనవరి 5 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీ రెండవ వార్డులోని "సాయి సంకల్ప్ వెల్ఫేర్ అసోసియేషన్" సభ్యులు కౌన్సిలర్ గోపాల్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. సాయి సంకల్ప్ కాలనీలోని రోడ్డు నెంబర్ 6,7,8 వీధులల్లో నిలిచిపోయిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులతో పాటు రోడ్ నెంబర్ 4 లో రోడ్డు మంజూరు అయినా ఇంకా పనిలో చేపట్టడం లేదని, వీధి దీపాలు లేకపోవడంతో దొంగల బెడద తీవ్రంగా ఉన్నదని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. గతంలో కాలనీలో కొన్ని కుటుంబాలు మాత్రమే ఉండేవని, ప్రస్తుతం 140 కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నాయని పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పెద్ద వాటర్ ట్యాంకును నిర్మించి నీటి సమస్యను తగ్గించాలని వినతి పత్రంలో కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని అన్ని డివిజన్లు, మున్సిపాలిటీలలో కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పరచామని, రానున్న రోజుల్లో కూడా నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధారా మహేష్, రాజు గౌడ్, చిరంజీవి, నాగులూరు ప్రవీణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లపోచమ్మ దేవాలయం కమిటీ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన నర్ల సురేష్



**అల్వాల్, జనవరి 5 (నినాదం న్యూస్):** మచ్చ బొల్లారంలోని నల్ల పోచమ్మ దేవాలయ కమిటీ వారి నూతన సంవత్సర క్యాలెండర్ ను సురేష్ సేవా సమితి అధ్యక్షుడు నార్ల సురేష్ ఆవిష్కరణ చేశారు. నార్ల సురేష్ సేవా సమితి వ్యవస్థాపక చైర్మన్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు నర్ల సురేష్ ముఖ్యఅతిథిగాహాజరై ఆంగ్ల నూతన సంవత్సర క్యాలెండర్ నా చేతుల మీదుగా ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు ఈ సందర్భంగా నర్ల సురేష్ మాట్లాడుతూ ప్రతి గల్లీలో ఒక గుడి ఉండాలి, మన జీవితం ఆధ్యాత్మిక తో, సేవ గుణంతో ధర్మమైన మార్గంలో పయనించాలి ఆ మార్గమే మన ఎదుగుదలకు దారి చూపుతోందన్నారు. మన సంపాదించిన డబ్బులో కొంతైనా దైవ కార్యక్రమాలకు సేవా కార్యక్రమాలకు ఉపయోగిస్తే ప్రజలందరూ సుఖశాంతులతో విరాజిల్లుతారు, యువతి యువకులను ఆధ్యాత్మిక మార్గంలో తీసుకెళుతున్న నల్ల పోచమ్మ దేవాలయం కమిటీ అధ్యక్షుడు కే జితేందర్ ముదిరాజ్,కు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో జితేందర్, రవి, దశరథ్, రవీందర్ రెడ్డి ,నాగేందర్ రెడ్డి, దుర్గేష్ వెంకటేష్, ప్రవీణ్ ,లాల్ అంజిరెడ్డి వంశీ దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఈ.పీ.ఎస్. పెన్షనర్ల జాతీయ పోరాట సమన్వయ సమితి సెమినార్‌ను జయప్రదం చేయండి

**• తెలంగాణ అల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్' అల్వాల్ ఏరియా కమిటీ సమావేశం విజ్ఞప్తి**

**అల్వాల్, జనవరి 5(నినాదం న్యూస్):** తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ టాప్రా ఆల్వాల్ ఏరియా కమిటీ సమావేశం ఆదివారం ఆల్వాల్‌లో జరిగింది. ఈ సమావేశానికి ఆల్వాల్ ఏరియా కమిటీ అధ్యక్షుడు నరసింహారావు అధ్యక్షత వహించారు.ప్రధాన కార్యదర్శి ఎస్. వై. కొండలరావు సమావేశానికి స్వాగతం పలికారు. పెన్షన్ అనేది ప్రభుత్వాలు విదిలించే బిక్ష కాదని, ఒక హక్కు అని నినదించి, పోరాటం చేసి, సుప్రీంకోర్టులో విజయ సాధించిన స్వర్గీయ డి. కే. నకారా చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. టాప్రా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు వి. చెన్నకేశవులు, ప్రధాన కార్యదర్శి టి. బాలగంగాధరరావు లు అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు చెన్నకేశవులు మాట్లాడుతూ టాప్రా సంస్థలో కేంద్ర, రాష్ట్ర, ఈ.పీ.ఎస్., కోల్ మైన్స్ పెన్షనర్లు సభ్యులుగా ఉంటారని, ప్రస్తుతం ఈ. పీ. ఎస్. పెన్షనర్లు అతి తక్కువ పెన్షన్ తో చాలా ఇబ్బందులు పడుతున్నారని, వారి కనీస పెన్షన్ రు. 9000 చేయాలనే డిమాండ్ ఎంతోకాలంగా ఉందని, కానీ కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ నేపథ్యంలో ఈనెల 8వ తేదీన హైదరాబాదు లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ.పీ.ఎస్. పెన్షనర్ల జాతీయ పోరాట సమన్వయ సమితి సమావేశం జరుగుతోందని, ఈ సమావేశానికి సుమారు 10 రాష్ట్రాల నుంచి ప్రతినిధులు హాజరవుతున్నారని, కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరిని ఖండిస్తూ, కనీస పెన్షన్ రు. 9000 సాధించడానికి పోరాటాన్ని ఉధృతం



చేసే కార్యక్రమానికి రూపకల్పన చేస్తారని ఆయన అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బాలగంగాధరరావు మాట్లాడుతూ టాప్రా సంస్థ ఒక తల్లి వంటిదని, తన అందరి పిల్లలను ప్రేమగా చూస్తుందని, కష్టంలో ఉన్న సంతానం పట్ల మరింత జాగ్రత్తలు తీసుకుంటుందని, అలాగే టాప్రా ప్రస్తుతం ఈ.పీ.ఎస్.పెన్షనర్ల కోర్కెల సాధన కోసం కార్యక్రమాలు తీవ్రతరం చేస్తున్నదని, మిగతా పెన్షనర్లు కూడా సంఘీభావం ప్రకటించాలని ఆయన కోరారు. జనవరి 8 నాటి జాతీయ సమన్వయ సమావేశానికి అందరూ మద్దతు ప్రకటించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశానికి మరో అతిధిగా విచ్చేసిన టాప్రా మల్కాజిగిరి ఏరియా కమిటీ కార్యదర్శి జి. ఆర్. విజయ్ కుమార్ మాట్లాడుతూ పెన్షనర్లు అందరూ సంఘటితం అయితేనే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల కుట్రలను ఎదుర్కోవచ్చని అన్నారు. అనంతరం సమావేశంలో టాప్రా ముద్రించిన కాలమానిని, డైరీలను ఆవిష్కరించారు. ఆల్వాల్ ఏరియా కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు నరసింహారావు, కొండలరావులు, సాన సురేందర్ మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా శాఖలు ఇచ్చే సూచనలు పాటిస్తూ, అన్నీ కార్యక్రమాల్లో పాలుపంచుకుంటూ పెన్షనర్ల సంఘటిత శక్తికి సహక రిస్తామని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు,ప్రభాకర్ తదితరులు మాట్లాడారు. సాన రవీందర్ వందన సమర్పణ చేశారు.

## చిన్న జట్రంలో సంక్రాంతి సందర్భంగా క్రికెట్ పోటీలు

**• క్రికెట్ పోటీలను ప్రారంభించిన పేట కౌన్సిలర్ యు.మహేష్**






**నారాయణపేట జిల్లా ప్రతినిధి, జనవరి 5 (నినాదం న్యూస్):** నారాయణపేట మండలంలోని చిన్న జట్రం గ్రామంలో ఆదివారం రోజు సంక్రాంతి సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ ను చిన్న జట్రం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా నారాయణపేట మున్సిపాలిటీ 9 వ వార్డ్ కౌన్సిలర్ , అంబేద్కర్ జాతర జిల్లా అధ్యక్షులు యు.మహేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెరుగైన శారీరక, మానసిక ఆరోగ్యం నుంచి లాభదాయకమైన వృత్తిని సంపాదించే అవకాశం ఉందన్నారు. క్రీడలు ఆడడం వలన అనేక రకాల ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. శారీరక ఆరోగ్యం మాత్రమే కాదు క్రీడలు ఆడటం వలన మానసిక ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుందని, ఒత్తిడి తగ్గిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ నగేష్,తిమ్మయ్య,రాజు,నరేందర్, చంటి, అశోక్, అరుణ్,భరత్, వెంకీ తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## రైతు భరోసాతో కాంగ్రెస్ మరోసారి మోసం చేసింది

**• ఎన్నికల హామీ ప్రకారం రూ.15వేలు ఇవ్వాలి**



**కొడంగల్, జనవరి 5 (నినాదం న్యూస్):** రైతులకు రైతు భరోసా కింద ఏటా రూ"15వేలు అందిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది గడిచిన ఇవ్వకుండా ఇప్పటి వరకు మోసం చేసిందని తెలంగాణ ఉద్యమకారులు ఎర్రన్ పల్లి శ్రీనివాస్ ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాది లోనే తమ ఆరు గ్యారంటీ లను అమలు చేస్తామని ఎన్నికల ప్రచారంలో అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన పిదప ఫ్రీబస్సు తప్ప మరేది అమలుకు నోచుకోలేదనీ, రైతుభరోసా డబ్బులు ఏడాది గా ఏఒక్క రైతులకు ఇవ్వకుండా రైతులను దగా చేసిన ప్రభుత్వం మరోసారి రైతుభరోసా 12వేలు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొన్న ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రైతు పక్షపాతి గా చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ను మోసగించడం సరికాదని హితువు పలికారు.ఇప్పటికైనా రైతుభరోసా 15వేలు అందించాలని డిమాండ్ చేశారు.

## రోడ్డుపై దుమ్ముతో ప్రయాణికుల బేజారు



**కొడంగల్, జనవరి 5 (నినాదం న్యూస్):** రోడ్డు వెడల్పు పనుల్లో భాగంగా బొంరాస్ పేట్ మండలంలోని జాతీయ రహదారి163 తుంకిమెట్ల నుండి కోస్గి వెళ్ళేదిశగా నాందార్‌పూర్ గ్రామం వరకు రోడ్డు పనులు కొనసాగుతున్నాయి. ఈదారిగుండా నాందార్‌పూర్‌తో పాటు ఏర్పుమళ్ళ, ఈర్లపల్లి, హకీంపేట్, లగచర్ల తో పాటు అనేక తాండల ప్రజలు నిత్యం మండల కేంద్రమైన బొంరాస్ పేట్ కు వ్యక్తిగత పనుల నిమిత్తం వెళ్తుంటారు. రైతులు తమకు అవసరమైన వ్యవసాయ సామాగ్రి నిత్యవసర సరుకులు మొదలైనవి తేవడానికి తుంకిమెట్ల బొంరాస్ పేట్ లకు వెళ్తుంటరు. ఇదే దారిగుండా చాలా మంది కూలీ పనులు చేసుకోడానికి పరిగి వెళ్ళుంటారు.కొంతమంది కారు, తుఫాన్, టాటాసుమో వంటి వాహనాల లో హైదరాబాద్ కూడా వెళ్తుంటారు. ఎక్కువసంఖ్యలో వాహనాలు తిరుగు తుంటాయ. కొనసాగుతున్న రోడ్డు వెడల్పు పనుల కారణంగా విపరీతమైన దుమ్ము లేస్తుందనీ,రాకపోకలకు అంతరాయం కలుగుతుందనీ ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. పెద్దపెద్ద వాహనాలు వెళ్తున్నప్పుడు ఎక్కువమొత్తంలో దుమ్ము వస్తుందని, ఎదురుగా వస్తున్న వాహనాలు కనపడడం లేదని, ఒక్కోసారి యాక్సిడెంట్ జరిగే అవకాశాలు ఉన్నాయని నిత్యం వచ్చిపోయే ప్రయాణికులువాపోతున్నారు.

## భావితరాల భవిష్యత్ బడిలో ఉంది





**• కూన శ్రీశైలం గౌడ్**

**కుత్బుల్లాపూర్, జనవరి 5 (నినాదం న్యూస్)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం ఆదర్శనగర్ హోల్ కాలనీ ఐ - స్కూల్ ప్రారంభోత్సవంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్, కంటెస్టెంట్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ స్వామి వివేకానంద చెప్పినట్టు ప్రపంచంలోనే అత్యంత పదునైన ఆయుధం విద్య, భావితరాల భవిష్యత్తు బడిలోనే ఉన్నదని, ఈనాటి విద్యార్థులే రేపటి యువతరంగాలుగా ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ సాయి వంశీ గౌడ్, హెడ్మాస్టర్ జి.భావన, యువ నాయకులు బుచ్చిరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, గౌరీ, దయాకర్,



కృష్ణ, బాబు, శ్రీకాంత్ రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, గోపాల్, ఆంజనేయులు, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ తాత్కాలిక కమిటీ ఏర్పాటు



**కొడంగల్, జనవరి 5 (నినాదం న్యూస్):** ఎంఆర్‌పిఎస్ బొంరాస్ పేట్ మండల తాత్కాలిక కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆసంఘం జిల్లా కార్యదర్శి సుభాష్ మాదిగ అన్నారు. ఈసందర్భంగా బొంరాస్ పేట్ మండల కన్వీనర్ గా సి.విజయ్ కుమార్, కోకన్వీనర్ లుగా డి.లక్ష్మణ్, డి.జనార్దన్, కె.గోవర్ధన్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆసంఘం రాష్ట్ర నాయకులు ఆనంద్ మాదిగ చేతుల మీద నియామక పత్రం అందుకున్నారు.

## ఘనంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలు

### -నిరంతరం ప్రజాసేవకై పరితపించే నాయకుడు జీవన్ రెడ్డి

### -సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్, జనవరి 5 (నినాదం న్యూస్ ):** యాభై ఏళ్ల రాజకీయ జీవితం నిరంతరం ప్రజాసేవకే అంకితం చేసిన నాయకుడు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అని భవిష్యత్తులో ప్రభుత్వంలో కీలక బాధ్యతలు పొందాలని ప్రజా ప్రభుత్వానికి మరింత సేవలు అందించాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆకాంక్షించారు. ఆదివారం నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో సిటీ కాంగ్రెస్ కార్యాలయంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర మంత్రిగా పలుమార్లు ఎమ్మెల్యేగా ఎమ్మెల్సీగా ప్రజల మధ్యలోనే ఉండే నిరాడంబర నాయకుడు జీవన్ రెడ్డి అని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదువులు అధిరోహించాలని నరేందర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ష మల్లేశం,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,మామిడి సత్యనారాయణ రెడ్డి, వాడ వెంకట్ రెడ్డి,కుర్ర పోచయ్య,జీడి రమేష్, సలీమొద్దిన్,షబానా మహమ్మద్,ఊరడి లత,ముల్కల కవిత,అస్తపురం తిరుమల, అస్తపురం రమేష్,మూల జైపాల్,జ్యోతి రెడ్డి, మెరాజ్,షేహెన్షా,అఫ్రఫ్,అజ్మత్, మహమ్మద్ భారీ,ఇమామ్,రాజ్ కుమార్, నదీమ్,బషీర్,మాసుమ్ ఖాన్,బషీర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అనీయత విద్య బోధకుల సమావేశం

### -ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు



**కరీంనగర్, జనవరి 5 (నినాదం న్యూస్):** రాష్ట్రస్థాయి అనియత విద్యా బోధకుల సూపర్వైజర్ల సమావేశము నేడు కరీంనగర్ జిల్లాలో నందిని స్కూల్లో సమావేశం జరిగినది పట్టభద్రుల ఇండిపెండెంట్ ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు గారు మాట్లాడుతు రాష్ట్రంలో ఉన్నటువంటి అనియత విద్య బోధకుల సమస్యను శాసనమండలిలో లేవనెత్తి మొదటి గొంతుగా నేనే ఈ సమస్య పరిష్కారం కోసానికి కృషి చేస్తానని మాట ఇచ్చారు. ఇట్టి సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు కె సమిరెడ్డి గారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాసిర్ హమ్మద్ కార్యవర్గ సభ్యులు వి.సత్యనారాయణ,భాస్కరు ధర్మారావు జిల్లా అధ్యక్షులు అంజయ్య, యూసఫ్ ఖాన్ గారు వివిధ ప్రాజెక్టుల నుంచి ఇక్కడ సమావేశం జరిగింది ఈ సమావేశానికి చాలా అధిక సంఖ్యలో అనియాత విద్యా బోధకులు సూపర్వైజర్లు హాజరు కావడం జరిగింది 22సంవత్సరాల సమస్యను ఈరోజు దానిపై చర్చ చేయడం జరిగినది భవిష్యత్తు కార్యాచరణ ఆలోచన చేసి దీన్ని హైకోర్టు ద్వారా మన సమస్య పరిష్కారం చేసుకోవడం కోసం ఇక్కడ సమావేశమైనము నిర్వహించడం జరిగింది ఈ సమాసం వేషానికి సభ్యులందరూ ఏకగ్రీవంగా అంగీకరించి రాష్ట్ర నాయకత్వానికి పూర్తి మద్దతు తెలపడం జరిగింది.

## రాష్ట్ర స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్‌లో

## బంగారు పథకం సాధించిన కిషన్ రావు



**కరీంనగర్, జనవరి 5(నినాదం న్యూస్ ):** హైదరాబాదులోని గచ్చిబౌలి స్టేడియంలో. జరుగుతున్న నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ 11వ రాష్ట్రస్థాయి 5 కిలోమీటర్స్ రన్నింగ్ లో బంగారు పథకాన్ని ప్రథమ స్థానం సాధించిన వాకర్ ఇంటర్నేషనల్ జోనల్ చైర్మన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియం వాకర్ అసోసియేషన్ ముఖ్య సలహాదారు పెంచాల కిషన్ రావు కు శుభాకాంక్షలు అలాగే కిషన్ రావు ఫిజికల్ ఫిట్నెస్ కోచ్ నీలం లక్ష్మణ్ కు ధన్యవాదాలు కిషన్ రావు మాస్టర్ అథ్లెటిక్స్ లో ప్రథమ స్థానాన్ని పొంది బంగారు పథకాన్ని సాధించినందుకు డిస్టిక్ 303 ఇంటర్నేషనల్ డిప్యూటీ గవర్నర్ వాకర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గుడిపాటి రమణారెడ్డి కిషన్ రావుని అభినందించడం జరిగింది ముందు, ముందు ఇటువంటి ఎన్నో పథకాలు సాధించాలని అలాగే కరీంనగర్ జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియం వాకర్ అసోసియేషన్ తరపున శు భాకాంక్షలు తెలియజేసి అభినందించడం జరిగింది


## నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

### -టిఎన్జీవోల జిల్లా అధ్యక్షులు ఎంప్లాయిస్ జేఏసి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



**కరీంనగర్, జనవరి 5(నినాదం న్యూస్):** స్థానిక టీఎన్జీవోల సంఘ భవనంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా వ్యవసాయ శాఖ వారి నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా టిఎన్జీవోల జిల్లా అధ్యక్షులు ఎంప్లాయిస్ జేఏసి చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి సభ్యులందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో సంఘానికి సంఘ కార్యక్రమాలకు కట్టుబడి సంగటితంగా ఉండి ఉద్యోగుల సమస్యలపై పోరాడుతూ, సంఘానికి సంఘ సభ్యులకు చేయూతను అందిస్తూ, క్రమశిక్షణతో ఉండి అటు ఉద్యోగానికి ఇటు సంఘానికి జవాబుదారీగా పనిచేయాలని కోరడం జరిగింది.ఇది సర్వీస్ యూనియన్ అని ఎలాంటి లాభాబీక్ష లేకుండా సేవ చేసే వారి నాయకులవుతారని నాయకుడి కోసం ఎదురు చూడవలసిన అవసరం లేదని బాధ్యత తీసుకొని పని చేస్తే మనమే నాయకులవుతామని అన్నారు.అదేవిధంగా లూయిస్ బ్రెయిలీ వారి జన్మదిన సందర్భంగా బ్లైండ్ ఉద్యోగులకు సంబంధించిన కార్యక్రమములో పాల్గొని వారికి కూడా సహకారమందిస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో టిఎన్జీవోల సంఘం అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంగెం లక్ష్మణ్ రావు, కేంద్ర సంఘం నాయకులు రాగి శ్రీనివాస్, సర్దార్ హర్మీంధర్ సింగ్,కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి,సహధ్యక్షులు ఓంటేల రవీందర్ రెడ్డి,టౌన్ అధ్యక్షులు రాజేష్ భరద్వాజ్, వ్యవసాయ శాఖ అధ్యక్షుడు హరికృష్ణ, కార్యదర్శి లవ కుమార్, నాయకులు భూమయ్య, మల్క రాజేశ్వరరావు, బోనాల రవి, కరుణాకర్,షేక్ అంజద్, గాజుల రవి, శేషగిరి పూర్ణచందర్, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు శంకర్, అరుణ, విజయ్, బేగ్ బ్లైండ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గురు ప్రసాద్, సెక్రటరీ జి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఏలూరులో 303 వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రమాణ స్వీకారోత్సవం



**కరీంనగర్ బ్యూరో, జనవరి 05 (నినాదం న్యూస్) :** ఏలూరు లో జరిగిన 33వ వాకర్స్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ లో 2025 సమావేశం లో ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో 19 జిల్లాల , 303 డిస్ట్రిక్ట్ వాకర్స్ ఇంటర్నేషనల్ వరంగల్ ఏరియా – 3 లో ఎన్నికైన వారు ఎవిపి గా తడక కుమారస్వామి గౌడ్, గవర్నర్ గా కురాకుల భారతి, రీజియన్ కౌన్సిలర్ గా చింతం సారంగ పాణి, ఎలక్ట్ గవర్నర్ గా పుల్లూరి శ్రీనివాస్ గౌడ్, చీఫ్ కో ఆర్డినేటర్లుగా జంగ గోపాల్ రెడ్డి, దేశిని లక్ష్మీనారాయణ గౌడ్ లు ఎన్నికైనారు. ఈ సందర్భంగా ఎన్నికైన వారు 304 డిస్ట్రిక్ట్ కరీంనగర్ నూతన కేంద్రంగా ఏర్పాటు ప్రతిపాదన ఆమోదించ దానికి కృషి చేస్తామని, ఏరియా –3 వరంగల్ జోన్ లో 100 వాకర్స్ అసోసియేషన్ల అనుబంధం కలిగిన 303 డిస్ట్రిక్ట్ వాకర్స్ ఇంటర్నేషనల్ బలోపేతం చేయాలని వీటి ద్వారా ఆరోగ్యం – మహాభాగ్యం నడవండి – నడిపించండి అనే సందేశం ద్వారా ప్రపంచ వ్యాప్తంగా ఆరోగ్యవంత మైన సమాజాన్ని నిర్మించడం తద్వారా సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేస్తున్న జిల్లా కలెక్టర్

### -సివిల్ సప్లై మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్



**కరీంనగర్, జనవరి 5(నినాదం న్యూస్ ):** ప్రభుత్వ పాఠశాలలో బాగా చదువుకుంటున్న ముగ్గురు నలుగురు పిల్లలు మాత్రమే తీసుకొని ప్రైవేట్ స్కూల్స్ తీసుకుంటున్నాయి.నరేందర్ రెడ్డికి నిజంగానే చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వ స్కూల్ ను దత్తత తీసుకొని అదే పాఠశాలలో అందరు విద్యార్థులకు చదువు వచ్చేలా బోధించాలని ఓ ప్రైవేట్ హోటల్ లో ఏర్పాటు, చేసిన విలేకరుల సమావేశం లో అన్నారు. ఈ సందర్భంగా రవీందర్ సింగ్ మాట్లాడుతూ,ఒకరకంగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రైవేట్ పాఠశాలల ప్రచారానికి ఉపయోగపడుతుంది..అలా కాకుండా ప్రభుత్వ టీచర్లు బోధించి మంచి సామర్థ్యం తో ఉన్న పిల్లలను మాత్రమే తీసుకొని వాళ్లకు నామ మాత్రంగా ట్రైనింగ్ ఇచ్చి మేమే చెప్పామని ప్రైవేట్ పాఠశాలలో ప్రచారం చేసుకుంటున్నాయి. ప్రైవేట్ పాఠశాలల్లో అంత సామర్థ్యం ఉంటే ఆ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సంఖ్య ఎంత అందులో కనీస అభ్యర్థన సామర్థ్యాలు నా పిల్లలు ఎంతమంది బట్టి పెడుతున్న వాళ్ళు ఎంతమంది ఇటువంటి వివరాలను ఒకసారి పరిగణలోకి తీసుకుంటే సదరు పాఠశాల సత్తా ఏమిటో బయటకు తెలుస్తుంది.ప్రధానంగా అన్ని క్వాలిఫికేషన్ ఉండి బోధించే ప్రభుత్వ ఉపాధ్యాయుల కన్నా ప్రైవేటు ఉపాధ్యాయులు ఏ రకంగా మేలో చెప్పాలి.,స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీచర్ల బహిరంగ సభలో మాట్లాడుతూ, ప్రైవేట్ పాఠశాలల్లో సరైన క్వాలిఫికేషన్ లేని వాళ్ళు బోధిస్తున్నారని ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే అన్ని క్వాలిఫికేషన్ ఉన్న వాళ్ళు బోధిస్తున్నారని చెప్పారు..ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేసేందుకు జిల్లా కలెక్టర్ ప్రమీల సత్పతి డిఇఓ జనార్దన్ రావు ప్రోత్సహిస్తున్నారు.ప్రైవేట్ పాఠశాలలను ప్రోత్సహిస్తున్న కరీంనగర్ జిల్లా కలెక్టర్ డీఈవో.రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు పెద్దపీట వేస్తున్నామని చెప్పి ప్రైవేట్ పాఠశాలలను ప్రోత్సహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.కరీంనగర్ లో లోని ప్రైవేట్ ఆల్ ఫోర్స్ పాఠశాలలో జరిగిన ఓలంప్యాడ్ శిక్షణా తరగతులకు హాజరై ప్రైవేట్ శిక్షణ తరగతులను ప్రోత్సహించిన జిల్లా కలెక్టర ప్రమేల సత్పతి డీఈవో జనార్దన్ రావు.ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల అధినేత ప్రభుత్వం నా దగ్గరికి వస్తుందని కార్యక్రమ ఫోటోలను వాట్సప్ ద్వారా పబ్లిసిటీ. ఆల్ ఫోర్స్ కాలేజీ ఒలంపియాడ్ శిక్షణ తరగతులకు హాజరుకాని ప్రభుత్వ పాఠశాలలకు నోటీస్ జారీ చేసిన డిఈఓ జనార్దన్ రావు.ఒక ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న అభ్యర్థి విద్యాసంస్థల దగ్గరికి వెళ్లి జిల్లా కలెక్టర్ డి ఈ ఓ ప్రోగ్రాములు కండక్ట్ చేయడం తీవ్రంగా ఖండించిన పౌరసపరాల మాజీ చైర్మన్ రవీందర్ సింగ్. ఎమ్మెల్సీ ఎలక్షన్లో పోటీ చేస్తున్నాడని రాష్ట్రవ్యాప్తంగా పబ్లిసిటీ జరుగుతున్న అభ్యర్థి స్కూలుకు వెళ్లి కార్యక్రమాలు చేయడం ఏంటి. ప్రైవేట్ పాఠశా ప్రోత్సహిస్తున్న జిల్లా కలెక్టర్ డిఇఓ పై సీఎస్కు ఫిర్యాదు చేస్తామన్న రవీందర్ సింగ్.ఈ విలేకరుల సమావేశం లో గుంజపడుగు హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో ఘోర రోడ్డు ప్రమాదం

- ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు. ఒకరు మృతి, మరొకరికి గాయాలు
- మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎంకు తరలింపు






**జమ్మికుంట, జనవరి 5 (నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణ శివారులో ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరికి గాయాలైనట్లు స్థానికులు పోలీసులు తెలిపారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జమ్మికుంట మండలం పెద్దంపల్లి గ్రామానికి చెందిన దొడ్డ రాజయ్య అనే వ్యక్తితో పాటు పట్టణ పరిధిలోని దుర్గ కాలానికి చెందిన గుడికందుల సంపత్ అనే ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా వాహనాన్ని యూటర్న్ తీసుకునే క్రమంలో హుజురాబాద్ నుండి జమ్మికుంట కు వస్తున్న కారు అతివేగంగా ఢీకొనడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. రాజయ్యకు కాలు విరుగగా సంపత్ తలకు బలమైన గాయాలు కావడంతో 108 వాహనం ద్వారా హుజురాబాద్ ఆసుపత్రికి తరలించి అక్కడి వైద్య సూచన మేరకు మెరుగైన వైద్యం కొరకు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. వైద్యం పొందుతూ గుడికందుల సంపత్ మృతి చెందగా మరొక వ్యక్తి చికిత్స పొందుతున్నారు. కాగా ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన వాహనం జమ్మికుంట పట్టణంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రి వైద్యులకు సంబంధించినదిగా గుర్తించారు. మృతుడి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేస్తామని సిఐ తెలిపారు....

**మృతుడు సంపత్ నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి. ...**

కమలాపూర్ మండలం గుండేడు గ్రామానికి చెందిన గుడి కందుల సంపత్ బ్రతుకుతెరువు కొరకు జమ్మికుంట పట్టణంలోని మారుతి నగర్ లో నివాసం ఉంటూ మేస్త్రి పని చేస్తూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. మృతుడికి భార్య నిర్మల ఇద్దరు ఆడపిల్లలు ఒక అబ్బాయి ఉన్నారు. రోడ్డు ప్రమాదంలో సంపత్ మృతి చెందడంతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనం



**కరీంనగర్, జనవరి 5(నినాదం న్యూస్ ):** పటేల్ మిత్ర సంఘం బొమ్మకల్ ఆధ్వర్యంలో మున్నూరు కాపు పటేల్స్ ఆత్మీయ సమ్మేళనము 2025 సంవత్సరము క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జస్టిస్ ఇ వి వేణుగోపాల్, న్యాయమూర్తి విశిష్ట అతిథి డాక్టర్ బట్టు సత్యనారాయణ, సెంట్రల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కర్ణాటక బొమ్మకల్ వాస్తవ్యులు పాల్గొన్నారు .ఇట్టి కార్యక్రమంలో మున్నూరు కాపు రాష్ట్ర స్థాయి ప్రతినిధులు జిల్లా స్థాయి ప్రతినిధులు బొమ్మకల్ గ్రామ మున్నూరు కాపు ప్రతినిధులు మహిళా సోదరీ సోదరీమణులు సంఘ ప్రతినిధులు అధ్యక్షులు పోగుల ఆంజనేయులు పటేల్ గౌరవ అధ్యక్షులు ఆకిరెడ్డి యాదగిరి పటేల్ ప్రధాన కార్యదర్శి నాయిని సంపత్ కుమార్ పటేల్ నాడెం భూమయ్య పటేల్ సంఘ ముఖ్య సలహాదారులు పురుమల్ల శ్రీనివాస్ పటేల్ అకిరెడ్డి తిరుపతి పటేల్ చింతల కిషన్, పటేల్ చెట్టి జగన్,పటేల్ దాది సుధాకర్ పటేల్, చిందం మల్లయ్య,పటేల్ ఎద్ల ఆంజనేయులు పటేల్ తోట కిరణ్ పటేల్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## మార్గదర్శకులు ఉపాధ్యాయులు



**జమ్మికుంట, జనవరి 5 (నినాదం న్యూస్) :** ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ సహజమని ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని సాయి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ప్రభుత్వ ఉపాధ్యాయురాలు ఉమ మన్మోహన్ పదవీ విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ప్రణవ్ పై విధంగా మాట్లాడారు. ఎంతోమంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దే అవకాశం ఒక ఉపాధ్యాయుల కే ఉందని ఆయన తెలిపారు. అలాంటి పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తి నీ 40 సంవత్సరాల పాటు నిర్వహించి ఎంతోమందిని ఉన్నత స్థితికి చేర్చిన ఉపాధ్యాయురాలు ఉమా తమ శేష జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని ఆయన ఆకాంక్షించారు. భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించే స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమంలో తమ అనుభవాలను ప్రభుత్వానికి తెలిపాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించండి... ప్రమాదాలను నివారించండి



**జమ్మికుంట, జనవరి 5 (నినాదం న్యూస్):** ప్రజలంతా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు చాలావరకు నివారించవచ్చని వీణవంక ఎస్సై తోట తిరుపతి అన్నారు. ఆదివారం రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా మండలంలోని చల్లూరు గ్రామంలో వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించాలని విజ్ఞప్తి చేశారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని అన్నారు. అతివేగం కూడా ప్రమాదాలకు కారణం అవుతుందని, వేగాన్ని తగ్గించి సురక్షితమైన ప్రయాణం చేయాలని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే భారీ జనుమానులతో పాటు జైలు శిక్షలు కూడా ఉంటాయనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని అన్నారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడంతోనే చాలా ప్రమాదాలు జరుగుతున్నాయని, వాహనం నడిపేప్పుడు వాహనదారుని నమ్ముకొని ఉన్న కుటుంబాన్ని దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తో పాటు అధిక సంఖ్యలో వాహనదారులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల కరపత్రాలు విడుదల





**చౌటుప్పల్ జనవరి 5(నినాదం న్యూస్ ) :** మండలంలోని దేవలమ్మ నాగారం శ్రీ ఆది మహావిష్ణు దేవాలయం 9వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల కరపత్రాలను ఆలయ కమిటీ చైర్మన్ వరాకాంతం జంగారెడ్డి,బొక్క భీమ్ రెడ్డిలు ఆదివారం ఆది మహావిష్ణు దేవాలయం ఆవరణం లో కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆది మహావిష్ణు దేవాలయ చైర్మన్ కమిటీ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి మాట్లాడుతూ, ఈనెల 7 నుంచి 11 వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు.10న ఉత్తర ద్వారం దర్శనానికి వచ్చే భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో పదవుల జాతర

- కొలువుదీరిన కొత్త కమిటీలు
- నియోజకవర్గంలో పట్టణ,మండల అధ్యక్షుల నియామకం
- ఇన్నాళ్ల నిరీక్షణకు తెర, కష్టపడ్డ నాయకులకు గుర్తింపు
- పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ప్రణవ్ సూచన
- పదవుల ప్రకటనతో కాంగ్రెస్‌లో నయా జోష్



**జమ్మికుంట, జనవరి 5 (నినాదం న్యూస్):** ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్,జమ్మికుంట పట్టణ,మండల,వీణవంక,ఇళ్ళందకుంట మండలాల పార్టీ అధ్యక్షుల నియామకం ఆదివారం రోజున జిల్లా అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ,వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి,హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆదేశాలు జారీ చేశారు.ఈ మేరకు నూతనంగా నియమించబడ్డ అధ్యక్షులకు నియామక పత్రాలను అందజేశారు.హుజురాబాద్ పట్టణ అధ్యక్షుడిగా మేకల తిరుపతి,మండల అధ్యక్షుడిగా కొల్లూరి కిరణ్ కుమార్,జమ్మికుంట పట్టణ అధ్యక్షుడిగా సుంకరి రమేష్,మండల అధ్యక్షుడిగా వీరమనేని పర్శరామరావు,వీణవంక మండల అధ్యక్షుడిగా ఎక్కటి రఘుపాల్ రెడ్డి,ఇళ్ళందకుంట మండల అధ్యక్షుడిగా పెద్ది కుమార్ లు నియమితులైనారు.ఈ సందర్భంగా ప్రణవ్ బాబు మాట్లాడుతూ పార్టీని నమ్ముకొని,పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతీ కార్యకర్తను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామని,రాబోయే రోజుల్లో పార్టీ కోసం పనిచేసిన ప్రతీ ఒక్కరికీ తగిన గుర్తింపు ఇస్తామని,కార్యకర్తలను కాపాడుకుంటామని,ఎవరు అధైర్యపడొద్దని అందరికీ అవకాశాలు ఇస్తామని భరోసా ఇచ్చారు.గ్రామ స్థాయిలో పార్టీని బలపరచి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో హుజురాబాద్ నుండి మెజారిటీ స్థాయిలో సీట్లు పొంది ముందుండాలని కోరారు.ఈ కార్యక్రమంలో పీసీసీ మెంబర్ పత్తి కృష్ణారెడ్డి,హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేశ్వరి స్వామిరెడ్డి,హనుమాన్ దేవాలయ చైర్మెన్ కొలిపాక శంకర్ జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్ పొనగంటి మల్లయ్య, వీణవంక మాజీ మండలాధ్యక్షుడు సాహెబ్ హుస్సేన్,సొల్లు బాబు ఇతర నాయకులు పాల్గొన్నారు.



## ముస్లింల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

### -ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్




**కోదాడ, జనవరి 5 (నినాదం న్యూస్):** ముస్లింల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తం అన్నారు. ఆదివారం కోదాడ పట్టణ పరిధిలోని దుర్గాపురం మదీనా తుల్ ఉలూమ్ మదర్సా స్వర్ణోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆమె ముస్లింలను ఉద్దేశించి మాట్లాడారు. ముస్లింల ఆధ్యాత్మిక కార్యక్రమాలు శాంతికి సమాజానికి ఎంతో దోహదపడతాయన్నారు ముస్లింలలో విద్యాభివృద్ధికి ప్రభుత్వం అన్ని రకాలుగా కృషి చేస్తుందన్నారు. ముస్లిం బాలికల అభ్యున్నతి కోసం మైనారిటీ గురుకుల పాఠశాలలను బలోపేతం చేసి విద్యాభివృద్ధి చేస్తామన్నారు మదీనా తుల్మ్ మదర్స పేద విద్యార్థులకు ఎంతోమందికి ఉచిత విద్యతోపాటు వసతి కల్పించి ఉన్నత స్థాయికి ఎదిగేలా కృషి చేయడం అభినందనీయమన్నారు. మదర్సా ద్వారా సామాజిక సేవలు అందిస్తున్న మదర్సా వ్యవస్థాపకులు అబ్దుల్ ఖాదీర్ రషాదీ, మౌలానా అహ్మద్ నద్వి లను ఆమె అభినందించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల నుండి భారీగా ముస్లిం సోదరులు తరలివచ్చారు.

## ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌తో పాటు వేటిని తినాలి..
# వేటిని తినకూడదో తెలుసా..?





రోజూ సాధారణంగా చాలా మంది మూడు సార్లు ఆహారం తీసుకుంటుంటారు. ఉదయం బ్రేక్‌ఫాస్ట్, మధ్యాహ్నం లంచ్ చేస్తారు. రాత్రి డిన్నర్ చేస్తారు. అయితే ఉదయం చేసే బ్రేక్‌ఫాస్ట్‌ను అతి ముఖ్యమైనదిగా పోషకాహార నిపుణులు చెబుతుంటారు. ఎందుకంటే సుమారుగా 10 నుంచి 14 గంటల పాటు ఆహారం లేకుండా ఉన్న శరీరం ఆహారం కోసం అన్వేషిస్తుంది. శక్తి కోసం చూస్తుంది. అందుకని మనం ఉదయం తీసుకునే బ్రేక్‌ఫాస్ట్ అత్యంత శక్తివంతమైంది, పోషకాలతో నిండినది అయి ఉండాలని డాక్టర్లు సైతం చెబుతుంటారు. కనుకనే బ్రేక్‌ఫాస్ట్‌కు చాలా మంది అధిక ప్రాధాన్యతను ఇస్తుంటారు. అయితే ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌తోపాటు కొందరు అనారోగ్యకరమైన ఆహారాలను తింటుంటారు. వాస్తవానికి ఇలా చేస్తే బ్రేక్ ఫాస్ట్ చేసిన ఫలితం కూడా ఉండదు. ఉదయం బ్రేక్ ఫాస్ట్‌తో కొన్ని రకాల ఆహారాలను తీసుకోకూడదని డాక్టర్లు చెబుతున్నారు.

**కార్న్ ఫ్లేక్స్..**

చాలా మంది ఉదయం సిరియల్స్‌ను తింటుంటారు. కార్న్ ఫ్లేక్స్‌లో పాలు పోసుకుని తింటుంటారు. వాస్తవానికి ఇవి ప్రాసెస్ చేయబడిన ఆహారాలు. చక్కెర శాతం అధికంగా ఉంటుంది. కనుక ఉదయం వీటిని తినడం మంచిది కాదు. సాధారణ బ్రేక్‌ఫాస్ట్‌కు బదులుగా వీటిని తింటే మనకు క్యాలరీలు అధికంగా లభిస్తాయి. అలాగే శరీరంలో చక్కెర ఎక్కువగా చేరుతుంది. దీని వల్ల డయాబెటిస్ వచ్చే అవకాశాలు ఉంటాయి. అలాగే శరీరం ఇంకా ఇలాంటి ఆహారం కోసం చూస్తుంది. ఫలితంగా రోజులో ఇతర భాగంలో ఎక్కువ ఆహారాన్ని తింటారు. దీని వల్ల పెద్ద ఎత్తున క్యాలరీలు పేరుకుపోతాయి. ఫలితంగా అధిక బరువు పెరుగుతారు. కాబట్టి ఉదయం సిరియల్స్‌ను తినకూడదు.

**కొవ్వు పదార్థాలు..** కొందరు ఉదయం కొవ్వు పదార్థాలను అధికంగా తింటారు. ఇలా తినడం కూడా మంచిది కాదు. కొవ్వు పదార్థాలు మన శరీరానికి మంచివే. కానీ ఉదయం మోతాదులోనే తినాలి. అతిగా తింటే బరువు పెరుగుతామన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. అదేవిధంగా చాలా మంది ఉదయం వైట్ బ్రెడ్ తింటారు. ఇందులోనూ క్యాలరీలు అధికంగానే ఉంటాయి. వీటిని తిన్నా కూడా షుగర్ లెవల్స్ పెరుగుతాయి. అధికంగా బరువు పెరుగుతారు. కాబట్టి ఉదయం వైట్ బ్రెడ్‌ను తినడం మంచిది కాదు. అలాగే ఇతర ప్రాసెస్ చేయబడిన ఆహారాలు, కొవ్వు పదార్థాలను కూడా ఉదయం తినకూడదు. ఇవన్నీ బరువును పెంచుతాయి. డయాబెటిస్ వచ్చేలా చేస్తాయి. కాబట్టి వీటిని ఉదయం తినకూడదు.

**వీటిని తినాలి..**

ఇక ఉదయం ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలను తింటే మంచిది. దీంతో ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. కడుపు నిండిన భావనతో ఉంటారు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది. ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో భాగంగా ఓట్స్, క్వినోవా, మిల్లెట్స్ ఉప్మా వంటివి తినాలి. అలాగే కోడిగుడ్లను కూడా తీసుకోవచ్చు. వీటి ద్వారా మనకు ప్రోటీన్లు లభిస్తాయి. ఇవి మనకు శక్తిని అందిస్తాయి. దీంతో రోజంతా ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. నీరసం, అలసట ఉండవు. అలాగే పెరుగు వంటి ప్రొబయోటిక్ ఆహారాలను తినాలి. దీంతో జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. గ్యాస్, మలబద్ధకం, అసిడిటీ ఏర్పడవు. అదేవిధంగా ఉదయం బ్రేక్ ఫాస్ట్‌లో అవకాడోలను తినవచ్చు. వీటిల్లో ఫైబర్‌తోపాటు ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. అలాగే ఆకుపచ్చని కూరగాయలు, ఆకుకూరలను కూడా తినవచ్చు. ఇవన్నీ ఫైబర్‌ను అందిస్తాయి. మనల్ని అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంచుతాయి.

అవని

## రోజూ ఒక జామ పండును తింటే
# ఇన్ని లాభాలు కలుగుతాయా..?

మనకు ఏడాది పొడవునా దాదాపుగా అన్ని సీజన్లలోనూ చాలా వరకు పండ్లు అందుబాటులో ఉంటాయి. కానీ అలాంటి పండ్లను మనం సరిగ్గా తినడం లేదు. వాటిల్లో జామ పండ్లు ముఖ్య పాత్ర పోషిస్తాయని చెప్పవచ్చు. ఇవి మనకు ఏ సీజన్‌లో అయినా సరే లభిస్తాయి. అయితే కొందరు జామ పండ్లను ఇష్టంగానే తింటుంటారు. కానీ వీటిని అధిక శాతం మంది అంతగా పట్టించుకోరు. వాస్తవానికి జామ పండ్లలో మన శరీరానికి ఉపయోగపడే అనేక పోషకాలు ఉంటాయి. జామ పండ్లను తినడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి. ఈ క్రమంలోనే రోజుకు కనీసం ఒక్క జామ పండును అయినా తింటే ఎన్నో లాభాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. జామ పండ్లను రోజూ తినడం వల్ల ఏం జరుగుతుందో ఇప్పుడు తెలుసుకుందాం.

**రోగ నిరోధక శక్తికి..**

జామ పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. దీంతో గాయాలు త్వరగా మానుతాయి. మనం తినే ఆహారంలో ఉండే ఐరన్‌ను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. దీంతో రక్తం తయారవుతుంది. రక్తహీనత నుంచి బయట పడవచ్చు. జామ పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. విరేచనాల నుంచి ఉపశమనం అందిస్తుంది. విరేచనాలు అవుతున్న వారు జామ పండ్లను తింటే త్వరగా కోలుకుంటారు. ఇక అధిక బరువును తగ్గించడంలోనూ జామ పండ్లు అద్భుతంగా పనిచేస్తాయి.



జామ పండ్లలో ఉండే ఫైబర్ కడుపు నిండిన భావనను కలిగిస్తుంది. దీంతో ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. ఫలితంగా ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది.

**గుండె ఆరోగ్యానికి..**

గుండె ఆరోగ్యాన్ని మెరుగు పరచడంలో జామ పండ్లు ఎంతగానో దోహదం చేస్తాయి. ఈ పండ్లలో అనేక సమ్మేళనాలు ఉంటాయి. ఇవి శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి. అలాగే చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్)ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్)ను పెంచుతాయి. దీంతో గుండె పనితీరు మెరుగు పడుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. జామ పండ్లలో విటమిన్ ఎ అధికంగా ఉంటుంది. ఇది కళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది. కంటి చూపును మెరుగు పరుస్తుంది. రోజూ ఒక జామ పండును తింటుంటే కళ్లద్దాలను తీసి పడేస్తారు. గర్భంతో ఉన్న మహిళలు జామ పండ్లను తింటే ఎంతగానో మేలు జరుగుతుంది. దీని వల్ల ఫోలేట్ లభిస్తుంది. ఇది శిశువు ఆరోగ్యంగా పెరిగేందుకు దోహదపడుతుంది.

**నొప్పులు, వాపులకు..**

జామ పండ్లలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. అందువల్ల చర్మాన్ని సంరక్షిస్తాయి. చర్మంపై వచ్చే దద్దుర్లు, దురదలు తగ్గిపోతాయి. చర్మం కాంతివంతంగా మారి యవ్వనంగా కనిపిస్తుంది. అదేవిధంగా జామ పండ్లను తినడం వల్ల షుగర్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. జామ పండ్ల గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల వీటిని తింటే షుగర్ లెవల్స్ అంత త్వరగా పెరగవు. పైగా ఈ పండ్లలో ఉండే ఫైబర్ షుగర్ లెవల్స్‌ను తగ్గించేందుకు సహాయం చేస్తుంది. అయితే జామ పండ్లను ఆహారంలో భాగం చేసుకుంటే షుగర్ లెవల్స్ మరీ తక్కువయ్యే ప్రమాదం ఉంటుంది. కనుక లో షుగర్ సమస్య ఉన్నవారు ఈ పండ్లను తినకపోవడమే మంచిది. ఇక వీటిని తింటే శరీరంలోని నొప్పులు, వాపులు తగ్గిపోతాయి. జామ పండ్లు సహజసిద్ధమైన పెయిన్ కిల్లర్‌లా పనిచేస్తాయి. దీంతో నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా జామ పండ్లను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

## రోజూ ఒక కప్పు దానిమ్మ పండ్ల జ్యూస్‌ను
# తాగితే ఏం జరుగుతుందో తెలుసా..?

ఎరుపు రంగులో చూసేందుకు ఎంతో ఆకర్షణీయంగా మనకు దానిమ్మ పండ్లు కనిపిస్తాయి. ఇవి మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. కనుక దానిమ్మ పండ్లను మనం ఎప్పుడైనా తినవచ్చు. సాధారణంగా చాలా మంది కేవలం జ్వరం వచ్చినప్పుడు లేదా శస్త్ర చికిత్స జరిగినప్పుడు మాత్రమే దానిమ్మ పండ్లను తింటుంటారు. లేదా వాటి రసం తాగుతుంటారు. కానీ వాస్తవానికి ఈ పండ్లను మనం రోజూ తినాలి. అయితే ఈ పండ్లను తినడం ఇష్టం లేనివారు వీటి జ్యూస్‌ను అయినా సరే రోజూ తాగవచ్చు. రోజూ ఒక కప్పు మోతాదులో దానిమ్మ పండ్ల జ్యూస్‌ను తాగితే అనేక లాభాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. రోజూ దానిమ్మ పండ్ల రసాన్ని తాగుతుంటే అనేక లాభాలు ఉంటాయని వారు అంటున్నారు.



**గుండె పనితీరుకు..**

దానిమ్మ పండ్లలో శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నాశనం చేస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. ఫలితంగా క్యాన్సర్, గుండె జబ్బులు వంటి తీవ్రమైన వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు. దానిమ్మ పండ్ల రసాన్ని తాగుతుంటే హైబీపీ నియంత్రణలోకి వస్తుంది. కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీంతో గుండె పనితీరు మెరుగు పడుతుంది. గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చు. ముఖ్యంగా హార్ట్ ఎటాక్ రాకుండా ఉంటుంది. దానిమ్మ పండ్లలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి శరీరంలోని వాపులను తగ్గిస్తాయి. దీంతో ఆర్థరైటిస్ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. టైప్ 2 డయాబెటిస్ నుంచి విముక్తి లభిస్తుంది. అదేవిధంగా క్యాన్సర్ కణాల నాశనం అవుతాయి. క్యాన్సర్ పెరగకుండా చూసుకోవచ్చు.

**జీర్ణ వ్యవస్థకు..**

దానిమ్మ పండ్ల రసాన్ని సేవించడం వల్ల జీర్ణ సమస్యల నుంచి విముక్తి లభిస్తుంది. ముఖ్యంగా విరేచనాలు తగ్గుతాయి. ఈ పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. దీంతో జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. దానిమ్మ పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. దీంతో ఇన్‌ఫెక్షన్లు, వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం దానిమ్మ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, ఫైటో కెమికల్స్ క్యాన్సర్ కణాలను నాశనం చేస్తాయి. దీంతో పలు రకాల క్యాన్సర్లు రాకుండా చూసుకోవచ్చు. ముఖ్యంగా ప్రోస్టేట్ క్యాన్సర్ రాకుండా చూసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.

**చర్మం యవ్వనంగా కనిపిస్తుంది..**

దానిమ్మ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి చర్మాన్ని కాంతివంతంగా మారుస్తాయి. చర్మాన్ని సంరక్షిస్తాయి. వయస్సు మీద పడడం వల్ల వచ్చే వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. దీంతో చర్మం యవ్వనంగా కనిపిస్తుంది. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు, కళ్ల కింద ఏర్పడే నల్లని వలయాలు తగ్గిపోతాయి. దానిమ్మ పండ్ల జ్యూస్‌ను రోజూ తాగడం వల్ల మెదడు యాక్టివ్‌గా మారుతుంది. జ్ఞాపకశక్తి పెరుగుతుంది. దీంతో వయస్సు మీద పడడం వల్ల వచ్చే అల్జీమర్స్ రాకుండా చూసుకోవచ్చు. దానిమ్మ పండ్ల రసాన్ని తాగితే శరీరం ఇన్సులిన్‌ను మరింత సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ లేదా ప్రీ డయాబెటిస్ ఉన్నవారికి ఇది ఎంతగానో మేలు చేస్తుంది. ఇలా దానిమ్మ పండ్ల రసాన్ని రోజూ సేవించడం వల్ల అనేక అద్భుతమైన లాభాలను పొందవచ్చు.

## నినాదం మార్కెట్ NINADAM MARKET

## రేపటి నుంచి ఏడు సంస్థల ఐపీఓలు షురూ..
# ఆరు సంస్థల లిస్టింగ్.. ఇవీ డిటెయిల్స్..!

పలు కంపెనీలు సొంత పెట్టుబడులతో కార్యకలాపాలు నిర్వహిస్తుంటాయి. తమ కార్యకలాపాలను విస్తరించడానికి నిధుల సేకరణ కోసం ఇన్షియల్ పబ్లిక్ (ఐపీఓ) ద్వారా దేశీయ స్టాక్ మార్కెట్లలో లిస్టింగ్ అవుతుంటాయి. 2024లో ఐపీఓలకు వెళ్లిన కంపెనీలు దాదాపు 11.5 బిలియన్ డాలర్ల పెట్టుబడులు సేకరించాయి. అదే ఊపులో ఇన్‌విట్ ప్లాన్‌తోపాటు ఏడు కంపెనీలు రూ.2,400 కోట్ల నిధుల సేకరణకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాయి.

**6న స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ ఐపీఓ**

ఇంజినీరింగ్, మెడికల్, కెమికల్ ఎక్విప్‌మెంట్ తయారీ సంస్థ స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ సంస్థ ఐపీఓ.., ఈ నెల ఆరో తేదీన ప్రారంభం కానున్నది. ఈ నెల మూడో తేదీన యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.123.04కోట్ల నిధులు సేకరించింది. ఈ సంస్థ ఐపీఓ ఈ నెల ఎనిమిదో తేదీన ముగుస్తుంది. ఈ షేర్ విలువ రూ. 133-140 గా ఖరారు చేశారు. ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) ద్వారా రూ.200.05 కోట్ల విలువ గల 1.42 కోట్ల షేర్లు విక్రయిస్తుంది. రూ.210 కోట్ల విలువ గల కొత్త షేర్లను జారీ చేసింది.

**7-9 మధ్య క్వాడ్రంట్ ఫ్యూచర్ టెక్ ఐపీఓ**

భారతీయ రైల్వేల కవచ్ ప్రాజెక్టు కింద న్యూ జనరేషన్ ట్రైన్ కంట్రోల్, సిగ్నలింగ్ సిస్టమ్స్ అభివృద్ధి చేస్తుందీ క్వాడ్రంట్ ఫ్యూచర్ టెక్. ఈ నెల 7-9 తేదీల మధ్య ఐపీఓకు వెళుతున్న క్వాడ్రాంట్ ఫ్యూచర్ టెక్ రూ.290 కోట్ల నిధులు సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నది.



మొత్తం కొత్త షేర్ల జారీ ద్వారానే నిధులు సేకరిస్తుంది. ఐపీఓ షేర్ బాండ్ ధర రూ.275-290గా ఖరారు చేశారు.

**9న ముగియనున్న క్యాపిటల్ ఇన్‌ఫ్రా ట్రస్ట్ ఐపీఓ**

గవార్ కన్‌స్ట్రక్షన్ స్పాన్సర్డ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్ క్యాపిటల్ ఇన్‌ఫ్రా ట్రస్ట్ ఈ నెల ఏడో తేదీన ఐపీఓకు వెళుతుంది. ఐపీఓ ద్వారా రూ.1,578 కోట్ల నిధులను సేకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. షేర్ ప్రైస్ బాండ్ రూ.99-100గా నిర్ణయించింది. ఐపీఓలో భాగంగా రూ.1,077 కోట్ల విలువైన వాటాలు జారీ చేస్తుంది. ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) ద్వారా రూ.501 కోట్ల నిధులు సేకరించాలని నిర్ణయించింది. ఈ సంస్థ ఐపీఓ జనవరి తొమ్మిదో తేదీతో ముగుస్తుంది.

**ఆరో తేదీ నుంచి ఇండోబెల్ ఇన్‌సులేషన్ ఐపీఓ**

ఎస్ఎంఈ సెగ్మెంట్ నుంచి ఐపీఓకు వెళుతున్న తొలి సంస్థ ఇండోబెల్ ఇన్సులేషన్. ఈ నెల ఆరో తేదీన ఐపీఓ ప్రారంభం అవుతుంది. రూ.10.14 కోట్ల నిధుల సేకరణ లక్ష్యంగా ఐపీఓకు వెళుతున్నదీ సంస్థ. ఈ ఐపీఓలో సంస్థ షేర్ విలువ రూ.46గా నిర్ణయించారు. ఈ నెల ఎనిమిదో తేదీన ముగుస్తుంది.

**ఏడో నుంచి బీఆర్ గోయల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఐపీఓ**

ఈ నెల ఏడో తేదీ నుంచి బీఆర్ గోయల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థ ఐపీఓకు వెళుతుంది. ఈ సంస్థ ఐపీఓ షేర్ ధర రూ.128-135గా ప్రకటించారు. తాజా షేర్ల జారీ ద్వారా రూ.85.21 కోట్ల నిధులు సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నది బీఆర్ గోయల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్. ఈ నెల తొమ్మిదో తేదీన ఐపీఓ బిడ్డింగ్ ముగుస్తుంది.

**7న డెల్టా ఆటో కార్ప్ ఐపీఓ**

ఎలక్ట్రిక్ టూ వీలర్స్, త్రీ వీలర్స్ తయారీ సంస్థ డెల్టా ఆటో కార్పొరేషన్ ఐపీఓ ఈ నెల ఏడో తేదీన ప్రారంభం అవుతుంది. ఈ ఐపీఓ ద్వారా రూ.54.6 కోట్ల నిధులు సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నది. ఐపీఓ షేర్ విలువ రూ. 123-130గా నిర్ణయించారు. ఈ నెల తొమ్మిదో తేదీన ఐపీఓ ముగుస్తుంది. తాజా 50.54 కోట్ల విలువ గల 38.88 లక్షల షేర్లను జారీ చేస్తారు. ఆఫర్ ఫర్ సేల్ ద్వారా రూ.4.06 కోట్ల విలువ గల 3.12 లక్షల షేర్లు విక్రయిస్తారు.

**7-9 మధ్య అవాక్స్ అపారెల్స్ అండ్ ఆర్నమెంట్స్ ఐపీఓ**

వచ్చేవారం ప్రారంభమయ్యే ఐపీఓల్లో అతి చిన్నదీ అవాక్స్ అపారెల్స్ అండ్ ఆర్నమెంట్స్. సిల్వర్ ఆర్నమెంట్స్, నిట్టెడ్ ఫ్యాబ్రిక్ హోల్ సేలర్ అవాక్స్. ఐపీఓ ద్వారా రూ.1.92 కోట్ల నిధులు సేకరించాలని అవాక్స్ అపారెల్స్ అండ్ ఆర్నమెంట్స్ లక్ష్యంగా పెట్టుకుంది. షేర్ విలువ రూ.70గా నిర్ణయించారు. ఈ నెల ఏడో తేదీ నుంచి తొమ్మిదో తేదీ వరకూ ఐపీఓ కొనసాగుతుంది.

**వచ్చే వారం ముగిసే ఐపీఓలివే..**

జనవరి ఆరో తేదీన పరమేశ్వర్ మెటల్, డావిన్ సన్స్ రిటైల్ ఐపీఓలు ముగుస్తాయి. పరమేశ్వర్ మెటల్ 41.96 రెట్లు, డావిన్ సన్స్ రిటైల్ 11.95 రెట్లు సబ్‌స్క్రైబ్ అయ్యాయి. ఫ్యాబ్ టెక్ టెక్నాలజీస్ క్లీన్ రూమ్స్ ఐపీఓ కూడా ఈ నెల ఏడో తేదీ ముగుస్తుంది. తొలి రోజు ఫ్యాబ్ టెక్ టెక్నాలజీస్ క్లీన్ రూమ్స్ ఐపీఓలో సంస్థ షేర్ 18.46 రెట్లు సబ్‌స్క్రైబ్ అయ్యింది.

**వచ్చే వారం లిస్టింగ్స్ ఇవే..**

ఈ నెల ఏడో తేదీన ఇండో ఫామ్ ఎక్విప్‌మెంట్ సంస్థ దేశీయ స్టాక్ మార్కెట్లలో లిస్టవుతుంది. ఈ సంస్థ ఐపీఓలో ఆశించిన దాని కంటే 229.68 రెట్లు సబ్‌స్క్రిప్షన్లు దాఖలయ్యాయి. ట్రాక్టర్లు, పిక్ అండ్ క్యారీ క్రేన్ల తయారీ సంస్థ గ్రే మార్కెట్‌లో 45 శాతం ప్రీమియం ఆకర్షించిందని పరిశీలకులు చెబుతున్నారు. ఎస్ఎంఈ సెగ్మెంట్‌లో ఐపీఓలకు వెళ్లిన ఐదు సంస్థలు వచ్చే వారం స్టాక్ మార్కెట్లలో లిస్టింగ్ అవుతాయి. ఈ నెల ఏడో తేదీన టెక్నికెమ్ ఆర్గానిక్, ఎనిమిదో తేదీన లియో డ్రై ఫ్రూట్స్ అండ్ స్పైస్, తొమ్మిదో తేదీన పరమేశ్వర్ మెటల్ అండ్ డావిన్ సన్స్ రిటైల్, పదో తేదీన ఫ్యాబ్ టెక్ టెక్నాలజీస్ క్లీన్ రూమ్స్ లిస్టవుతాయి.

## గతవారం ట్రేడింగ్‌లో హెచ్‌డీఎఫ్‌సీ
# బ్యాంకు భారీ నష్టం..

**టాప్ -10లో నాలుగు సంస్థల ఎం-క్యాప్ రూ.19,605 కోట్లు వృద్ధి**




గతవారం దేశీయ స్టాక్ మార్కెట్లలో ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్ఈ-30 లిస్టెడ్ కంపెనీల్లోని టాప్ 10 కంపెనీల్లో నాలుగు కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.96,605.66 కోట్లు కోల్పోయాయి. వాటిల్లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టీసీఎస్, ఐసీఐసీఐ బ్యాంకు, భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ) భారీగా నష్టపోయాయి. మరోవైపు, రిలయన్స్ ఇండస్ట్రీస్, భారతీ ఎయిర్ టెల్, ఇన్ఫోసిస్, ఐటీసీ, భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ), హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) లాభ పడ్డాయి. టాప్-10 సంస్థల్లో మిగతా ఆరు సంస్థలు తమ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.82,861.16 కోట్లకు పెంచుకున్నాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 37,025.46 కోట్లు పతనమై రూ.13,37,919.84 కోట్లకు చేరుకున్నది. ఐసీఐసీఐ బ్యాంక్ ఎం-క్యాప్ రూ.29,324.55 కోట్ల నష్టంతో రూ. 8,93,378.50 కోట్ల వద్ద స్థిర పడింది. టీసీఎస్ ఎం-క్యాప్ రూ.24,856.26 కోట్లు కోల్పోయి రూ.14,83,144.53 కోట్లకు పరిమితమైంది. భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ) ఎం-క్యాప్ రూ. 5,399.39 కోట్ల పతనంతో రూ.7,08,168.60 కోట్లకు చేరుకున్నది. మరోవైపు, రిలయన్స్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.41,138.41 కోట్ల వృద్ధితో రూ.16,93,373.48 కోట్ల వద్ద ముగిసింది. హిందూస్థాన్ యూనీ లివర్ ఎం-క్యాప్ రూ.15,331.08 కోట్లు పెరిగి రూ.5,65,194.18 కోట్లకు చేరుకుంది. ఎల్ఐసీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 13,282.49 కోట్లు పెరిగి రూ.5,74,689.29 కోట్ల వద్ద నిలిచింది. ఇన్ఫోసిస్ ఎం-క్యాప్ రూ.9,031.19 కోట్లు వృద్ధి చెంది 8,04,834.34 కోట్ల వద్ద ముగిసింది. ఐటీసీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.3,878.63 కోట్లు పెరిగి రూ.6,03,064.44 కోట్ల వద్ద నిలిచింది. భారతీ ఎయి టెల్ ఎం-క్యాప్ రూ.199.36 పెరిగి రూ.9,10,934.58 కోట్లకు సరిపెట్టుకుంది. గత వారం ట్రేడింగ్ ముగిసిన తర్వాత టాప్ టెన్ సంస్థల్లో రిలయన్స్ మొదటి స్థానంలో కొనసాగుతున్నది. తర్వాతి స్థానాల్లో టీసీశ్రీస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, ఐసీఐసీ బ్యాంకు, హిందూస్థాన్ యూనీ లివర్ నిలిచాయి.

# రుణాలు తీసుకోవడం గగనమే

రిజర్వు బ్యాంక్ కొత్త నిబంధనలతో సామాన్యులకు తప్పని ఇబ్బందులు

న్యూఢిల్లీ, జనవరి 4: సామాన్యులకు రిజర్వుబ్యాంక్ గట్టిషాకిచ్చింది. ఒకేసారి పలు బ్యాంకుల్లో వ్యక్తిగత రుణాలు తీసుకోవాలనుకునేవారికి సెంట్రల్ బ్యాంక్ పరిమితులు విధించింది. బ్యాంకులు విరివిగా రుణాలు మంజూరు చేస్తుండటంపై గతంలో ఆందోళన వ్యక్తంచేసిన సెంట్రల్ బ్యాంక్..వీరికి ముకుతాడువేయడానికి ఏకంగా నూతన మార్గదర్శకాలను విడుదల చేసింది. దీంతో ఈ నూతన సంవత్సరంలో తక్కువ వ్యవధిలో పలు బ్యాంకుల్లో ఎక్కువ సంఖ్యల్లో రుణాలు తీసుకోవడం ఇక కుదరకపోవచ్చు. ఈ నూతన నిబంధనలతో ఒకేసారి పలు బ్యాంకుల్లో రుణాలు తీసుకోవడం అంత సులభం కాదు. పలువురు ఖాతాదారులు తమ సంపాదనకు మించి రుణాలు తీసుకుంటున్నారని, తిరిగి చెల్లింపులు జరపడంలో విఫలంకావడంతో బ్యాంకుల్లో నిరర్థక ఆస్తులు పెరగడానికి ఇవే కారణమని గుర్తించిన ఆర్బీఐ, వీటికి చెక్ పెడుతూ నూతన మార్గదర్శకాలను రూపొందించి విడుదల చేసింది.

**ఇదీ సంగతి..**

బ్యాంకులు తమ రుణ రికార్డులను ప్రతి పదిహేను రోజులకోసారి నివేదించాల్సి



ఉండటమే ఇందుకు కారణం. గతంలో ఈ గడువు నెలరోజులుగా ఉండేది. రికార్డులు తరుచూ అప్‌డేట్ అవుతుండటం వల్ల రుణాలు తీసుకునేవారి విషయంలో ఎక్కువ తనిఖీలు జరిగే అవకాశాలుంటాయి. తద్వారా ఒకేసారి పలుచోట్ల రుణాలు తీసుకునేందుకు అవకాశం లేకపోవచ్చు. వ్యక్తిగత రుణాలు తీసుకొని ఎగ్గొట్టే వారి సంఖ్య గణనీయంగా పెరుగుతుండటంతో బ్యాంకులను ఇప్పటికే హెచ్చరించిన ఆర్బీఐ..ఈ రుణాల మంజూరుకు చెక్‌పెట్టింది. గతేడాది ఆగస్టులోనే ఈ మార్గదర్శకాలను విడుదల చేసినప్పటికీ, జనవరి 1, 2025 నుంచి అమలులోకి తేవాలని స్పష్టంచేసింది. ప్రస్తుతం ఈ కఠిన నిబంధనలు అమలులోకి రావడంతో రుణాలు తీసుకోవడం కష్టతరంకానున్నది. వేరువేరు రుణాలకు సంబంధించి ఈఎంఐలు, ప్రతినెలలో వేర్వేరు తేదీల్లో చెల్లింపులు జరుపుతుంటారు..నెల రోజులకోసారి ఆర్థిక సంస్థలు తమ రుణ సమచారాన్ని వెల్లడించడం వల్ల, బకాయిలు తిరిగి చెల్లింపులు లేదా ఎగవేతల సమాచారాన్ని అందించడానికి 40 రోజుల వరకు సమయం అవుతున్నది ఈ నూతన మార్గదర్శకాలతో 15 రోజుల్లో రిపోర్టింగ్ చేయాల్సి ఉండటంతో ఈ ఆలస్యాలు భారీగా తగ్గనున్నాయని విశ్లేషకులు వెల్లడించారు. పలు బ్యాంకులు రుణాల మంజూరుపై ఎస్బీఐ చైర్మన్ సీఎస్ శెట్టి గతంలోనే ఆందోళన వ్యక్తంచేశారు. సెంట్రల్ బ్యాంక్ తాజాగా విడుదల చేసిన మార్గదర్శకాలతో రుణాల తీసుకోకుండా అడ్డుకట్టవేయవచ్చునని చెప్పారు.

## 33 డిస్టిక్ ఇంటర్నేషనల్ ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపిన బుర్ర జగదీశ్వర్ గౌడ్



**సుల్తానాబాద్, జనవరి 05 (నినాదం న్యూస్):** ఇటీవల 33 డిస్టిక్ వాకర్స్ ఇంటర్నేషనల్ అసోసి యేషన్ ఏవిపిగా తడక కుమార్ స్వామి గౌడ్, గవ ర్నర్ గా కురికాల భారతి, రివిజినల్ కౌన్సిలర్గా చిం తం సారంగపాణి,ఎలెక్ట్ గవర్నర్ గా పుల్లూరి శ్రీని వాస్ గౌడ్,చీఫ్ కోఆర్డినేటర్ గా జంగా గోపాల్ రెడ్డి, దేశిని లక్ష్మీనారాయణ గౌడ్ లు ఎన్నికైన సందర్భం గా కరీంనగర్ ఉమ్మడి జిల్లా ప్రతినిధులు సుధాకర్ రావు,జగదీశ్వర్ గౌడ్, రవీందర్, రమణారెడ్డి, గౌత మ్ రెడ్డి, వెంకటరెడ్డి, కిషన్ రావు,రవీందర్ రెడ్డి, కే సి మూర్తి, రఘునందన్,తిరుపతి, అశోక్, సుమన్, వెంకటేశ్వరరావు, నరసయ్య, లక్ష్మయ్య ఉమ్మడి జిల్లాలోని 37వాకర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్య దర్శులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**పెద్దపల్లి, జనవరి 05(నినాదం న్యూస్):** ఒకరినొకరు కలుసుకొని పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆనందంగా ఆదివారం పెద్దపల్లి పట్టణం లోని అమర్ చంద్ కల్యాణ మండపంలో 1998-99 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్ర మాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యకమానికి సిద్దార్థ సెకండరి పాఠశాలలో బోదించిన ఉపాధ్యాయులు బాదం రమేష్, మాలకొండయ్య, వెంకటస్వామి,శ్రీనివాస్,సుప్రపసన్న, రమేష్,అహ్మది భేగం లు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. విద్యార్థి దశలో మేము మిమ్మల్ని మంచి మార్గంలో నడవాలని కొన్ని సందర్భంలో కొట్టడం జరిగిందని, వాటిని మీరు తప్పు పట్టుకోవద్దన్నారు.విద్యార్థి దశ నుంచి మీరు అన్ని రంగాల్లో సెటిలయ్యరన్నారు.మీరు అందరూ మంచి లక్ష్యణాలను అలవర్చుకొని మీ విద్యార్థుల్లో ఎవరికైనా పిల్లలను చదివించే స్తోమత లేని వారికీ మీ వంతు సహకారాలు అందించాలని కోరారు.పూర్వ విద్యార్థి ఆంజనేయులు నృత్యం చేసి అలరించారు.ఈ కార్యక్రమం లో సుమారు 40 మంది విద్యార్తులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన 8వ కాలనీ కాంగ్రెస్ నాయకులు



**8ఇంక్లైన్ కాలనీ, జనవరి 05, నినాదం న్యూస్:** మంథని శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మాత్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు మంథని కి వచ్చిన సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి పూలమాల వేసి శాలువతో సత్కరించారు.. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.గుండేటి రాజేష్. నాయకులు.దేవనపల్లి చక్రపాణి. బొమ్మాకా రాజేష్, చుక్కల శ్రీనివాస్ ఐటీ మినిస్టర్ ని పూలమాల శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.


## క్రీడలతో మానసిక ఉల్లాసం

### -జిల్లా యూత్ ఆఫీసర్ రాంబాబు



**సుల్తానాబాద్ జనవరి 05 (నినాదం న్యూస్) :** క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని పెద్దపల్లి జిల్లా యూత్ ఆఫీసర్ రాం బాబు అన్నారు. సుల్తానా బాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నెహ్రూ యువ కేంద్రం, స్పోర్ట్స్ క్లబ్ అధ్య క్షుడు ముస్త్యాల రవీం దర్ ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ నిర్వ హించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన 150 మంది క్రీడాకారులను పరిచయం చేసుకొని వాలీ బాల్,కబడ్డీ, అథ్లెటిక్స్, షటిల్ బ్యాట్మెంటన్ పోటీల ను ప్రారంభించారు.ఈ క్రీడల్లో వాలీబాల్ విజేతగా సుల్తానాబాద్ జట్టు, ద్వితీయ బహుమతిగా సు ల్తాన్పూర్ జట్టు గెలుచుకున్నారు.కబడ్డీ పోటీలలో పోత్కపల్లి జట్టు ప్రథమ బహుమతి గెలుచుకోగా సుల్తానాబాద్ జట్టు ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. షటిల్ బ్యాడ్మింటన్, రన్నింగ్,షాట్ పుట్ విజేతగా నిలిచిన జట్లకు రూ 4 వేల విలువగల స్పోర్ట్స్ కిట్, మెడల్స్ ను అందజేశారు.ఈ కార్యక్ర మంలో ఏజీపీ డి ఆంజనేయులు,స్పోర్ట్స్ క్లబ్ కా ర్యదర్శి అమీర్ శెట్టి తిరుపతి,సీనియర్ క్రీడాకారు డు జిలాని,సత్యం సతీష్,నెహ్రూ యువ కేంద్రం స భ్యులు మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## షబ్బీర్ ఆలీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 5 (నినాదం న్యూస్) :** నగరంలోని పలు పార్టీలకు చెందిన యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదివారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో తెలంగాణా బీసీ మహాసభ నిజామాబాద్ జిల్లా కన్వీనర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆదే ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి, నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, తెలంగాణా రాష్ట్ర బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వినాయక్ నగర్ కు చెందిన బీజేవైఎం ప్రధాన కార్యదర్శి, నిజామాబాద్ నగర పద్మశాలి యువజన సంఘం జాయింట్ సెక్రటరీ పాశకంటి మహేష్, బీ ఆర్ యస్ పార్టీ 25వ డివిజన్ ఇంచార్జి, మాజీ జండా గుడి డైరెక్టర్, నిజామాబాద్ నగర పద్మశాలి యువజన సంఘం సెక్రటరీ తుమ్మ నాగభూషణం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తెలంగాణా ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం ముఖ్యంగా బీసీల కోసం చేస్తున్నా అభివృద్ధినీ చూసి ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ నుడా చైర్మన్, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేశ వేణు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరాల రత్నాకర్, ఈర్ల శేఖర్, సయ్యద్ రహీం తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ టెన్త్ ,ఇంటర్ తరగతులను పరిశీలించిన జిల్లా ,రాష్ట్ర అధికారులు



**మంథని టౌన్ జనవరి 05 (నినాదం న్యూస్ ) :** మంథని పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఓపెన్ టెన్త్,ఇంటర్ తరగతులను ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోఆర్డినేటర్ చల్వాజి నాగేశ్వరరావు, రాష్ట్ర పరిశీలకులు శ్రీనివాసరావు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువు మధ్యలో మానేసిన వారికి ఓపెన్ టెన్త్,ఇంటర్ మంచి అవకాశమని వీటిని వినియోగించుకొని ఉన్నత చదువులు చదివి జీవితంలో ఉన్నత స్థితిలో స్థిరపడాలని ఆకాంక్షించారు. సెలవు రోజులలో జరుగుతున్న తరగతులను ప్రతి విద్యార్థి వినియోగించుకోవాలని కోరారు. తరగతులకు హాజరైన విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దొంతుల కుమార్,,పోచయ్య ,కేశవులు ,విజయ కుమార్ పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి

- రాష్ట్ర బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ
- కనిపించే దేవత సావిత్రి బాయి : బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్





**నిజామాబాద్, జనవరి 5 (నినాదం న్యూస్) :** సావిత్రిబాయి పూలే ను మహిళలందరూ ఆదర్శంగా తీసుకోవాలని రాష్ట్ర బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ ప్రభుత్వ సలహాదారులు,మాజీ ఎమ్మెల్సీ షబ్బీర్ అలీ అన్నారు. ఆదివారం బీసీ ఉపాధ్యాయ సంఘం నిజామాబాద్ ఆధ్వర్యంలో మహిళ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో మహిళ ఉపాధ్యాయులు,ఉద్యోగులకు పురస్కారాలు బీసీ టి యు జిల్లా అధ్యక్షులు వినోద్,ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ ఆధ్వర్యంలో పదో వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని 126 మంది ఉద్యోగులకు,ఉపాధ్యాయులకు పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి నగర మేయర్ నీతు కిరణ్,డిఈఓ అశోక్,బిసిటియు రాష్ట్ర అధ్యక్షులు సుంకర శ్రీనివాస్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ,ఎస్సీ,ఎస్టీ ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ మాట్లాడుతూ బీసీ కుల గణన చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని,గత ప్రభుత్వంలో బీసీలకు గుర్తింపు లేకుండా పోయిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి బీసీల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నారని,సావిత్రిబాయి పూలే జయంతి మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ప్రకటించడం జరిగిందన్నారు. బీసీ గురుకులాల్లో డైట్ చార్జీలు 40 శాతం,కాస్మొటిక్ చార్జీలు 200 శాతం పెంచిన ఘనత కాంగ్రెస్ దే అన్నారు. ఉపాధ్యాయ సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారం అయ్యేలా చూస్తామన్నారు.

**. . . బీసీ కులాల్లో పుట్టినందుకు మనం గర్వపడాలి : జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్**

మహిళల అభ్యున్నతి కోసం సేవలందించిన కనిపించే దేవత సావిత్రి బాయి పూలే అనీ,మహిళలకు చదువు లేదని గుర్తించి ఆనాడు సావిత్రి బాయి పూలే కు ఒళ్ళో కూర్చోబెట్టుకుని అక్షరాలు దిద్దించిన గొప్ప వ్యక్తి మహాత్మ జ్యోతిబాపూలే అన్నారు. భర్త నుంచి విద్య నేర్చుకుని ఈనాడు ప్రతి మహిళ చదువుకునేలా స్ఫూర్తి నింపిన సేవ మూర్తి సావిత్రి బాయి పూలే అని గుర్తు చేశారు. గతంలో 80 శాతం బాలురు, 20శాతం బాలికలు మాత్రమే చదువుకునే వారని,ప్రస్తుతం ఏ విద్యలో అయిన 60 శాతం బాలికలు 40 శాతం బాలురు ఉంటున్నారని,ఇలా మహిళలు ఈరోజు చదువుకుని అన్ని రంగాల్లో రాణిస్తున్నారంటే అది మహాత్మా జ్యోతి బాపులే సావిత్రి బాయి పూలే లే అన్నారు. మహిళా శక్తి బలం మహిళలకు పూర్తిగా తెలియదని అది తెలుస్కుంటే ప్రతి ఒక్కరు సావిత్రి బాయి పూలే లా గొప్ప వ్యక్తులు అవుతారని,మహిళలు తలుచుకుంటే ఇంటిని కాదు దేశాన్ని పాలించగలరని, ఉక్కు మహిళ ఇందిరా గాంధీ దేశానికి ప్రధానిగా సేవలు అందించారని,మాయావతి అతి పెద్ద రాష్ట్రం ఉత్తర ప్రదేశ్ కు రెండు సార్లు ముఖ్య మంత్రిగా పని చేశారని గుర్తు చేశారు. అవార్డులు బాధ్యతను పెంచుతాయని,అవార్డులు తీసుకున్న ప్రతి మహిళ సావిత్రి బాయి అడుగు జాడల్లో నడుస్తూ,మహిళ విద్య కోసం అహర్నిశలు కృషి చేయాలన్నారు. ఇందూరు గడ్డ కళాకారులకు,కవులకు,యోధులకు పుట్టినిల్లు అని అన్నారు. ప్రతి ఒక్కరూ మీ కోసం జీవిస్తే ఇక్కడే నిలిచి పోతారని,సమాజం కోసం జీవిస్తే చరిత్రలో నిలిచి పోతారని అన్నారు. ఉద్యోగంలో చేరిన ఉద్యోగి,అదే ఉద్యోగంలో రిటైర్డు కావద్దు ఉన్నతంగా ఎదగాలని అన్నారు.సావిత్రి బాయి పూలే అవార్డు తీసుకున్న ప్రతి ఒకరు ఆమె సేవ,త్యాగం పది మందికి అర్థం అయ్యేలా వివరించాలన్నారు. బీసీలు అంటే బ్రిలియంట్ క్లాస్ అని ఎవ్వరూ బీసీలు అని నిరాశ పడోద్దని అన్నారు. నిజామాబాద్ లో పూలే నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు చేయాలి. రెండు ఎకరాల స్థలం కేటాయించాలని అన్నారు. ముఖ్య మంత్రి తో మాట్లాడి పూలే విగ్రహం ఏర్పాటు చేయాలన్నారు.రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూసావిత్రి బాయి పులే ఉత్తమ అపాధ్యాయురాలు పురస్కారం అందుకోవడం అభినందనీయం అని అన్నారు. సావిత్రి బాయి పూలే పేరును స్మరించుకుంటున్నామంటే వారు చేసిన సేవలు ఆదర్శనీయం అన్నారు. వారి జీవిత చరిత్రను చూస్తే వారు సమాజానికీ ఎలాంటి సేవలు చేశారో అర్థం అవుతుందన్నారు. వివక్షత ఉన్న ఆ రోజుల్లో విద్య వల్లనే అన్ని సాధించుకోవచ్చని గుర్తించడం జరిగిందన్నారు. సర్వరోగ నివారిణి అయిన విద్య ద్వారానే మహిళ సాధికారత లభిస్తుందని నమ్మి వారు కృషి చేశారన్నారు.విద్య తోనే ఎదైన సాధించ వచ్చని నమ్మిన గొప్ప శక్తి సావిత్రి బాయి పులే అని గుర్తు చేశారు. అనంతరం 120 మంది మహిళా ఉద్యోగ, ఉపాధ్యాయినులు సావిత్రి బాయి పూలే పురస్కారాలు అందుకున్నారు.బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ గోపాలకృష్ణ, కార్యనిర్వాహక అధ్యక్షులు కంచరి రవికుమార్, కొట్టాల రామకృష్ణ,అసోసియేటడ్ అధ్యక్షులు మోహన్, గౌరవ అధ్యక్షులు కైరంకొండ బాబు, ప్రవీణ్ గౌడ్,యు. విజయ్ కుమార్, మహేందర్, సంజీవ్,మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, నుడా చైర్మన్ కేశవ వేణు,పి సి సి డిలీగేట్ శేఖర్ గౌడ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సారంగాపూర్ హత్య కేసును చేదించిన పోలీసులు



**నిజామాబాద్, జనవరి 5 (నినాదం న్యూస్) :** నగర శివారులోని సారంగాపూర్ లో జరిగిన హత్య కేసును పోలీసులు చేదించారు. నిజామాబాద్ సౌత్ రూరల్ సిఐ సురేష్ కుమార్ ఆదివారం సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ నెల 3న రాత్రి సమయంలో సారంగాపూర్ గ్రామంలో దుబ్బాక సాయమ్మను అల్లుడు లక్ష్మణ్ ముందుగా లేస్ తో ఉరి వేసి స్పృహ తప్పిన ఆమెపై రోకలి బండతో కొట్టి హత్య చేశాడు. సాయమ్మ కూతురు ఫిర్యాదు చేయడంతో లక్ష్మణ్ పై అనుమానంతో రెండు రోజులుగా గాలించి ఆదివారం సారంగాపూర్ లో పట్టుకున్నట్లు తెలిపారు. 30 కిపైగా దొంగతనాల కేసులున్న లక్ష్మణ్ పై అత్త సాయమ్మకు సదాభిప్రాయం లేదు. అతన్ని ఇంటికి రావొద్దని ఖరాఖండిగా చెప్పడంతో పాటు నీవు దొంగవని పలుమార్లు అనడంతో ఆమెను హత్య చేయాలని లక్ష్మణ్ నిర్ణయించుకున్నాడని సిఐ తెలిపారు. పథకం ప్రకారమే ఆమె ఒంటరిగా ఉంటున్న ఇంట్లోకి రాత్రివేళ ప్రవేశించి హత్య చేసి ఆమె బంగారు ఆభరణాలను దొంగలించుకపోయారని తెలిపారు. ఎక్కడా పోలీసులు గుర్తించకుండా ఆనవాళ్ళను చెరిపే ప్రయత్నం చేశారని తెలిపారు. లక్ష్మణ్ ను అరెస్టు చేసి బంగారు ఆభరణాలను రికవరి చేశామని,కేసును చేదించడంలో నిజామాబాద్ 6వ టౌన్ ఎస్సై వెంకట్ రావు ,మోపాల్ ఎస్సై యాదగిరి గౌడ్ లు కష్టపడి పని చేశారని వారికి ఏసీపీ అభినందించినట్లు సిఐ తెలిపారు.

## మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి




**అల్వాల్, జనవరి 5 (నినాదం న్యూస్):** మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి.కార్మికులు 26 వేల రూపాయలు వేతనం ఇవ్వాలి మున్సిపల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే. రవిచంద్రన్. తెలంగాణ రాష్ట్రమున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అల్వాల్ సర్కిల్ మున్సిపల్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం ఈరోజు అనగా తేదీ 1-1-2025 నాడు మచ్చ బొల్లారంలోని యాదవ్ కమ్యూనిటీలో జరిగింది ఈ సమావేశానికి. అధ్యక్షుడు కౌసర్ వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ సంఘం. ఏఐటి యుసి.రాష్ట్ర అధ్యక్షులు. కే రవిచంద్రన్ కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు 26 వేల రూపాయలు వేతనం ఇవ్వాలని కార్మికులందరిని తక్షణమే పర్మినెంట్ చేయాలని కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీ ఎల. పండగ సెలవులు ఎర్న్ లీవులు కార్మికులకు ఇవ్వాలని ప్రమాదంతో చనిపోయిన కార్మిక కుటుంబానికి 25 లక్షల రూపాయలు. నష్టపరిహారంఇవ్వాలని 60 సంవత్సరాలు పైబడి రిటైర్ అయిన. కార్మిక కుటుంబానికి 5 లక్షల రూపాయలు రిటర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని. మరణించిన కార్మికుల కుటుంబానికి అంత్యక్రియ అంత్యక్రియల ఖర్చు 30.000 రూపాయలుఇవ్వాలని. మున్సిపల్ కార్మికులకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించుకోవడానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ఏసు రత్నం ప్రసంగిస్తూ కార్మికులు ఎదుర్కొంటున్నారు సమస్యల మీద ఏఐటిసి సుదీర్ఘ పోరాట ఫలితంగా ఇవాళ గ్రేటర్ లో మున్సిపల్ లో కార్మికులకు 18000. రూపాయలు వేత్తనంఇప్పించడంతోపాటు కార్మికుల. అండగా నిరంతరం పోరాట నిర్వహిస్తుందని తెలిపారు.అనంతరం అల్వాల్ సర్కిల్ మున్సిపల్ కార్మికులు నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగినది. గౌరవ అధ్యక్షులుగా డిఎన్ శేఖర్. సలహాదారుగా జి మహేందర్. అధ్యక్షులుగా ఎన్నుకున్నారు

## మోసం చేయడం కాంగ్రెస్ నైజం



**మంథని జనవరి 5( నినాదం న్యూస్):** ప్రజలను మోసం చేయడమే కాంగ్రెస్ నైజమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. అధికారంలోకి రావడానికి అమలు సాధ్యం కాని గ్యారంటీలు ఇచ్చి ఆరు గ్యారంటీలను గారడీలుగా మార్చారని ఆయన విమర్శించారు. మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల మ్యానిఫెస్టో చైర్మన్గా రాష్ట్ర ఆర్థిక స్థితిగతులు తెలిసినప్పటికీ అమలు సాధ్యం కాని హామీలతో మ్యానిఫెస్టో రూపొందించి మంథనితో పాటు యావత్ తెలంగాణ ప్రజలను మోసం చేశాడని దుయ్యబట్టారు. ఒకవైపు రుణమాఫీ పూర్తికాక బోనస్ బోగస్ అయి ఇప్పటికే ఒక విడుత రైతుభరోసాకు ఎగనామం పెట్టిన ప్రభుత్వం ఇప్పటికే రబీ, ఖరీఫ్ సీజన్లకు కలిపి రూ. 10 వేలు బకాయిపడ్డదని తెలిపారు. గత ప్రభుత్వం మీద అసత్య ఆరోపణలు చేసి అమలు సాధ్యం కాని హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చడంలో విఫలమైన మానిఫెస్టో చైర్మన్ దుద్దిల్ల ప్రజలకు భేషరతుగా క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. నిరుద్యోగులు, ఉద్యోగులు, ఆటో డ్రైవర్లు, రైతులతో పాటు సబ్బండ వర్గాలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతు భరోసాలో రూ 3 వేలు కటింగ్ చేసి మరోమారు ధోకా ఇచ్చిందని విమర్శించారు. రైతు భరోసాపై మంత్రివర్గ తీర్మాణాలను ప్రకటించే సమయంలో దుద్దిల్ల ప్రెస్ మీట్లో ఎందుకు లేడో గమనించాలని, పేరు వచ్చే వాటికి ముందు వరుసలో ప్రజలు తిరగబడే అంశంలో ముఖం చాటేయడం ఆయనకు అలవాటని పేర్కొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి సంవత్సర సమయం



**8ఇంక్లైన్ కాలనీ, జనవరి 05, నినాదం న్యూస్:** ఈరోజు ఆర్జిటు ఏరియాలోని ఓసిపి త్రీ. సి హెచ్ పి. నందు రాజేష్ అధ్యక్షతన సమావేశం జరిగింది. అనంతరం కార్మికుల సమక్షంలో కరపత్రం విడుదల చేయడం జరిగింది. ఈ సమావేశానికి సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఉల్లి మొగిలి హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయింది. ఈ సందర్భంగా ప్రజాపాలన పేరిట విజయోత్సవాలు కూడా జరుపుకున్నది, అన్ని స్థాయిల్లో కార్మికులను భాగస్వామ్యం చేసింది. సంవత్సర కాలంలో ప్రభుత్వం సాధించిన విజయాలను గొప్పగా ఏకరువు పెట్టింది. వాస్తవంగా పదేళ్ల టిఆర్ఎస్ పాలనతో విసిగిపోయి. ప్రజలు, ఉద్యోగులు, కార్మికులు, కాంగ్రెస్ పార్టీ కి పట్టం కట్టారు. ఇచ్చిన వాగ్దానాలు కూడా కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ఉపయోగపడ్డాయి. రాష్ట్రంలో 73 షెడ్యూల్డ్ ఎంప్లాయ్మెంట్స్ కార్మికుల కనీస వేతనాలు పెంచకుండా సవరించి మోసం చేసింది. జనవరి 2024 లో, 73 జి ఒ లను విడుదల చేసి పాత వేతనాలనే నిర్ణయించింది. దీనివల్ల సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ఉపయోగం లేదు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం జీవో నెంబర్ 22ను గజ్జెడ్ చేసి విడుదల చేయడం ద్వారా కొద్దిగా ఉపయోగం ఉంటుందన్నారు. లేదా 2011లో 9వ వేతన ఒప్పందంలో చేసుకున్న హైపవర్ కమిటీ వేతనాల ప్రకారం ఒకటవ కేటగిరి వేతనం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు లేనియెడల సింగరేణి వ్యాప్తంగా ఐక్య ఉద్యమాలు చేపట్టి సమ్మె దిశగా పోవల్సి ఉంటుందని హెచ్చరించారు.

## ఐదు కిలోమీటర్ల నడక పోటీలో కాంస్య పతకం పొందిన 8వ కాలనీకి చెందిన కాంటేవాడ రాధ



**8ఇంక్లైన్ కాలనీ, జనవరి 05, నినాదం న్యూస్:** హైదరాబాద్ లోని గచ్చిబౌలి జిఎంసి బాలయోగి స్టేడియంలో జరుగుతున్న 11వ నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్ స్టేట్ ఛాంపి యన్షిప్ పోటీలలో ఐదు కిలోమీటర్ల నడక పోటీ మహిళల విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీలో పెద్దపల్లి జిల్లా తరపున పాల్గొన్న 8వ కాలనీకి చెందిన కాంటేవాడా రాధ (48) తృతీయ స్థానంలో నిలిచి కాంస్య పతకం పొందింది. ఐదు సంవత్సరాల నుండి అథ్లెటిక్ గా రాణిస్తున్న రాధా మాట్లాడుతూ తన భర్త సింగరేణి ఆర్జీ3 ఓసీ1 ఉద్యోగి కాంటివాడ బుగ్గాజి ప్రోత్సహంతో గత రెండు సంవత్సరాల నుండి రాష్ట్రస్థాయి నుండి జాతీయస్థాయి వరకు అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొంటున్నానని తనను ప్రోత్సహిస్తూ అవకాశం కల్పించిన తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి ఆర్.ప్రభు కుమార్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షకార్యదర్శులు గజెళ్ళి పురుషోత్తం, కళ్లెం మహేందర్ రెడ్డి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.


## మంథని ముత్తారం రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు

### -వెల్లడించిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



**మంథని జనవరి 5 (నినాదం న్యూస్):** మంథనిబి ముత్తారం రహదారి నిర్మాణానికి రూ. 60 కోట్లు మంజూరు చేస్తున్నట్లు రాష్ట్ర ఐటీ పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆదివారం మైదాబండలో విలేకరుల సమావేశంలో సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముత్తారం మండలంలోని ఓడేడు నుండి మంథని వరకు ఇబ్బందికరంగా ఉన్న ప్రధాన రహదారి నిర్మాణం పనులు పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికలు కాగానే ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలిపి, ఓడేడు నుంచి మంథని వరకు పూర్తిస్థాయిలో రూ. 60 కోట్లతో నిధులు మంజూరు చేపించామన్నారు. ఈ రోడ్లకు సహకరించిన ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ముత్తారం ప్రజలందరి తరపున ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రోడ్ల నిర్మాణంలో భాగంగా ఎక్కడైతే గ్రామాలకు రోడ్లు వస్తాయో, అక్కడ మీడియంలో సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని చెప్పారు. నాణ్యతతో కూడిన రోడ్లను నిర్మాణం చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. వారి వెంట డీసీసీ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల పార్టీ అధ్యక్షుడు దొడ్ల బాలాజీ, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, మైనారిటీ సెల్ అధ్యక్షుడు వాజిద్ పాషా, ఎస్ ఎస్ సి ఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, యూత్ మండల అధ్యక్షుడు బక్కతట్ల వినీత్ మాజీ సర్పంచులు తూటి రజిత రఫీ, వేల్పూరు సంపత్ రావు, తాటిపాముల వకుల రాణి శంకర్, ఆకోజు అశోక్ చారి నాయకులు పాల్గొన్నారు.

## ఎల్ఓసిని అందించిన ప్రభుత్వ విప్



**ధర్మారం జనవరి 5 (నినాదం న్యూస్) :** మండలంలోని నరసింహులపల్లి గ్రామానికి చెందిన లైసెట్టి లక్ష్మీ కి హైదరాబాద్ లోని ఎం ఎన్ జె ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవతో మంజూరు చేసిన మూడు లక్షల ఆపద్బాంధవు చెక్కును ఆదివారం రోజున ధర్మపురిలోని క్యాంపు కార్యాల యంలో లక్ష్మీ కుటుంబానికి విప్ లక్ష్మణ్ కుమార్ అందజేశారు విప్ లక్ష్మణ్ కుమార్ కు లక్ష్మి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# అక్రమాల చేధనపై నినాదం శోధన అభినందనీయం

- ప్రత్యేక కథనాలతో పాఠకులను ఆకట్టుకుంటున్న నినాదం దినపత్రిక
- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



కుత్బుల్లాపూర్, జనవరి 5 (నినాదం న్యూస్) : సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాల వెలికితీతపై నినాదం శోధన అభినందనీయమని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానందు తెలిపారు. నినాదం దినపత్రిక కాలమాని 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ ఆదివారం పెట్ బషీరాబాద్ దండమూడి ఎంక్లేవ్ లోని ఎమ్మెల్యే నివాసం వద్ద పార్టీ ముఖ్య నేతలతో కలిసి ఎమ్మెల్యే కే పీ వివేకానందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్ద పత్రికలతో సమానంగా నినాదం పత్రిక పోటీ పడడం అభినందనీయమని ప్రత్యేక కథనాలతో పాఠకులను ఎంతగానో ఆకట్టుకుంటుందని పేర్కొన్నారు. ఏ ఒక్క పార్టీకి అనుబంధంగా వార్తలు ప్రచురించడం కాకుండా, అన్ని పార్టీలను, అన్ని వర్గాల ప్రజలు, వ్యక్తులను సమాన దృష్టితో చూస్తూ వాస్తవాలను సేకరించి ప్రచురించడం నినాదం ప్రత్యేకతగా అభివర్ణించారు. నేటి ఈ పోటీ ప్రపంచంలో పెద్ద పత్రికలతో సమానంగా వార్తలు అందించడంతోపాటు, అవినీతి అక్రమాలకు సంబంధించి ఎంతో శోధించి నినాదం ఆసక్తి కరమైన కథనాలను ప్రచురించడంలో ప్రత్యేకత సాధించుకున్నదని ఎమ్మెల్యే వివరించారు. రానున్న కాలంలో అక్రమాలను వెలికితీస్తూ, వాస్తవ కథనాలను ప్రచురిస్తూ మరింత ప్రత్యేకతను సాధించుకోవాలని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో గాజులరామారం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, దుండిగల్ మున్సిపల్ కౌన్సిలర్ గోపాల్ రెడ్డి, ఇమ్రాన్ బేగ్,



నినాదం క్లిక్ క్లిక్...

# బోరు ఇలా.. నీరు ఎలా..

మంథని పట్టణ పరిధిలోని గంగపురి సమీపంలో పోచమ్మ ఆలయం వద్ద చేతిపంపు కూరుకపోవడంతో భక్తులు నీటి అవసరాలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో తాగు నీటితో పాటు వంటవార్పులకు పెద్దదిక్కుగా నిలిచింది. ప్రస్తుతం రహదారి విస్తరణలో భాగంగా బోరు కురుపుకపోవడంతో వినియోగానికి పనికి రాకుండా పోయింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి బోరు మరమ్మతులు చేపించాలని భక్తులు కోరుతున్నారు.

– రాజిరెడ్డి హరీష్ ఆర్సీ ఇన్‌చార్జ్ మంథని.



# నిష్పక్షపాత వార్తలే నినాదం ప్రత్యేకత

- కార్పొరేటర్ రావుల శేషగిరి



కుత్బుల్లాపూర్, జనవరి 5 (నినాదం న్యూస్) : నిజాయితీగా పార్టీలకతీతంగా వార్తలు ప్రచురించడం నినాదం దినపత్రిక ప్రత్యేకత అని గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ బిజెపి నేత రావుల శేషగిరి తెలిపారు. నినాదం పత్రిక (కాలమాని) 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నిష్పక్షపాతంగా వార్తలు ప్రచురించడంలో నినాదం ప్రత్యేకత సాధించుకున్నది అన్నారు. పోటీ ప్రపంచంలో పెద్ద పత్రికలతో సమానంగా అన్ని రకాల వార్తలు సేకరించి ప్రచురించడంలో పోటీ పడడం అభినందనీయమన్నారు. మరింత పోటీని ఎదుర్కొని పెద్ద పత్రికలతో సమానంగా పేరు సంపాదించుకోవాలని కార్పొరేటర్ రావుల శేషగిరి సూచించారు. అతి తక్కువ కాలంలో ఎంతో పేరు పొందిన పెద్ద పత్రికలతో సమానంగా మార్కెట్లో నిలుదొక్కుకోవడం అసామాన్య విషయమని, సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై ప్రత్యేక కథనాలు ప్రచురిస్తూ పత్రిక సత్తాను చాటుకుంటుందని అందుకు నినాదం పత్రిక యాజమాన్యమును, సిబ్బంది పత్రికలో పనిచేస్తున్న విలేకరులు అందర్నీ అభినందించారు. ఈ కార్యక్రమంలో రావుల రాజు, శ్రీనివాస్, పత్తి సతీష్, రమేష్, జగదీష్ గుప్తా, సిద్ధి రాములు, రావుల శేషగిరి యువసేన సభ్యులు భరత్ శాండీ, రవి, సాయి రెడ్డి, అనిల్, మధు, చంద్ర సేన, కార్తీక్ తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం : ప్రణవ్

- ఎస్సారెస్పీ కాకతీయ కెనాల్ పరిధిలోని ఎస్కేప్ గేట్ సందర్శన
- చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తాం
- సంక్రాంతి తర్వాత రైతు భరోసా నిధులు
- భూమి లేని వ్యవసాయ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం



జమ్మికుంట, జనవరి 5 (నినాదం న్యూస్) : ఎస్సారెస్పీ కాకతీయ కెనాల్ పరిధిలో ఉన్నటువంటి హుజురాబాద్ నియోజకవర్గంలోని అన్ని మండలాల రైతులకు సాగునీరు అందిస్తామని,దానికి సంబంధించి ఎస్కేప్ గేట్ కింద కల్వల ప్రాజెక్టు చివరి ఆయకట్టు వరకు నీరందించి రైతులకు వెన్నుదన్నుగా నిలుస్తామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.ఆదివారం రోజున మొలంగూర్ క్రాస్ వద్ద ఎస్సారెస్పీ కాకతీయ ప్రధాన కెనాల్ లో గల ఎస్కేప్ గేట్ ను రైతులతో కలిసి ఆయన సందర్శించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మల్లన్నపల్లి, బ్రాహ్మణపల్లి, వీణవంక, రెడ్డిపల్లి, రామకృష్ణాపూర్, నర్సింగాపూర్, లస్మక్కపల్లి,పోతిరెడ్డి పల్లి,జమ్మికుంట మండలంలోని గోవిందాపూర్, విలాసాగర్ గ్రామాల రైతులకు సాగునీరు అందిస్తామని,అధైర్యపడవద్దని తెలిపారు.సంక్రాంతి తర్వాత రైతు భరోసా పథకాన్ని,ఆలాగే గుంట భూమిలేని నిరుపేద వ్యవసాయ రైతు కుటుంబాలకు ఇందిరమ్మ అత్మీయ భరోసా పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నారని ఇది రైతులకు శుభవార్త అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అన్ని విధాలా ఆదుకుంటుందని,రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు





# ఏంటీ విలన్‌గా కూడా కనిపించబోతున్నాడా..?

## సూర్య 45పై క్రేజీ అప్‌డేట్

కోలీవుడ్ స్టార్ యాక్టర్ సూర్య నటించిన కంగువ అభిమానులను నిరాశ పరిచిన విషయం తెలిసిందే. అయితే నిరాశలో ఉన్న తన ఫాలోవర్లు, ఫ్యాన్స్‌కు కావాల్సిన వినోదాన్ని అందించేందుకు బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడు.ఈ స్టార్ యాక్టర్ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి సూర్య 45 ఆర్జే బాలాజీ దర్శకత్వం వహిస్తున్నాడు. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా గురించి ఆసక్తికర వార్త ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. ఈ మూవీలో ఆర్జే బాలాజీ కూడా కనిపించబోతున్నాడట. తాజా వార్తల ప్రకారం ఈ మల్టీ టాలెంటెడ్ యాక్టర్ సూర్య 45లో నెగెటివ్ రోల్‌లో కనిపించనున్నాడట. అయితే మేకర్స్ నుంచి దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇదిలా ఉంటే సూర్య నుంచి ఎలాంటి పర్‌ఫార్మెన్స్ రాబడతాడని అభిమానులు మాత్రం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రానికి సాయి అభ్యాంకర్ సంగీతం అందిస్తున్నాడు. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ బ్యానర్‌పై వస్తున్న ఈ సినిమా మీద అంచనాలు భారీగానే ఉన్నాయి. ఆర్జే బాలాజీ టీం నుంచి కొన్ని రోజుల క్రితం కోయంబత్తూరు అగ్రికల్చర్ కాలేజీలో షూటింగ్ సెట్ వర్క్ పనులకు సంబంధించిన విజువల్స్, స్టిల్ నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. ఈ చిత్రంలో చెన్నై సుందరి త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇక స్క్రిప్ట్‌లోని కోర్ పాయింట్‌పై ప్రభావం పడకుండా సూర్య సార్ కోసం సూర్య 45లో చాలా మార్పులు చేశామని.. సినిమా టైటిల్ కూడా ఫైనల్ చేశామని సూర్య 45 ఇప్పటికే క్లారిటీ ఇచ్చాడని తెలిసిందే.

# జనతాగ్యారేజ్ నటుడి బాక్సాఫీస్ ఊచకోత..

## ఉన్నిముకుందన్ మార్కో అరుదైన ఫీట్



జనతాగ్యారేజ్, ఖిలాడీ, యశోద సినిమాలతో తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు మలయాళ నటుడు ఉన్ని ముకుందన్ ఈ టాలెంటెడ్ యాక్టర్ ఇటీవలే మార్కో సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడని తెలిసిందే. హనీఫ్ అదేని దర్శకత్వం వహించిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామి సృష్టిస్తోంది. తొలి ఏ రేటెడ్ మలయాళం మూవీగా ప్రేక్షకుల ముందుకొచ్చిన మార్కో రూ.100 కోట్ల క్లబ్‌లోకి చేరిపోయింది. యాక్షన్ థ్రిల్లర్‌గా వచ్చిన ఈ చిత్రం తెలుగు, తమిళం, హిందీ, కన్నడ భాషల్లో విడుదలై మిక్స్‌డ్ రెస్పాన్స్ రాబట్టుకుంటోంది. ఇషాన్ శౌలత్, అభిమన్యు ఎస్ థిలకన్, యుక్తి తరేజా, కబీర్ దుహన్ సింగ్, సిద్దిఖీ కీలక పాత్రల్లో నటించారు. రవి బస్రూర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించాడు. షరీఫ్ అహ్మద్ తెరకెక్కించారు. మరి ఈ చిత్రం రాబోయే రోజుల్లో ఎలాంటి ట్రెండ్ క్రియేట్ చేస్తుందో చూడాలి.

# సినిమాల్లో వక్రీకరణలపై నేనే సిగ్గుపడుతున్నా..


## హాట్‌టాపిక్‌గా అనంత్ శ్రీరామ్ కామెంట్స్



అమరావతి పరిధిలోని కేసరపల్లిలో హైందవ శంఖారావం బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఈ సభలో ప్రముఖ సినీ గేయ రచయిత అనంత్ శ్రీరామ్ చేసిన కామెంట్స్ హాట్ టాపిక్‌గా మారాయి. సినిమాల్లో హైందవ ధర్మంపై దాడి జరుగుతోంది. సినిమాల్లో మన పురాణాలను వక్రీకరిస్తున్నారు. హైందవ ధర్మ హననం జరుగుతుందని అనంత్ శ్రీరామ్ అన్నారు. కొందరు అన్యమతస్తుల ప్రవర్తన ఇబ్బంది పెడుతుందని అనంత్ శ్రీరామ్ పేర్కొన్నారు. కల్కి 2898 ఏడీ చిత్రంలో కర్ణుడి పాత్రను హైలెట్ చేశారు. కర్ణుడిని శూరుడు అంటే ఎవరు ఒప్పుకుంటారు. ఇలాంటి వక్రీకరణలు చూసి నేనే సిగ్గుపడుతున్నా. తప్పును తప్పు అని చెప్పాల్సిందేనన్నారు అనంత్ శ్రీరామ్. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.

# త్రివిక్రమ్ శ్రీనివాస్ వల్ల నా ఆనందం కోల్పోయాను..

## నటి పూనమ్ కౌర్ సంచలన కామెంట్స్



ఇండస్ట్రీ సమస్యలతోపాటు సామాజిక అంశాలపై ఎప్పటికపుడు తనదైన శైలిలో స్పందిస్తుంటుంది నటి పూనమ్ కౌర్ ఏదో ఒక ట్వీట్‌తో వార్తల్లో నిలుస్తుండే ఈ భామ తాజాగా ఎక్స్‌లో చేసిన పోస్ట్ హాట్ టాపిక్‌గా మారింది. త్రివిక్రమ్‌పై చాలా కాలం క్రితమే ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అతని కారణంగా ఇబ్బందులు ఎదుర్కొన్నా. త్రివిక్రమ్ వల్ల నా జీవితంలో ఆనందం కోల్పోయాను. ఇప్పటి వరకు త్రివిక్రమ్ ను ఎవరూ ప్రశ్నించలేదు. త్రివిక్రమ్‌కు పెద్దల సపోర్ట్ ఉందని ట్వీ చేసింది పూనమ్ కౌర్ . అయితే దీనిపై మా అసోసియేషన్ స్పందించింది. మా అసోసియేషన్ కోశాధికారి శివబాలాజీ మాట్లాడుతూ.. మాకు పూనమ్‌కౌర్ నుంచి ఎలాంటి ఫిర్యాదు రాలేదన్నాడు. ట్వీట్ చేయడం వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదు. మా అసోసియేషన్, కోర్టును ఆశ్రయిస్తే పూనంకౌర్‌కు న్యాయం జరుగుతుందని స్పష్టం చేశాడు శివబాలాజీ. మరి ఈ వ్యవహారం ఎలాంటి మలుపులు తిరుగుతుందనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# సీట్లకు అతుక్కుపోయేలా చేసేది అదే.. గేమ్ ఛేంజర్

## డైరెక్టర్ శంకర్ కామెంట్స్ వైరల్




దర్శకత్వంలో గ్లోబల్ స్టార్ రాంచరణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న ప్రాజెక్ట్ గేమ్‌ఛేంజర్ బాలీవుడ్ భామ కియారా అద్వానీ, రాజోలు భామ అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. గేమ్ ఛేంజర్ జనవరి 10న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ఇప్పటికే లాంచ్ చేసిన గేమ్ ఛేంజర్ ట్రైలర్‌కు మంచి స్పందన వస్తోంది. ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో శంకర్ మాట్లాడిన మాటలు అందరిలో క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. ఫైనల్‌గా ప్రేక్షకులను సీట్లకు అతుక్కునిపోయేలా చేసే శక్తి కంటెంట్‌కు మాత్రమే ఉంటుంది. సినిమాలో కథ లేకపోతే ఎలివేషన్‌తో ఎలాంటి ఉపయోగం ఉండదు. సినిమా విషయానికొస్తే మంచి కథను ఏదీ బీట్ చేయలేదు.. చెడ్డ కంటెంట్‌ను ఏదీ సపోర్ట్ చేయదు. నేను పలు ప్రాంతాల్లో ముధల్వన్ (ఒకేఒక్కడు) పాటలను షూట్ చేసినప్పటికీ.. కేవలం కంటెంట్ మాత్రమే టాప్ ప్లేస్‌ను ఆక్రమించిందంటూ ఓ ఉదాహరణ చెప్పుకొచ్చాడు. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ చిత్రంలో నవీన్ చంద్ర, సునీల్, శ్రీకాంత్, బాలీవుడ్ యాక్టర్ హ్యారీ జోష్, ఎస్‌జే సూర్య, సముద్రఖని, కన్నడ నటుడు జయరామ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# హాట్ లుక్‌లో పొలిమేర నటి కామాక్షి భాస్కర్ల.. ట్రెండింగ్‌లో స్టిల్స్





పొలిమేర ఫ్రాంఛైజీతో నటిగా సూపర్ పాపులారిటీ తెచ్చుకుంది హైదరాబాదీ ముద్దుగుమ్మ కామాక్షి భాస్కర్ల ఈ భామ విరూపాక్ష, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్, రౌడీ బాయ్స్, ఓం భీమ్ బుష్ సినిమాలతో మంచి పాపులారిటీ సంపాదించుకుంది. 'సైతాన్' వెబ్‌సిరీస్‌లో బోల్డ్‌గా నటించి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచిన ఈ భామ బోల్డ్ క్యారెక్టర్లు చేయడానికి రెడీ. అమాయక పాత్ర అయినా, బోల్డ్ క్యారెక్టర్ అయినా నటికి ఒకటేనని.. కథానుగుణంగా పాత్ర ఉంటుందంటూ దర్శకనిర్మాతల దృష్టిని తనవైపునకు తిప్పుకుంటోంది. పర్‌ఫార్మెన్స్ ఓరియెంటెడ్ పాత్రలు చేస్తూ నటిగా తనను తాను నిరూపించుకునే ప్రయత్నంలో ఉన్న ఈ భామ తాజాగా హాట్ లుక్‌లో కనిపిస్తూ కుర్రకారుకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. మోడ్రన్ వేర్‌లో హొయలుపోతూ కెమెరాకు స్టన్నింగ్ ఫోజులిచ్చింది. ఈ ఫొటోలు నెటిజన్లను కట్టిపడేస్తున్నాయి.



# డాకు మహరాజ్ సినిమాకు టికెట్ల ధరల పెంపు.. బెనిఫిట్ షోలకు అనుమతి

నందమూరి బాలకృష్ణ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం డాకు మహారాజ్ సినిమాకు ఏపీ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. టికెట్ ధరల పెంపుతో పాటు బెనిఫిట్ షోలకు అనుమతినిచ్చింది. ఈ సినిమా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుండగా.. ఉదయం నాలుగు గంటల నుంచి బెనిఫిట్ షోలకు అనుమతినిస్తూ.. ప్రీమియర్ షో టికెట్ ధరలను రూ.500(జీఎస్‌టీతో కలిపి)గా ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే విడుదలైన మొదటిరోజు నుంచి జనవరి 25 వరకు రోజుకు ఐదు షోలకు అనుమతి ఇచ్చింది. ఈ షోలకు మల్టీప్లెక్సుల్లో టికెట్‌పై రూ.135, సింగిల్ స్క్రీన్ థియేటర్లలో రూ.110 పెంపునకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741